సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15 సంచిక: 295

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ నాటికి సొంత ఇల్లు కలిగి ఉండేటట్లు చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత'



నేడు ఇంగ్లండ్‌తో భారత్ పోరు

సొంతగడ్డపై జరుగుతున్న పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో పూల్ 'డి'లో భాగంగా నేడు ఇంగ్లండ్‌తో భారత్ తలపడుతుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌పై 2–0తో విజయం సాధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇంగ్లండ్ తమ తొలి మ్యాచ్‌లో 5–0తో వేల్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో భారత్‌కు గట్టిపోటీ ఎదురయ్యే అవకాశముంది. రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

వన్డే ప్రపంచకప్ టోర్నీకి పంత్ దూరం!



కారు ప్రమాదానికి గురైన భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ సాధారణ స్థితికి రావడానికే కనీసం ఆరు నెలల సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్, ఆట గురించి ఆలోచించగలిగేది! ఈ నేపథ్యంలో పంత్ స్వదేశంలో అక్టోబర్–నవంబర్‌లలో జరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీతోపాటు 2023 మొత్తం సీజన్‌కు దూరమయ్యే చాన్స్ ఉంది. పంత్ కుడి మోకాలిలో మూడు లిగ్మెంట్‌లు బాగా దెబ్బ తినగా...రెండింటిని శస్త్ర చికిత్సతో చక్కదిద్దారు.

మెరిసిన శ్వేత, షఫాలీ వర్మ


శ్వేత


షఫాలీ

- అండర్–19 ప్రపంచకప్ టి20 టోర్నీలో భారత్ శుభారంభం
- తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం

బెనోని: తొలి అండర్–19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయంతో మొదలు పెట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా అండర్–19 మహిళల టీమ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగా... భారత్ 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 170 పరుగులు చేసింది. షబ్నమ్ వేసిన తొలి ఓవర్లోనే 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి వాన్ రెన్స్‌బర్గ్ (23) సఫారీ జట్టుకు శుభారంభం అందించగా, సోనమ్ వేసిన తర్వాతి రెండు ఓవర్లలో కలిపి సిమోన్ లోరెన్స్ (44 బంతుల్లో 61; 9 ఫోర్లు, 1 సిక్స్) 4 ఫోర్లు, సిక్స్ బాదింది. అయితే ఆ తర్వాత ప్రత్యర్థిని భారత బౌలర్లు కట్టడి చేయడంలో సఫలం కాగా, మ్యాడిసన్ ల్యాండ్స్‌మన్ (17 బంతుల్లో 32; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శ్వేత సెహ్రావత్ (57 బంతుల్లో 92 నాటౌట్; 20 ఫోర్లు), కెప్టెన్ షఫాలీ వర్మ (16 బంతుల్లో 45; 9 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగిపోయారు. నిని వేసిన ఓవర్లో షఫాలీ వరుసగా 4, 4, 4, 4, 4, 6తో ఆధిపత్యం ప్రదర్శించింది. మరోవైపు శ్వేత తన దూకుడును తగ్గించకుండా దూసుకుపోయింది. గొంగడి త్రిష (15) తొందరగానే వెనుదిరిగినా... శ్వేత చివరి వరకు నిలబడటంతో భారత్‌కు గెలుపు సులువైంది. ఓపెనర్ శ్వేత 7 ఓవర్లలో కనీసం రెండు ఫోర్ల చొప్పున కొట్టడం విశేషం. ఇతర మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై, యూఏఈ ఆరు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై, శ్రీలంక ఏడు వికెట్ల తేడాతో అమెరికాపై గెలిచాయి.

క్లీన్‌స్వీప్ లక్ష్యంగా...

- మూడో వన్డే బరిలో భారత్
- నేడు శ్రీలంకతో చివరి పోరు
- మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్–1లో ప్రత్యక్ష ప్రసారం



తిరువనంతపురం: భారత్, శ్రీలంక మధ్య టి20 సిరీస్‌లోనైనా ఫలితం చివరి మ్యాచ్ వరకు ఆగాల్సి వచ్చింది. ఇప్పుడు వన్డే సిరీస్‌లో మాత్రం రెండో మ్యాచ్‌కే ఫలితం తేలిపోయింది. టీమిండియా 2–0తో సిరీస్ గెలుచుకోగా, చివరి పోరుకు ప్రాధాన్యత తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో నేడు జరిగే మూడో వన్డేలో భారత్, శ్రీలంక తలపడనున్నాయి. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని లంక కోరుకుంటోంది.

మార్పు ఉంటుందా...

'అవసరమైతే తర్వాతి మ్యాచ్‌లో మార్పులు చేస్తాం'... రెండో వన్డే ముగిసిన తర్వాత భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్య ఇది. సిరీస్ ఇప్పటికే చేతికందడంతో స్వల్ప మార్పులతో రిజర్వ్ ఆటగాళ్లను పరీక్షించాలనేది ఆలోచన. గత రెండు మ్యాచ్‌లలోనూ అవకాశం దక్కకుండా అర్ష్‌దీప్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్ బెంచీపై వేచి చూస్తున్నారు. వీరిలో ఎవరిని ఆడిస్తారనేది చూడాలి. ముగ్గురికీ అవకాశం ఇవ్వాలనుకుంటే ఉమ్రాన్, రాహుల్, అక్షర్‌లను పక్కన పెట్టవచ్చు. మరోవైపు భుజం నొప్పితో గత మ్యాచ్‌కు దూరమైన చహల్ పూర్తిగా కోలుకున్నాడు. అతడిని ఆడిస్తారా లేక రెండో వన్డే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కుల్దీప్ యాదవ్‌ను కొనసాగిస్తారా అనేది ఆసక్తికరం. ఇతరత్రా భారత జట్టుకు ఎలాంటి సమస్యలు లేవు. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లంతా ఫామ్‌లో ఉన్నారు. కాబట్టి ప్రధాన బృందంలో మార్పులు చేయాల్సిన అవసరం లేదు. వీరంతా తమ స్థాయికి తగినట్లు ఆడితే నిలువరించడం లంకకు చాలా కష్టమవుతుంది.

నిసాంక పునరాగమనం...

గత మ్యాచ్‌లో భారత బ్యాటింగ్‌ను కాస్త ఇబ్బంది పెట్టి మ్యాచ్‌ను హోరాహోరీగా మార్చగలిగినా... శ్రీలంక అసలు సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. ఆశించిన స్థాయిలో కీలక ఆటగాళ్లు ప్రదర్శన ఇవ్వకపోవడంతో పేలవ స్కోరుకే పరిమితమైన జట్టు ఏమీ చేయలేకపోయింది. అందరికంటే సీనియర్ కుశాల్ మెండిస్ మరింత బాధ్యతాయుతంగా ఆడి భారీ స్కోరు చేయాల్సి ఉంది. గాయంతో రెండో వన్డేకు దూరమైన నిసాంక తిరిగి జట్టులోకి వస్తున్నాడు. అతని స్థానంలో ఆడిన నువనిదు ఫెర్నాండో అరంగేట్ర మ్యాచ్‌లోనే అర్ధసెంచరీ సాధించడంతో పక్కన పెట్టలేని పరిస్థితి. దాంతో అసలంకను తప్పించవచ్చు. బౌలింగ్‌లో అంతంత మాత్రంగానే ఉన్న లంక భారత బ్యాటింగ్‌ను ఎంత వరకు నిలువరించగలదో చూడాలి.

సాకేత్ జోడీకి టైటిల్


విన్నర్స్ ట్రోఫీలతో యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేని

నొంతాబురి (థాయ్‌లాండ్): గత ఏడాది ఏకంగా ఆరు ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్స్ సాధించి అదరగొట్టిన సాకేత్ మైనేని–యూకీ బాంబ్రీ (భారత్) జోడీ కొత్త ఏడాదిలో ఆడిన రెండో టోర్నీలోనే టైటిల్ సొంతం చేసుకుంది. శనివారం ముగిసిన బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ ఢిల్లీకి చెందిన తన సహచరుడు యూకీ బాంబ్రీతో కలిసి విజేతగా నిలిచాడు. గంటా 50 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన ఫైనల్లో టాప్ సీడ్ సాకేత్–యూకీ జోడీ 2–6, 7–6 (9/7), 14–12తో 'సూపర్ టైబ్రేక్'లో క్రిస్టోఫర్ రుంగ్‌కాట్ (ఇండోనేసియా)–అకీరా సాంటిలాన్ (ఆస్ట్రేలియా) ద్వయంపై గెలిచింది. చాంపియన్‌గా నిలిచిన సాకేత్–యూకీ జోడీకి 4,645 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 3 లక్షల 77 వేలు)తోపాటు 75 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తాజా టైటిల్‌తో ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాకేత్ తొమ్మిది స్థానాలు ఎగబాకి కెరీర్ బెస్ట్ 74వ ర్యాంక్‌కు, యూకీ ఐదు స్థానాలు పురోగతి సాధించి 90వ ర్యాంక్‌కు చేరుకుంటారు. తదుపరి సాకేత్–యూకీ జోడీ సోమవారం మొదలయ్యే ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో బరిలోకి దిగనుంది.

బెల్జియం భారీ విజయం



భువనేశ్వర్: పురుషుల ప్రపంచకప్ హాకీ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ బెల్జియం జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. పూల్ 'బి'లో భాగంగా దక్షిణ కొరియాతో శనివారం జరిగిన మ్యాచ్‌లో బెల్జియం 5–0తో గెలుపొందింది. బెల్జియం తరఫున హెండ్రిక్స్ (31వ ని.లో), కాసిన్స్ (43వ ని.లో), ఫ్లోరెంట్ (50వ ని.లో), సెబాస్టియన్ డాకియర్ (52వ ని.లో), ఆర్థర్ స్లూవెర్ (58వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. ఇతర మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ 3–1తో చిలీపై, నెదర్లాండ్స్ 4–0తో మలేసియాపై, జర్మనీ 3–0తో జపాన్‌పై విజయం సాధించాయి.

జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు



సాక్షి, హైదరాబాద్: భారత ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. కోల్‌కతాలో రెండు రోజులపాటు జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ట్రయల్స్‌లో విజయవాడకు చెందిన 26 ఏళ్ల జ్యోతి సురేఖ డబుల్ 50 మీటర్ల రౌండ్‌లో 1440 పాయింట్లకుగాను 1418 పాయింట్లు సాధించింది. తొలి రోజు 72 బాణాలు, రెండో రోజు మరో 72 బాణాలు ఉపయోగించారు. ఈ క్రమంలో గత ఏడాది ఆగస్టులో బ్రిటన్ ఆర్చర్ ఎల్లా గిబ్సన్ 1417 పాయింట్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును జ్యోతి సురేఖ బద్దలు కొట్టింది. 24 మంది ఆర్చర్లు పాల్గొన్న సెలెక్షన్ ట్రయల్స్‌లో జ్యోతి సురేఖ టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఈ ట్రయల్స్ ద్వారా ఈ ఏడాది ప్రపంచకప్ టోర్నీలలో, ప్రపంచ చాంపియన్‌షిప్‌లో, ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత జట్లను ఎంపిక చేస్తారు.

సాత్విక్–చిరాగ్ జోడీ ఓటమి



కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జోడీ సాత్విక్–చిరాగ్ 16–21, 21–11, 15–21తో ప్రపంచ 17వ ర్యాంక్ ద్వయం లియాంగ్ వె కెంగ్–వాంగ్ చాంగ్ (చైనా) చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్లో ఓడిన సాత్విక్–చిరాగ్ జోడీకి 17,500 డాలర్ల (రూ. 14 లక్షల 22 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 8,400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

రేపటి నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ • ఉదయం గం. 5 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం





మెల్‌బోర్న్: కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించాలనే లక్ష్యంతో రాఫెల్ నాదల్ (స్పెయిన్)... అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నాదల్ పేరిట ఉన్న రికార్డును సమం చేయాలనే పట్టుదలతో నొవాక్ జొకోవిచ్... రేపటి నుంచి మొదలయ్యే టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగనున్నారు. ప్రపంచ రెండో ర్యాంకర్ నాదల్ డిఫెండింగ్ చాంపియన్ హోదాలో సోమవారం జరిగే పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన 40వ ర్యాంకర్ జాక్ డ్రేపర్‌తో ఆడనున్నాడు. మంగళవారం జరిగే తొలి రౌండ్‌లో ప్రపంచ 75వ ర్యాంకర్ రొబెర్టో బేనా (స్పెయిన్)తో జొకోవిచ్ తలపడతాడు. జొకోవిచ్ 21 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గగా అందులో 9 ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ ఉండటం విశేషం. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న జొకోవిచ్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిస్తే మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకుంటాడు. నాదల్, జొకోవిచ్ కాకుండా ఏడో సీడ్ మెద్వెదేవ్ (రష్యా), రెండో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే), మూడో సీడ్ సిట్సిపాస్ (గ్రీస్) టైటిల్ ఫేవరెట్స్‌గా బరిలోకి దిగనున్నారు.

సినిమా

“ఓ హిట్ సినిమాను అందించడం కంటే నిర్మాతల బడ్జెట్‌లో సినిమాను తీయగలగడాన్ని దర్శకుల తొలి విజయంగా భావించాలి. 'వాల్తేరు వీరయ్య'ను దర్శకుడు బాబీ పక్కా ప్లానింగ్‌తో తీశాడు. ఔత్సాహిక దర్శకులకు ఈ సినిమా ఓ కేస్ స్టడీలా ఉపయోగపడుతుంది'' అని చిరంజీవి అన్నారు. చిరంజీవి హీరోగా, రవితేజ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. కొల్లి బాబీ (కేఎస్. రవీంద్ర) దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న రిలీజైంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన మెగా మాస్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్‌లో చిరంజీవి మాట్లాడుతూ– ''వాల్తేరు వీరయ్య' విజయం ఈ సినిమాకు పని

ఈ విజయం అందరిదీ

\- చిరంజీవి


• నవీన్, బాబీ, చిరంజీవి, చంద్రబోస్, రవితేజ, దేవిశ్రీ ప్రసాద్, రవిశంకర్

చేసిన కార్మికులందరిదీ. రవితేజను నా తమ్ముడిలా భావిస్తాను. అందుకే తనతో యాక్ట్ చేసేప్పుడు గ్లిజరిన్ లేకపోయినా నాకు కన్నీళ్లు వస్తాయి'' అని అన్నారు. ''ఇంతకుముందు అన్నయ్య చిరంజీవితో రెండు సినిమాలు చేశాను. ఇప్పుడు చేసిన 'వాల్తేరు వీరయ్య' చిత్రం స్పెషల్'' అన్నారు రవితేజ. ''చిరంజీవిగారు ఇచ్చిన ఫ్రీడమ్, నాపై ఉంచిన నమ్మకమే 'వాల్తేరు వీరయ్య' బాగా రావడానికి దోహదపడింది'' అన్నారు బాబీ. ''వాల్తేరు వీరయ్య'తో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టాం. సినిమా టిక్కెట్ ధరల విషయంలో వెసులుబాటు కల్పించిన ఏపీ ప్రభుత్వానికి, ప్రీమియర్ షోస్‌కి సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు'' అన్నారు నిర్మాతలు నవీన్, రవి. కాగా 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు..' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ స్కోర్' విభాగంలో అవార్డు వచ్చిన సందర్భంగా పాట రచయిత చంద్రబోస్‌ని సత్కరించారు.

మంచి చేస్తే మంచే జరుగుతుంది

\- హన్సిక

పెళ్లయ్యాక వచ్చిన తొలి పండగ సంక్రాంతి సంబరాల్లో ఉన్న హన్సిక తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 4న వ్యాపారవేత్త సోహైల్ కతూరియాతో హన్సిక వివాహం జరిగింది. పెళ్లి తర్వాత షూటింగ్స్‌కి కాస్త బ్రేక్ ఇచ్చారామె. ఇక సంక్రాంతి సంబరాల గురించి హన్సిక ఈ విధంగా చెప్పారు.


• హన్సిక, సోహైల్

సంక్రాంతి మనందరికీ పెద్ద పండగ. మాకు నార్త్‌లో అయితే 13 నుంచి 16వ తేదీ వరకూ పండగ చేసుకుంటాం. శుక్రవారం లోరీ (భోగి పండగ) జరుపుకున్నాం. లోరీ అంటే మాకు నువ్వుల లడ్డు తప్పనిసరి. హల్వా కూడా చేస్తాం. మా అత్తగారింట్లో సంప్రదాయాలు బాగా పాటిస్తారు. కోడలు హల్వా చేయడం ఆనవాయితీ. సో.. లోరీకి నేనే హల్వా తయారు చేశాను. ఇంకా వేరుశెనగ పప్పుతో బర్ఫీ చేస్తాం. లోరీ మంటలో మరమరాలు, పేలాలు వంటివన్నీ వేస్తాం. అగ్నికి చెడు ఆహుతైపోవాలని, రానున్న రోజులన్నీ బాగుండాలని కోరుకుంటూ, మంట చుట్టూ తిరుగుతాం.

పుట్టిల్లు.. అత్తిల్లు ఒకేచోటే...

సంక్రాంతి సందర్భంగా మా అత్తగారు మా పుట్టింటివాళ్లని ఆహ్వానించారు. లోరీ రోజు మా అమ్మవాళ్లు వచ్చారు. పండగ పనులకు అమ్మ సాయం చేశారు. ఆ రోజంతా ఉండి, ఎంజాయ్ చేసి వెళ్లారు. పుట్టిల్లు, అత్తిల్లు ఒకేచోట.. అంటే ముంబైలోనే కావడం ఆనందంగా ఉంది. ఎప్పుడు అనుకుంటే అప్పుడు, ఇలా పండగలప్పుడు కలుసుకునే వీలుంటుంది.


• తల్లి, సోదరుడితో...

గ్రాండ్‌గా పండగ

లోరీని ఘనంగా జరిపినట్లే మిగతా మూడురోజుల పండగను కూడా గ్రాండ్‌గా ప్లాన్ చేశాం. నిష్ఠగా పూజలు చేయడం, పిండి వంటలు చేయడం.. అన్నింటినీ చాలా జాగ్రత్తగా చేస్తున్నాం. ఇక పండగ అంటే ఇతరులను కూడా సంతోషపెట్టాలన్నది నా అభిప్రాయం. నా చిన్నప్పుడే మా అమ్మగారు నాకీ విషయం చెప్పి, ఇతరులకు సహాయపడేలా చేస్తుంటారు.


• అత్తింటివారితో హన్సిక

పిల్లలకు కొత్త బట్టలు కొన్నాం

'మనం మంచి చేస్తే మనకు మంచి జరుగుతుంది' అని మా అమ్మ అంటుంటారు. అందుకే టీనేజ్‌లో నేను హీరోయిన్ అయ్యాక కొంతమంది పిల్లలను దత్తత తీసుకునేలా చేశారు, ఇప్పుడు మేం మొత్తం 31 మంది పిల్లల ఆలనా పాలనా చూస్తున్నాం. సంక్రాంతి సందర్భంగా పిల్లలందరికీ కొత్త బట్టలు కొన్నాం. స్వీట్లు పంచి పెట్టాం. పిల్లల ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఆ ఆనందం తాలూకు ఆశీర్వాదాలు మనకు అందుతాయి. ఆ దేవుడి ఆశీర్వాదం ఉండటంవల్లే నా జీవితం సాఫీగా సాగిపోతోంది.

ఈ 20 నుంచి ఫుల్ బిజీ

పెళ్లయ్యాక ప్రొఫెషనల్ లైఫ్‌కి కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చాను. ఈ మధ్యే యాడ్ షూట్స్‌లో పాల్గొన్నాను. ఇక ఈ నెల 20న నుంచి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయబోతున్నాను. దాదాపు ఏడు సినిమాలు కమిట్ అయ్యాను. రెండు వెబ్ సిరీస్‌లు ఉన్నాయి. వీటితో బిజీ అయిపోతాను కాబట్టి ఈ పండగను వీలైనంత ప్రశాంతంగా జరుపుకుంటున్నాను. మరోవైపు మా ఆయన కూడా తన బిజినెస్ పనులతో బిజీ అయిపోతారు. ప్రొఫెషనల్, పర్సనల్ లైఫ్‌ని జాగ్రత్తగా బ్యాలెన్స్ చేసుకోవాలని ఇద్దరం మాట్లాడుకున్నాం. మరోసారి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఆ దేవుడి దయ వల్ల అందరి జీవితాలూ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

వేసవిలో రామబాణం


• గోపీచంద్

'లక్ష్యం' (2007), 'లౌక్యం' (2014) చిత్రాల తర్వాత హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూడో చిత్రానికి 'రామబాణం' టైటిల్‌ను ఖరారు చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను శనివారం ప్రకటించారు. డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతిబాబు, ఖుష్బూ కీలక పాత్రలు చేస్తున్నారు. ఇందులో గోపీచంద్‌కు అన్నా వదిన పాత్రల్లో జగపతిబాబు, ఖుష్బూ కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. ''బాలకృష్ణగారు మా సినిమా టైటిల్‌ను ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమై ఉన్న బలమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేసేలా సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు కథ: భూపతి రాజా, కెమెరా: వెట్రి పళనిస్వామి, సంగీతం: మిక్కీ జే మేయర్.

థ్రిల్లింగ్ సుందరి


• పూర్ణ

జయప్రద, పూర్ణ, సాక్షి చౌదరి ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం 'సువర్ణ సుందరి'. చరిత్ర భవిష్యత్తును వెంటాడుతుంది అనేది ట్యాగ్‌లైన్. మాదారపు సురేంద్ర దర్శకత్వంలో ఎమ్.ఎల్. లక్ష్మి నిర్మించిన ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ మూవీ ఫిబ్రవరి 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సురేంద్ర మాట్లాడుతూ – ''గతానికి భవిష్యత్తుకు మధ్య వారధిలా జయప్రదగారి పాత్ర ఉంటుంది. కరోనా పరిస్థితుల కారణంగా సినిమా లేట్‌గా విడుదలవుతోంది. విజువల్ పరంగా కావొచ్చు, కంటెంట్ పరంగా కావొచ్చు.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం ఇది'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, సహనిర్మాత: శ్రీకాంత్ పండుగుల.

ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ


• మారేష్ శివన్, సాయి సుధాకర్, రాఘవేంద్ర రావు

దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'అలా.. నిన్ను చేరి'. మారేష్ శివన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ, కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మిస్తున్న చిత్రం ఇది. సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను దర్శకుడు రాఘవేంద్ర రావు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ''హీరో దినేష్‌తేజ్ రెండు గెటప్స్‌లో కనిపిస్తారు. ఎమోషన్స్‌తో పాటు ఈ తరం ప్రేక్షకులను అలరించే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: సుభాష్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కర్నాటి రాంబాబు.

వార్‌లో సప్తమి


• సప్తమి గౌడ

'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సూపర్‌హిట్ ఫిల్మ్ తర్వాత దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'. కోవిడ్ 19 పరిస్థితులు, దేశంలోని వ్యాక్సిన్ డ్రిల్స్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఈ సినిమాలో కన్నడ హిట్ 'కాంతార' ఫేమ్ హీరోయిన్ సప్తమి గౌడ జాయిన్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ చిత్రీకరణలో సప్తమి పాల్గొంటున్నారు. ఐయామ్ బుద్ధ ప్రొడక్షన్స్ పతాకంపై 'వ్యాక్సిన్ వార్' సినిమాను నిర్మిస్తుండటంతో పాటు ఇందులో నటిస్తున్నారు పల్లవీ జోషి. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దూ, హిందీ, ఇంగ్లిష్, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి, మరాఠీ, అస్సామీ భాషలతో సహా ఈ సినిమాను మరికొన్ని భాషల్లో విడుదల చేయనున్నారు.



'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15


సంచిక: 295

ఆదివారం 15-1-2023

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి సంక్రాంతి శుభాకాంక్షలు



SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



జోషిమఠ్ బాటలో..

జోషిమఠ్ మాదిరిగానే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని మరికొన్ని పట్టణాలు కుంగిపోయే ప్రమాదం ఉందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

- వివరాలు 6లో▶



భారత్ జోడో యాత్రలో విషాదం

భారత్ జోడో యాత్రలో విషాదం... యాత్రలో నడుస్తూ కాంగ్రెస్ ఎంపీ సంతోఖ్ సింగ్ చౌదరి (76) గుండెపోటుతో మృతి చెందారు.

- వివరాలు 6లో▶



లక్షద్వీప్ ఎంపీపై అనర్హత వేటు

హత్యాయత్నం నేరంలో దోషిగా తేలిన ఫైజల్‌ను అనర్హుడిగా ప్రకటిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

- వివరాలు 6లో▶



నా భార్యకు క్షమాపణ చెప్పాలి


తన భార్యను మానసికంగా వేధించిన బ్రిటన్ రాజకుటుంబం.. ఆమెకు క్షమాపణ చెప్పాలని భర్త ప్రిన్స్ హ్యారీ డిమాండ్ చేశారు.

- వివరాలు 6లో▶

దేశం మూడ్ మారేలా!

బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం అనిపించేలా..
దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా ఖమ్మం సభ నిర్వహణకు బీఆర్ఎస్ ఏర్పాట్లు

- ఆవిర్భావం తర్వాత జరుగుతున్న తొలి సభ కోసం సర్వశక్తుల వినియోగం
- భారీ జన సమీకరణ లక్ష్యంగా సన్నాహక సమావేశాలు
- ప్రగతిభవన్‌లో వివిధ రాష్ట్రాల నేతలతో కేసీఆర్ వరుస భేటీలు
- బహిరంగ సభ వేదికగా చేరికలు, విలీనాలు, నియామకాలు



ఖమ్మంలో బహిరంగ సభా ప్రాంగణంలో సిద్ధమవుతున్న వేదిక..

సాక్షి, హైదరాబాద్/ సాక్షి ప్రతినిధి, ఖమ్మం / ఖమ్మం అర్బన్: దేశంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అనిపించేలా.. జాతీయ రాజకీయాలకు సంబంధించి దేశం మూడ్ మారేలా ఖమ్మం బహిరంగ సభను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నారు. ఈ మేరకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భారీగా జన సమీకరణకు ఓ వైపు.. పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాల నేతలనూ రప్పించేందుకు మరోవైపు కసరత్తు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ నుంచి ఖమ్మం స్థానిక నేతల వరకు ఈ పనిలోనే బిజీబిజీగా గడుపుతున్నారు. ఖమ్మం సభ వేదికగానే పలు రాష్ట్రాల బీఆర్ఎస్ అధ్యక్షులను ప్రకటించేందుకు, పలువురు నేతలను చేర్చుకునేందుకు, చిన్న పార్టీల విలీన ప్రకటనలకు రంగం సిద్ధమవుతున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ విస్తరణతోపాటు జాతీయస్థాయిలో తృతీయ ప్రత్యామ్నాయ కూటమిపైనా కేసీఆర్ సంకేతాలు ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

సన్నాహక సమావేశాలతో..

ఈ నెల 18న ఖమ్మం కొత్త కలెక్టరేట్ ప్రారంభంతోపాటు బీఆర్ఎస్ బహిరంగ సభ జరగనున్న విషయం తెలిసిందే. ఐదు లక్షల మందితో భారీగా సభ నిర్వహిస్తామని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఇప్పటికే

మిగతా 2వ పేజీలో ▶

200 మంది కూర్చునేలా వేదిక

సభ కోసం 50 ఎకరాలకుపైగా స్థలాన్ని చదును చేయించారు. వాస్తుపరంగా దక్షిణం, పడమరవైపు ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని ఎంచుకున్నారు. ఉత్తర ముఖంగా ఎనిమిది అడుగుల ఎత్తుతో 200 మంది కూర్చునేలా వేదికను సిద్ధం చేస్తున్నారు. దీని వెనక 70 అడుగుల ఫ్లెక్సీతోపాటు పూలతో అలంకరించనున్నారు.

- వేదిక, దానిపై టెంట్‌ను వాటర్ ప్రూఫ్, ఫైర్ ప్రూఫ్ సామగ్రితో నిర్మిస్తున్నారు. జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెంట్లను ఉపయోగిస్తున్నారు.
- ప్రధాన స్టేజీ పక్కనే కళాకారులు ప్రదర్శనలు ఇచ్చేలా మరో స్టేజీ నిర్మిస్తున్నారు. ఒకేసారి 50 మంది కళాకారులు ప్రదర్శన ఇచ్చేలా తీర్చిదిద్దుతున్నారు.
- సభకు 5 లక్షల మందిని సమీకరించాలని బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకోగా.. వేదికకు దగ్గరలో లక్ష కుర్చీలు వేస్తున్నారు. వాటి వెనకాల కూడా మరిన్ని కుర్చీలు వేయాలా, నిలబడేందుకు ఏర్పాట్లు చేయాలా అన్నది పరిశీలిస్తున్నారు.

పన్నులు భళా.. ఖజానా గలగల

ఈ ఏడాది బడ్జెట్ అంచనాల మేరకు రూ.1.20 లక్షల కోట్లు వచ్చే అవకాశం

- తొలి 8 నెలల్లో రూ. 80 వేల కోట్లు దాటిన రాబడులు.. జీఎస్టీ పద్దులోనే రూ. 27 వేల కోట్లు
- అమ్మకపు పన్ను మినహా అన్ని పన్నుల వసూళ్లు 60 శాతం పైమాటే..
- అత్యధికంగా ఇతర పన్నులు... ఇప్పటికే అంచనాల్లో 94% రాబడులు
- జీఎస్టీ పద్దు 100% దాటుతుందని అంచనా.. గతేడాదిలోనూ 97% వసూలు
- పన్ను ఆదాయంపై ఆశలతోనే 2023-24 బడ్జెట్‌కు ప్రాణం పోస్తున్న ప్రభుత్వం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఖజానాకు పన్నుల కళ వచ్చింది. కరోనా అనంతరం గత రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థికవృద్ధిలో పన్ను వసూళ్లే కీలకపాత్ర పోషిస్తున్నాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి 8 నెలల్లో(2022 మార్చి నుంచి నవంబర్ వరకు) రూ.80 వేల కోట్ల వరకు పన్ను ఆదాయం సమకూరింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను పన్నుల ఆదాయం కింద రూ.1.26 లక్షల కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేయగా, అందులో 64 శాతం మేర ఇప్పటికే సమకూరింది. ఒక్క వస్తు సేవల పన్ను(జీఎస్టీ) పద్దు కిందనే రూ.27 వేల కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం ఈ ఏడాది జీఎస్టీ పద్దు కింద

మిగతా 12వ పేజీలో ▶

పన్ను ఆశల మీదనే బడ్జెట్ ఊసులు..

ప్రతి ఏటా పన్నుల వసూళ్లలో పెరుగుదల కనిపిస్తుండడంతో ఈసారి బడ్జెట్‌ను కూడా ఆశావహ దృక్పథంతోనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. 2022-23 సంవత్సరానికి ప్రవేశపెట్టిన రూ. 2,56,858 కోట్ల బడ్జెట్‌కు 15 శాతం పెంచి 2023-24 బడ్జెట్‌ను ప్రతిపాదించే అవకాశముందనే చర్చ ఆర్థిక శాఖ వర్గాల్లో జరుగుతోంది. కాగా, గతేడాది సెప్టెంబర్ మొదటివారంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినందున ఈ ఏడాది మార్చి మొదటి వారం లోపు మరోమారు సమావేశాలు జరగాల్సి ఉంది. ఫిబ్రవరి 3 లేదా 4వ వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయనే చర్చ ప్రభుత్వవర్గాల్లో జరుగుతోంది.

న్యూస్‌రీల్

రాష్ట్రానికి నిధులిచ్చి నిబద్ధత చూపండి



తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి కేటీఆర్ శనివారం లేఖ రాశారు. ఎనిమిదేళ్లుగా తెలంగాణకు దక్కాల్సిన నిధులు, ప్రోత్సాహకాల కోసం విజ్ఞప్తి చేస్తున్నా కేంద్రం నుంచి స్పందన లేదని పేర్కొన్నారు.

- వివరాలు 2లో▶

ధాన్యం సేకరణలో నిజామాబాద్ టాప్



రాష్ట్రంలో వానాకాలం ధాన్యం సేకరణ ముగింపునకు చేరింది. ముప్పావువంతుకు పైగా జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయింది. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా ధాన్యాన్ని సేకరించగా, అతి తక్కువ సేకరణతో ఆదిలాబాద్ చివర్లో నిలిచింది. 4,75,082 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో కామారెడ్డి జిల్లా రెండో స్థానంలో ఉంది.

- వివరాలు 12లో▶

సాయంత్రం 5 తరువాతే..



ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ చందాదారులకు చుక్కలు చూపిస్తోంది. ఈ-పాస్‌బుక్ సర్వీసు కోసం లాగిన్ అయ్యేందుకు వెబ్‌సైట్‌లో పేజీని తెరవగానే 'ఈ రోజు సాయంత్రం 5 తర్వాత పాస్‌బుక్ సర్వీసులు పునరుద్ధరిస్తాం' అని కనిపిస్తోందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- వివరాలు 12లో▶

సెలవు..

సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు (ఆదివారం) సాక్షి కార్యాలయానికి సెలవు. కావున సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

ఇదండీ సంగతి



సంబరంలా సంక్రాంతి



సంక్రాంతి సంబరాల్లో హరిదాసుకు బియ్యం సమర్పిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు

- ఏపీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు
- మంచి జరగాలంటూ ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు
- గోశాలలో గోవులకు, తులసి మొక్కలకు పూజలు చేసిన సీఎం దంపతులు
- భోగిమంటలు వెలిగించి.. హరిదాసులకు స్వయంపాకం

ఆంధ్రప్రదేశ్ సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం సంక్రాంతి సంబరాలు నేత్రపర్వంగా జరిగాయి. సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా అందరికీ మంచి జరగాలని, దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలంటూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

- వివరాలు 10లో▶

నీడలా.. నిఘా...



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై నిఘా పెరిగింది. ఎవరెవరు, ఏమేం చేస్తున్నారన్నది గంటగంటకూ నిక్షిప్తమవుతోంది. మండలానికి ఒకరు చొప్పున మోహరించిన రాష్ట్ర ఇంటెలిజెన్స్ సిబ్బంది.. ముఖ్యనేతల కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతల మధ్య విభేదాలు, పోటీ ఉన్న 30 నియోజకవర్గాల్లో ఇంటెలిజెన్స్ ఫోకస్ మరింతగా పెంచింది. కాగా, కేంద్ర హోంశాఖ ఇంటెలిజెన్స్ సిబ్బంది కూడా రాష్ట్రంలో పరిస్థితిని ఆరా తీస్తున్నారు. - 2లో

కేసీఆర్ వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలి

తాలిబన్ రాజ్యంగా మారుస్తారన్న వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి ధ్వజం



- దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా కల్వకుంట్ల కుటుంబం మాట్లాడుతోంది
- కేసీఆర్ రాజీనామా పత్రంతో కేటీఆర్ వస్తే చర్చకు సిద్ధమని సంజయ్ చెప్పారు
- నేడు మోదీ వందేభారత్‌ను ప్రారంభిస్తారన్న కేంద్ర మంత్రి

సాక్షి, హైదరాబాద్: దేశాన్ని మరో తాలిబన్ రాజ్యంగా మారుస్తున్నారంటూ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా, అవమానించేలా కల్వకుంట్ల కుటుంబం మాట్లాడుతోందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ సైనికులను అవమానించారని, దేశ ఆర్థిక వ్యవస్థను పాకిస్తాన్, శ్రీలంకలతో పోల్చారని దుయ్యబట్టారు. ఇదేనా ఆయన దేశానికి ఇచ్చే గౌరవం, మర్యాద అని ప్రశ్నించారు. శనివారమిక్కడ కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ రాజీనామా పత్రాన్ని తీసుకొని కేటీఆర్ వస్తే ఆయనతో చర్చకు సిద్ధమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కేటీఆర్ మాదిరిగా

మిగతా 2వ పేజీలో ▶

వందేభారత్‌లో స్లీపర్ బెర్తులు



- ఆక్యుపెన్సీ రేషియో సగమే ఉండటంతో రైల్వే శాఖ నిర్ణయం
- ఇప్పటికే చెన్నై ఫ్యాక్టరీలో మొదలైన కసరత్తు - 13లో



ఏపీ బరిలో తెలంగాణ పుంజు

సంక్రాంతి పండుగకు కోడి పందేల సందడి

- అశ్వారావుపేట, దమ్మపేటల్లో పుంజుల ఫారాలు
- గెలిచే పుంజుల కోసం ఏపీ నుంచి వచ్చి వెతుకులాట
- రూ. 20 వేల నుంచి లక్షన్నర దాకా వెచ్చించి కొనుగోళ్లు
- హైదరాబాద్ నుంచి ఏపీ జిల్లాలకు భారీగా క్యూ కట్టిన పందెం రాయుళ్లు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: సంక్రాంతి పండుగ వచ్చిందంటే కోడి పందేల జోరు మొదలవుతుంది. కాళ్లకు కత్తులతో కలబడే పుంజులు, వాటి చుట్టూ చేరి ఉత్సాహంగా పందాలు కాసేవారితో బరులు కళకళలాడుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంత జిల్లాలు ఈ కోడి పందాలకు పెట్టింది పేరు. కానీ అక్కడ బరిలోకి దిగే పుంజుల్లో తెలంగాణలో పుట్టిపెరిగినవి పెద్ద సంఖ్యలో ఉంటుండటం గమనార్హం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, ముఖ్యంగా అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని పామాయిల్ తోటల్లో పందెం పుంజులను పెంచుతుంటారు. ఈ రెండు మండలాల్లోని పదికిపైగా గ్రామాల్లో సుమారు ఇరవై కోడి పుంజుల ఫారాలు ఉన్నాయి. ఒక్కో ఫారం నుంచి సంక్రాంతి సీజన్‌లో 80 నుంచి 100 వరకు పుంజులు ఏపీలో పందేలకు తరలుతాయి.

లోకల్ పెట్ట.. పందెం పుంజు..: ఫారాల నిర్వాహకులు ఏపీలో జరిగిన పందేల్లో గెలిచిన పుంజులను కొనుక్కొచ్చి స్థానికంగా కోడిపెట్టలతో క్రాసింగ్ చేయిస్తారు. ఆ కోడిపెట్టలు పెట్టిన

మిగతా 10వ పేజీలో ▶

క్లుప్తంగా...

సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమించాలి

సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ



సాక్షి, హైదరాబాద్: హైకోర్టు తుది తీర్పు మేరకు డీఎస్సీ–2008 –బీఈడీ సెలెక్టెడ్ అభ్యర్థులను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియమించాలని ప్రభుత్వాన్ని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ రాశారు. 2016లో వరంగల్ పర్యటన సందర్భంగా వీరికి ఉద్యోగాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చినా ఇప్పటివరకు నెరవేర్చలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



కేసీఆర్ ఫొటోలతో ఏపీలో ఫ్లెక్సీలు

సంక్రాంతి సంబురాల్లో బీఆర్ఎస్ సందడి

సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో భారత్ రాష్ట్ర సమితి సందడి చేస్తోంది. పార్టీ నేతల ఆధ్వర్యంలో పలు చోట్ల సంక్రాంతి సంబురాలు జరుగుతున్నాయి. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు జిల్లాల తో పాటు పలుచోట్ల కేసీఆర్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. యానాం, అవిడిరేవు, కొత్తపేట, కడియం, ముమ్మిడివరం, ముక్కామల తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారుల వెంట బీఆర్ఎస్ ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. మరోవైపు ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ, ఏపీలో బీఆర్ఎస్ ప్రభావానికి సంబంధించి జోరుగా చర్చ జరుగుతోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీఆర్ఎస్ ఫ్లెక్సీలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతోంది.



'దళితబంధు'లో ఉపకులాలకు 40 శాతం కేటాయించాలి

సీఎస్‌కు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వినతి



బంజారాహిల్స్ (హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకంలో ఉపకులాలకు 40 శాతం కేటాయించాలని, ఎస్సీ ఉపకులాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎస్సీ ఉపకులాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సీఎస్ శాంతికుమారిని సంఘం నేతలు బైరి వెంకటేశం మోచి కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగిన దళితుల్లో అత్యంత వెనుకబడిన 57 ఉపకులాల వారు ఉన్నారని, దళితులకు అందే ఏ ప్రయోజనాలను వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకులాల కులధ్రువీకరణ పత్రాలను ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దారులే జారీ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీఎస్‌ను కలిసిన వారిలో హోలీయదాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదిమూల వెంకటేశ్, హోలియదాసరి, మాంగ్ సమాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తులసి దాస్ గైక్వాయిడ్ మాంగ్ తదితరులు పాల్గొన్నారు.

• నీడలా..

షాడో టీమ్‌లు!



ఎంపీలు, ఎమ్మెల్యేల కదలికలపై నిరంతరం నిఘా

- 30 నియోజకవర్గాల్లో నేతలపై ప్రత్యేకంగా దృష్టి
- ఎప్పటికప్పుడు హైదరాబాద్‌కు వివరాలు చేరవేస్తున్న ఇంటెలిజెన్స్!
- బీఆర్ఎస్‌లో సిట్టింగ్‌లకే సీటు అని ప్రకటించినా ఆగని యాక్టివిటీ

సాక్షి ప్రత్యేక ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల గడువు దగ్గరికొస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై నిఘా పెరిగింది. ఎవరెవరు, ఏమేం చేస్తున్నారన్నది గంటగంటకు నిక్షిప్తమవుతోంది. మండలానికి ఒకరు చొప్పున మోహరించిన రాష్ట్ర ఇంటెలిజెన్స్ సిబ్బంది.. ముఖ్య నేతల కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. వారు ఎప్పుడెప్పుడు ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారనే వివరాలను సేకరిస్తున్నారు. రోజూ రెండుపూటలా ఈ సమాచారాన్ని హైదరాబాద్‌కు చేరవేస్తున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్‌పర్సన్ల విషయంలో అయితే.. షాడో టీమ్‌లు వారి వెన్నంటే ఉంటున్నాయి. ప్రభుత్వ పథకాల అమలు తీరు, ముఖ్య కార్యకర్తలు, సాధారణ ప్రజల విషయంలో వారు వ్యవహరిస్తున్న తీరును పరిశీలిస్తున్నాయి. ప్రత్యర్థులు, ప్రతిపక్షాలతో వ్యవహరిస్తున్న తీరు, ఇతర పార్టీల నాయకులతో వ్యాపార లావాదేవీలపై ఆరా తీస్తున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ఇంటెలిజెన్స్‌కు చిక్కకుండా.. గన్‌మెన్లను, సెల్‌ఫోన్లను సైతం వదిలేసి వెళ్తున్న ఘటనల వివరాలు కూడా రాజధానికి చేరుతున్నాయి.

రంగారెడ్డిలో దూకుడుగా నేతలు

బీఆర్ఎస్ తరఫున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేలే మళ్లీ బరిలో ఉంటారని సీఎం కేసీఆర్ ప్రకటించినా.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఇతర నేతలూ ప్రయత్నాలు చేస్తున్నారు. తాండూరులో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మహేశ్వరంలో తీగల కృష్ణారెడ్డి, ఎల్బీనగర్‌లో రామ్మోహన్‌గౌడ్, ఉప్పల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డితో పాటు బండారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లు క్షేత్రస్థాయి కార్యక్రమాల్లో మునిగిపోయారు.

కేంద్ర బృందాల నిఘా సైతం

కేంద్ర హోంశాఖకు చెందిన ఇంటెలిజెన్స్ సిబ్బంది కూడా రాష్ట్రంలో పరిస్థితిని ఆరా తీస్తున్నారు. జిల్లాల్లో రాజకీయ పరిణామాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. కేంద్ర మంత్రుల పర్యటనలు, స్థానిక ఆందోళనలు, ఇతర పార్టీల్లో అసంతృప్తితో ఉన్న ముఖ్య నాయకుల జాబితాలను సిద్ధం చేస్తున్నారు.

30 నియోజకవర్గాలపై దృష్టి

అధికార బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు, పోటీ ఉన్న ముప్పై నియోజకవర్గాల్లో ఇంటెలిజెన్స్ ఫోకస్ మరింతగా పెంచింది. ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ సభ నిర్వహిస్తుండటం, అదే సమయంలో ఆ జిల్లా ముఖ్య నాయకుడు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనతోపాటు పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరగటం లేదంటూ గళం విప్పడంతో.. ఆ జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలను లోతుగా పరిశీలిస్తున్నట్టు తెలిసింది. గతంలో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్, టీడీపీల నుండి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారు. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థులు ఈసారి ఎమ్మెల్యే కావాలన్న ఆశతో ఉన్నారు. ఇల్లెందులో కోరం కనకయ్య (కొత్తగూడెం జెడ్పీ చైర్మన్), పినపాకలో పాయం వెంకటేశ్వర్లు, సత్తుపల్లిలో పిడమర్తి రవి, భద్రాచలంలో తెల్లం వెంకట్రావు, కొత్తగూడెంలో జలగం వెంకట్రావు పోటీకి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై ఇంటెలిజెన్స్ బృందాలు గ్రామాలు, మండలాల వారీగా రాజధానికి నివేదికలు పంపుతున్నాయి.

పలు నియోజకవర్గాల్లో నువ్వా నేనా?

వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ లోక్‌నాథ్‌రెడ్డి మధ్య విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో తాడోపేడో తేల్చుకునేందుకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సిద్ధమయ్యారు. నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి వర్గాల మధ్య పోటీ నెలకొంది. ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన చల్లా వెంకట్రాంరెడ్డిని ఎక్కడి నుంచి పోటీలో దింపుతారన్న అంశం కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య– మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మధ్య వర్గపోరు సాగుతోంది. బీఆర్ఎస్‌తో వామపక్షాల పొత్తు కుదిరి మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలను సీపీఎం, సీపీఐ కోరితే.. ఎలాంటి సమీకరణ ఉంటాయన్న చర్చ సాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రోజుకో పరిణామం చేసుకుంటోంది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఇద్దరు జెడ్పీ చైర్మన్ల విషయంలోనూ ఆసక్తి నెలకొంది.

దేశం మూడ్ మారేలా..!

▶ మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. మంత్రి హరీశ్ స్వయంగా రంగంలోకి దిగి ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పరిధిలో నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ జనసమీకరణపై దిశానిర్దేశం చేస్తున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో ఎక్కడా లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు.

ప్రగతిభవన్‌లో కేసీఆర్ బిజీబిజీ

ఖమ్మం సభ, బీఆర్ఎస్ జాతీయస్థాయి విస్తరణ పనులపై సీఎం కేసీఆర్ కూడా బిజీగా గడుపుతున్నారు. వివిధ రాష్ట్రాల రాజకీయ నేతలు, విభిన్న రంగాల ప్రముఖులతో మంతనాలు జరుపుతున్నారు. ఖమ్మం సభ వేదికగా వివిధ రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు, పలు పార్టీల విలీన ప్రకటనలు ఉంటాయని సమాచారం. ఈ సభ వేదికగానే బీఆర్ఎస్ గుజరాత్, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర శాఖల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. విలీనాలకు సంబంధించి 13కిపైగా ప్రాంతీయ, ఉప ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుగుతున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఖమ్మం సభా వేదికపై అన్ని రాష్ట్రాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం దక్కేలా ఆహ్వానాలు పంపినట్టు సమాచారం. అయితే చేరికలు, విలీనాలకు సంబంధించి ప్రగతిభవన్ వర్గాలు గోప్యత పాటిస్తున్నాయి.

కీలక నేతలకు ఆహ్వాన బాధ్యతలు

ఖమ్మం సభకు మూడు రాష్ట్రాల సీఎంలు అర్వింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ), భగవంత్‌మాన్ (పంజాబ్), పినరయి విజయన్ (కేరళ)తోపాటు మాజీ సీఎంలు అఖిలేశ్‌యాదవ్, శంకర్‌సింహ్ వాఘేలా, గిరిధర్ గమాంగ్, పలు ఇతర పార్టీల నేతలు హాజరుకానున్నారు. కర్నాటక మాజీ సీఎం కుమారస్వామి ఇతర కార్యక్రమాల షెడ్యూల్ వల్ల రాలేకపోతున్నట్టు



సభా ప్రాంగణంలో ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మంత్రి పువ్వాడ అజయ్ తదితరులు

సమాచారం. మొత్తంగా ఖమ్మం సభకు వచ్చే నేతల ఆహ్వానాలను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎంపీ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమన్వయం చేస్తున్నారు. కేసీఆర్‌తో జరిగే భేటీలు, సభకు హాజరయ్యే నేతల వసతి, బస, రవాణా ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పీయూసీ చైర్మన్ ఎ.జీవన్‌రెడ్డి తదితరులు పర్యవేక్షిస్తున్నారు. దావోస్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఖమ్మం సభకు హాజరుకావడం లేదు.

ఎలాంటి ఇబ్బందీ రావొద్దు

పోలీసు అధికారులతో సమీక్షలో మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ

ఖమ్మం సభ విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ సూచించారు. శనివారం ఉదయం వారు ఖమ్మం కలెక్టరేట్, సభాస్థలిలో ఏర్పాట్లను పరిశీలించారు. తర్వాత పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, ఇతర అధికారులతో సమీక్షించారు. సభ వద్దకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధుల వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని.. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సీఎం, ఇతర వీఐపీలు వస్తుండటంతో భద్రత పకడ్బందీగా ఉండేలా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక మంత్రి జగదీశ్‌రెడ్డి శనివారం సాయంత్రం సభా స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. సభ కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుందన్నారు.

నిధులిచ్చి నిబద్ధత చూపండి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి కేటీఆర్ లేఖ

- తెలంగాణకు మోదీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే చివరి చాన్స్ ఇదే
- డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో హైదరాబాద్‌ను చేర్చాలి
- పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. ఫార్మాసిటీకి నిధులివ్వాలి
- రాష్ట్రానికి దక్కాల్సిన నిధులపై ఎనిమిదేళ్లుగా విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నినాదాలు, విధానాలను ఆచరణలో చేసిచూపే శక్తి తెలంగాణకు మాత్రమే ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు పేర్కొన్నారు. అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్న రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. తెలంగాణకు ప్రధాని మోదీ ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు వచ్చే బడ్జెట్ చివరి అవకాశమని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన స్థాయిలో నిధుల కేటాయింపు ద్వారా కేంద్రం తన నిబద్ధతను చూపాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ శనివారం లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వినూత్న పారిశ్రామిక విధానం, మౌలిక వసతుల కల్పనతో పారిశ్రామిక ప్రగతి వేగంగా జరుగుతోందన్నారు. ఎనిమిదేళ్లుగా తెలంగాణకు దక్కాల్సిన నిధులు, ప్రోత్సాహకాల కోసం విజ్ఞప్తి చేస్తున్నా కేంద్రం నుంచి స్పందన లేదని పేర్కొన్నారు.

లేఖలో కేటీఆర్ ప్రధాన డిమాండ్లు ఇవీ..

- → కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే 'డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్'లో హైదరాబాద్‌ను చేర్చడంతోపాటు నేషనల్ ఏవియేషన్ వర్సిటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలి.
- → జహీరాబాద్ నిమ్జ్‌లో మౌలిక వసతుల కల్పనకు రూ.9,500 కోట్లు అవసరం. ఇందులో కనీసం రూ.500 కోట్లు వెంటనే కేటాయించాలి.
- → హైదరాబాద్– వరంగల్, హైదరాబాద్ –నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్లకు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.
- → హైదరాబాద్ ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్‌ను కలిపే రెండు నోడ్‌లకు ఖర్చయ్యే రూ. 5వేల కోట్లలో కనీసం 50% కేటాయించాలి.
- → హైదరాబాద్–విజయవాడ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధితోపాటు హుజూరాబాద్, జడ్చర్ల, గద్వాల, కొత్తకోట నోడ్‌ల అభివృద్ధి కోసం అంచనా వేసిన రూ. 5 వేల కోట్లలో రూ. 1,500 కోట్ల మేర తాజా బడ్జెట్‌లో కేటాయించాలి.
- → జడ్చర్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు ప్రకటించాలి. ఇప్పటికే ఉన్న బ్రౌన్‌ఫీల్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల మంజూరు, అప్‌గ్రేడేషన్‌తోపాటు ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్‌ను తిరిగి తెరిపించాలి.
- → హైదరాబాద్‌లో నేషనల్ డిజైన్ సెంటర్ ఏర్పాటు, హైదరాబాద్ ఫార్మా సిటీకి నిధులివ్వాలి.
- → వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు రూ. 300 కోట్ల మూలధనాన్ని కేంద్రం ప్రకటించాలి. సిరిసిల్లకు టెక్స్‌టైల్, వీవింగ్, అపెరల్ పార్క్‌లతో కూడిన మెగా పవర్‌లూమ్ క్లస్టర్ మంజూరు చేయాలి. ఇన్‌సిటు పథకం కింద పవర్‌లూమ్‌ల ఆధునీకరణ, ఎన్‌హెచ్‌డీపీ కింద బ్లాక్ లెవల్ హ్యాండ్లూమ్ క్లస్టర్లు మంజూరు చేయాలి.
- → ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) ఏర్పాటుతో పాటు చేనేత రంగాన్ని జీఎస్టీ నుంచి మినహాయించాలి.
- → హైదరాబాద్ ఐటీ అభివృద్ధి కోసం ఐటీఐఆర్ మంజూరును తిరిగి పరిగణనలోకి తీసుకోవాలి.
- → బయ్యారంలో సెయిల్ ద్వారా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

దమ్ముంటే రాష్ట్రానికి నిధులిచ్చి మాట్లాడాలి

- కేంద్రమంత్రులకు మంత్రి హరీశ్‌రావు హితవు

తొర్రూరు: తెలంగాణ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఢిల్లీలో ప్రశంసిస్తూ గల్లీలో విమర్శలు చేస్తున్న కేంద్ర మంత్రులు..దమ్ముంటే రాష్ట్రానికి నిధులిచ్చి వాటా గురించి మాట్లాడాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హితవు పలికారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించే సభకు సంబంధించి శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బీజేపీ నేతలు ఓ వైపు అవార్డులు ఇస్తూనే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు బాగోలేదంటూ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.30 వేల కోట్లు ఇవ్వకుండా మోకాలడ్డుతున్న కేంద్రం ..రైతుల కోసం కల్లాలు నిర్మిస్తే రూ.1,200 కోట్లు వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతామని కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారని తెలిపారు.

కమ్యూనిస్టులు దేవుళ్లకు వ్యతిరేకం కాదు: చాడ



భీమదేవరపల్లి: కమ్యూనిస్టులు దేవుళ్లకు వ్యతిరేకమంటూ కొన్ని పార్టీలు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, తాము దేవుళ్లకు వ్యతిరేకం కాదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో సతీమణి సులోచనతో కలిసి చాడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కేసీఆర్ వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలి

▶ మొదటి పేజీ తరువాయి

తండ్రిని, కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని తాను ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కాలేదన్నారు. కేటీఆర్ చదువుకున్న వారు, విజ్ఞానవంతుడు మంచి రాజకీయాలు చేస్తారని ప్రజలు ఆశించారని, ఐతే కేసీఆర్ భాష కంటే దిగజారి కేటీఆర్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మిడిమిడి జ్ఞానం, తప్పుడు ఆలోచనతో మాట్లాడుతున్న కేటీఆర్‌కు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రెండు ట్రక్కుల కుర్‌కురే ప్యాకెట్‌లను అనాథ పిల్లలకు పంపిణీ చేశానని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అనాథ పిల్లలను అవమానించేలా ఉన్నాయని చెప్పారు.

'వందేభారత్'కు సీఎం వస్తారని ఆశిస్తున్నాం

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి కానుకగా సికింద్రాబాద్–విశాఖపట్నం వందేభారత్ రైలును ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిర్వహించే కార్యక్రమంలో తనతోపాటు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొంటారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం కేసీఆర్‌కు, ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులకు కేంద్రం ఆహ్వానాలు పంపిందని, సీఎంతో సహా అందరూ పాల్గొంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

20న మూడో విడత నియామకాలు

వచ్చే ఆగస్టు 15లోగా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పది లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిర్ణయించిన కేంద్రం.. ప్రతీనెల 70 వేల నుంచి లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇందులోభాగంగా రెండు విడతలుగా ఇప్పటికే లక్షా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఈనెల 20న మూడో విడత నియామక పత్రాలు ప్రధాని మోదీ వర్చువల్‌గా అందిస్తారని, తెలంగాణ నుంచి ఎంపికైన వారికి హైదరాబాద్‌లో తాను, మరో మంత్రి కౌశల్‌కిషోర్ స్వయంగా అందజేస్తామని చెప్పారు. కేంద్రం ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది కదా అన్న ప్రశ్నకు.. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కింద ఉపాధి కల్పిస్తామన్నామేగాని, అంతమందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామనలేదని బదులిచ్చారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

- మహమూద్ అలీకి దూదేకుల సంఘం వినతిపత్రం



సాక్షి, హైదరాబాద్: దూదేకుల కులస్తులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లిం నూర్బాషా, దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న సంఘం నేతలకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌లను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని దూదేకుల కులస్తులను బీసీ–బీ నుంచి బీసీ–ఈ గ్రూపులో చేర్చాలని, అదే విధంగా కులస్తులను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో కోరారు. మహమూద్‌అలీ, వినోద్‌కుమార్‌లను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సిద్దాసాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి. సుభాన్‌అలీ, గౌరవాధ్యక్షుడు షేక్ జానీభాయ్, నాయకులు అబ్దుల్‌పాషా, సైదులు, ఖాదర్‌బాబు, ఇబ్రహీం, బాబూమియా, జాకీర్, అహ్మద్‌పాషా తదితరులున్నారు.

మాండ్యా లోక్‌సభ పరిశీలకునిగా జెట్టి కుసుమ కుమార్



సాక్షి, హైదరాబాద్: త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకుగాను తెలంగాణకు చెందిన మరో కీలక నేతకు ఏఐసీసీ పరిశీలకునిగా బాధ్యతలు అప్పగించింది. టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్‌ను మాండ్యా లోక్‌సభ స్థానానికి పరిశీలకునిగా నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన పొన్నం ప్రభాకర్, హర్కర వేణుగోపాల్‌లను కర్ణాటక ఎన్నికల పరిశీలకులుగా ఏఐసీసీ నియమించగా, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు కర్ణాటక ఇన్‌చార్జి ఏఐసీసీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కుసుమకుమార్ నియామకంతో నలుగురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తమ వంతు పాత్ర పోషించనున్నారు.

ఖమ్మం సభలోపు విడుదల చేయాలి

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులపై మాజీ ఎంపీ మల్లు రవి



సాక్షి,హైదరాబాద్: గత మూడేళ్లుగా పేద విద్యార్థుల చదువుల నిమిత్తం ఇవ్వకుండా నిలిపివేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఈనెల 18న ఖమ్మంలో తలపెట్టిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలోపు విడుదల చేయాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు రూ.5,300 కోట్ల మేర ఫీజు బకాయిలున్నాయని, ఈ బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని శనివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్య విషయంలో తెలంగాణ ప్రభుత్వ విధానం ఏమిటో వెల్లడించాలన్నారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నిధులివ్వకపోతే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటారని మల్లు రవి ప్రశ్నించారు.

● రాష్ట్రంలో శనివారం 3,527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా, వారిలో ఒకరికి కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. తాజా కేసుతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8.41 లక్షలకు చేరుకుంది. ఒక్కరోజులో కరోనా నుంచి ముగ్గురు కోలుకోగా, ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య 8.37 లక్షలకు చేరింది.


కిటకిటలాడుతున్న నవీపేట మేకల సంత

మేకల సంతలో రూ. 2.5 కోట్లకుపైగా లావాదేవీలు

● సంక్రాంతి నేపథ్యంలో నవీపేట సంతలో భారీగా అమ్మకాలు

నవీపేట: నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రంలో ప్రతివారం జరిగే వారాంతపు మేకల సంతలో శనివారం రూ. 2.5 కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయి. ఉత్తర తెలంగాణలో పేరు గాంచిన ఈ మేకల సంతలో తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల వ్యాపారులు, వినియోగదారులు క్రయవిక్రయాలు జరిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించే మాంసాహార విందు భోజనాలకు అధిక ప్రాధాన్యం ఉండటంతో ఈ సంతలో విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. శుక్రవారం రాత్రి నుంచే సంత ప్రాంగణంలో విక్రయాలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి నేపథ్యంలో ఒక్కో జీవానికి రూ. 7 వేల నుంచి 12 వేల వరకు ధరలు పలికాయి.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

● ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్

సాక్షి, హైదరాబాద్: పక్క రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో కూడా సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 16న హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో ఒక రాష్ట్రం తర్వాత ఒక రాష్ట్రం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, అయితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రం సీపీఎస్‌ను రద్దు చేయడం లేదని విమర్శించారు.



పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతము గలవాడు శ్రేష్ఠుడు.
పట్టణము పట్టుకొనువానికంటే తన మనస్సును
స్వాధీన పరచుకొనువాడు శ్రేష్ఠుడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** బ.అష్టమి ప.2.29 వరకు తదుపరి నవమి, **నక్షత్రం:** చిత్త ప.2.44 వరకు తదుపరి స్వాతి, **వర్జ్యం:** ఉ.8.11 నుండి 9.47 వరకు, తిరిగి రా.8.20 నుండి 9.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.11 నుండి 4.55 వరకు వరకు, **అమృతఘడియలు:** ఉ.8.10 నుండి 9.43 వరకు, మకర సంక్రాంతి.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.39
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

ఎం.కె. స్టాలిన్ (తమిళనాడు సీఎం) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మనిషిని చూస్తే శుభ్రంగా ఉన్నాడు. సంప్రదాయంగా ఉన్నాడు. ధోతీ–చొక్కా ధరించి ఉన్నాడు. శ్రీమతితో కలిసి నడుస్తున్నాడు!

"ఈయన రవి కదా, మన తమిళనాడు గవర్నర్!" అన్నాను... ఫొటోలో అలా శుభ్రంగా, సంప్రదాయంగా, ధోతీ–చొక్కా ధరించి, శ్రీమతితో కలిసి నడుస్తున్న వ్యక్తిని రఘుపతికి చూపిస్తూ.

"ఆమా తలైవా. అలాగే అనిపిస్తోంది.." అన్నారు రఘుపతి. ఆయన 'లా' మినిస్టర్.

"అనిపించడం కాదు, కనిపిస్తున్నది ఆయనే" అని నవ్వారు పెరియస్వామి. ఆయన రూరల్ మినిస్టర్. ఆయన చేతిలో మరికొన్ని ఫొటోలు ఉన్నాయి.

ఆ ఫొటోల్లో కూడా రవి శుభ్రంగా, సంప్రదాయంగా ఉన్నారు. రాజ్‌భవన్ పొంగల్ ఈవెంట్‌కు వచ్చిన వారందరినీ వారి దగ్గరకు వెళ్లి మరీ ఆత్మీయంగా పలకరిస్తున్నారు. పొంగల్ శుభాకాంక్షలు చెబుతున్నారు. నీలగిరి ట్రైబల్స్ కొందరు ఎంపికగా తెంపుకొచ్చి,



గుత్తిగా ముడి వేసి తెచ్చిన కొండపూల బొకేను అపురూపంగా స్వీకరిస్తున్నారు. కేరళ నుంచి వచ్చిన బ్రాహ్మణులు పూజలు నిర్వహించి ఇచ్చిన 'పరివట్టమ్'ను భక్తి ప్రపత్తులతో శ్రద్ధగా తన తలకు చుట్టుకుంటున్నారు.

ఆ ఫొటోలను పెరియస్వామికి తిరిగి ఇచ్చేస్తూ... "ఇంత శుభ్రమైన, సంప్రదాయ బద్ధమైన మనిషి మొన్న అసెంబ్లీలో అలా ఎందుకు బిహేవ్ చేశారంటారూ!!" అన్నాను.

రఘుపతి, పెరియస్వామి మాట్లాడలేదు. ఆ ప్రశ్న అందరిలోనూ ఉంది. సమాధానం గవర్నర్ రవి మాత్రమే చెప్పగలిగింది.

రవికి, తమిళనాడుకు సంబంధమే లేదు. బిహార్ అతడి రాష్ట్రం. కేరళ అతడి క్యాడర్. ఢిల్లీ అతడి వర్క్‌ప్లేస్. మేఘాలయకు, నాగాలాండ్‌కు గవర్నర్‌గా ఉన్నారు. అలాగే ఇప్పుడు తమిళనాడుకు.

మేఘాలయకు గవర్నర్‌గా ఉన్నప్పుడు ఆయన మేఘాలయను మేఘాలయ అనే అన్నారు. నాగాలాండ్‌కు గవర్నర్‌గా ఉన్నప్పుడు నాగాలాండ్‌ను నాగాలాండ్ అనే అన్నారు. తమిళనాడును మాత్రం తమిళనాడు అనడం లేదు. 'తమిళగం' అంటున్నారు. బయటా అదే మాట. అసెంబ్లీలోనూ అదే మాట!

తమిళనాడు అంటే 'తమిళభూమి' అనే అర్థం వస్తుంది కనుక.. అప్పుడది భరత భూమికి సంబంధం లేని స్వతంత్ర దేశంగా అనిపించే ప్రమాదం ఉంది కనుక.. తమిళనాడును 'తమిళుల ప్రాంతం' అనే అర్థం వచ్చేలా 'తమిళగం' అనడమే కరెక్ట్ అని తను గవర్నర్‌గా వచ్చినప్పటి నుంచీ రవి అంటూనే ఉన్నారు.

కాన్‌స్టిట్యూషన్‌ని రవి కాస్త ఎక్కువగా చదివినట్లున్నారు. ఎక్కువ చదివితే ముఖ్యమైనవి కొన్ని తక్కువగా అనిపిస్తాయి. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలలో గవర్నర్ తల దూర్చకూడదని, వేలు పెట్టకూడదని, కాలు దువ్వకూడదని ఆర్టికల్ 163 (1) లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన అసెంబ్లీ ప్రసంగంలోంచి మహనీయులు పెరియార్‌ని, అంబేద్కర్‌ని, కామరాజ్‌ని అన్నాదురైని తొలగించి, తమిళనాడుకు బదులు తమిళగంను చేర్చి, అలా ఎలా చేస్తారని ప్రశ్నించినందుకు వాకౌట్ చేసి.. గవర్నర్ రవి ఎవరి ఔన్నత్యాన్ని నిలబెట్టినట్లు! రాజ్యాంగానిదా, రాజ్‌భవన్‌దా?

రాజ్యాంగ నియమాలను శిరసావహించని ఈ పెద్దమనిషేనా ఇప్పుడు పొంగల్ సంప్రదాయాలను గౌరవిస్తూ కనిపిస్తున్నది!!

"ఫొటోలు మనకెందుకు పంపారట?" అని పెరియస్వామిని అడిగాను.

"పొంగల్ ఈవెంట్‌కి పిలిచినా మనం వెళ్లలేదని పొంగల్ ఈవెంట్‌నే మనకు పంపారు" అన్నారు నవ్వుతూ పెరియస్వామి. ఆ నవ్వుకు ఆయన చేతిలోంచి ఒక ఫొటో జారి కింద పడింది.

'హ్యాపీ పొంగల్ – ఇట్లు మీ ప్రియమైన రవి'.. అని ఆ ఫొటో వెనుక రాసి ఉంది!

క్రాంతి – సంక్రాంతి



జనతంత్రం

వర్ధెల్లి మురళి

'**అ**గ్రికల్చర్ ఈజ్ అవర్ కల్చర్' అని గర్వంగా చెప్పుకునే జాతి మనది. వ్యవసాయం మన జీవన విధానం అనే నానుడి కూడా ఉన్నది. వ్యవసాయేతర వృత్తులు కూడా ఒకనాడు వ్యవసాయానికి అనుబంధంగానో, దాని చుట్టూనో అల్లుకున్నవే కావడం ఈ నానుడికి కారణం. కనుకనే మన జీవన గమనంలో ఇప్పటికీ అడుగడుగునా వ్యవసాయ సంస్కృతి తొంగి చూస్తున్నది. పలకరిస్తున్నది. ఆటలో, పాటలో, పలకరింపులో, వేడుకలో, వంటలో, విందులో, పండుగలో... ఇలా ప్రతి ఉత్సాహంలో, ఉద్వేగంలో, ఉత్తేజంలో వెన్నంటే నడుస్తున్న మన మేనిఛాయ వ్యవసాయం.

వ్యవసాయ జీవితపు శిరస్సుపై ప్రకృతీ, పర్యావరణాలు అందంగా అలంకరించిన శిరోభూషణం – పట్టుకుచ్చుల పంచరంగుల తలపాగా సంక్రాంతి పండుగ. ఈ పండుగ హరిదాసులు పాడే ఒక పాట. గాలిపటాలు, కోడి పుంజుల ఆట. రంగవల్లుల రంగుల చిత్రం. గొబ్బెమ్మల ఆరోగ్య తంత్రం. తృప్తిపడిన జీవితపు నర్తనోత్సవం. ఒక్క మానవ జీవితపు ఉల్లాసమే కాదు... సమస్త ప్రకృతి పర్యావరణ శక్తుల సమష్టి సెలబ్రేషన్ సంక్రాంతి.

దేశంలోని ప్రధాన వ్యవసాయాధార రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఇప్పటికీ ఎక్కువమంది ప్రజలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయరంగంపై ఆధారపడుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమైనది. వ్యవసాయ అనుబంధ రంగాలు రాష్ట్ర సంపదకు చేర్చుతున్న వాటా కూడా దేశ సగటుతో పోలిస్తే ఎక్కువే. మకర సంక్రాంతి పండుగ వైభవం కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ. ఇక్కడే ఇప్పుడు సంక్రాంతి శోభతో ముడిపడిన ఒక రాజకీయ యుద్ధమేఘం ఆవహించి ఉన్నది. సంక్రాంతి స్ఫూర్తిని రగిలించే రాజకీయం ఒకవైపు, దహించే రాజకీయం ఒకవైపు మోహరించి ఉన్నాయి.

ప్రజా జీవితాల్లోకి పాలనా కాంతుల సంక్రమణం చేయించిన సంక్రాంతి రాజనీతి ఒకవైపు – ఆ క్రాంతిని కబళించాలని చూస్తున్న రాహు, కేతు పన్నాగం మరో వైపూ నిలబడి తలపడేందుకు సిద్ధపడుతున్నాయి. ముక్కారు పంటలతో అలరారిన ముప్పై మూడువేల ఎకరాల హరితావరణాన్ని బీడుగా మార్చి, ప్రకృతి గుండెల్లో కాంక్రీట్ గునపం గుచ్చాలని చూస్తున్న రాజకీయ పెత్తందార్లు ఒకపక్కన నిలబడ్డారు. ప్రతి పల్లెకూ పట్టాభిషేకం చేసి రాజధానిగా గౌరవించి, పంట చేనుకూ, రైతుబిడ్డకూ రాచ మర్యాదను కల్పించిన ప్రజానాయకుడు మరోపక్కన నిలబడ్డాడు. తల్లీ సంక్రాంతీ, పుష్యలక్ష్మీ నీవే తీర్పు చెప్పాలి!

జంధ్యాల పాపయ్యశాస్త్రి రచించిన అజరామర కావ్యం 'పుష్పవిలాపం' గుర్తుకొస్తున్నది. ''నేనొక పూలమొక్క కడ నిల్చి, చివాలున కొమ్మ వంచి గోరానెడు నంతలోన విరులన్నియు జాలిగ నోళ్లు విప్పి 'మా ప్రాణము తీతువా' యనుచు బావురుమన్నవి, కృంగిపోతి'' అంటాడు. బావురుమనడమే కాదు, చివర్లో ఆ పూమొగ్గలన్నీ మనుషుల్ని శపించాయని కూడా అంటాడు.

'ఓయీ మానవుడా... బుద్ధదేవుని భూమిలో పుట్టినావు, సహజమగు ప్రేమ నీలోన చచ్చెనేమి? అందమును హత్యచేసెడి హంతకుండ! మైలపడిపోయెనోయి నీ మనుజ జన్మ' అన్నాయట! పాపయ్యశాస్త్రి సొంత జిల్లా గుంటూరులోనే ముప్పై మూడు వేల ఎకరాలను బీడు చేసినప్పుడు ఎన్ని లక్షల పూబాలలు ఎన్ని రకాల శాపనార్థాలు పెట్టి ఉంటాయో!

మన పెత్తందార్ల ముఠామేస్త్రీ చంద్రబాబును ఇప్పుడు కొందరు 'బోల్సోనారో ఆఫ్ ఆంధ్రా' అని పిలుస్తున్నారు. నిజానికి అలా పిలవడం తప్పు. బోల్సోనారోనే 'చంద్రబాబు ఆఫ్ బ్రెజిల్'గా పిలవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉండే పెత్తందార్లందరూ అభివృద్ధి పేరుతో ముద్దుగా పిలుచుకునే దోపిడీ మోడల్‌ను అనుసరించడంలో బోల్సోనారో కంటే చంద్రబాబు ఇరవయ్యేళ్లు సీనియర్. ఈ మధ్యకాలంలో అపురూపమైన అమెజాన్ అడవులను వందల కిలోమీటర్ల పర్యంతం నరికివేసి, ప్రాణవాయువును సైతం లూటీ చేయడానికి తెగబడిన ఘనుడు బోల్సోనారో. ఎన్నికల్లో ఓడిపోయినా ఒప్పుకోకుండా కబ్జాకోరుతనంతో కాలు దువ్వి 'ట్రంపరి'తనాన్ని ప్రదర్శించడాన్ని కూడా ప్రపంచం గమనించింది.

అటువంటి బోల్సోనారోలకు గురుపాదులు మన బాబు. వీరి అభివృద్ధి మోడల్ సిద్ధాంతం ప్రకారం డబ్బే పెట్టుబడి. అధికారం దానికి అండ. ఈ రెండూ ఉన్నవారు సమస్త సహజ వనరుల్నీ, మానవ

> వేల ఎకరాల్లో విస్తరించిన పచ్చందనాలకు ఉరి బిగించే చంద్రబాబు అభివృద్ధి నమూనాను వైఎస్ జగన్ తిరస్కరించారు. రాజధాని వికేంద్రీకరణకు నడుం కట్టారు. జనసాధికారతలో వికేంద్రీకరణ అనేది తొలి అడుగు. ఆ వికేంద్రీకరణను మరింత విప్లవాత్మకం చేసి 15 వేల మినీ రాజధానులను ఆయన సృష్టించారు. పేద ప్రజల పురోగతికి అత్యవసరమైన నాణ్యమైన విద్య, వైద్యాలను ధనికులతో సమానంగా ఉచితంగా అందుబాటులోకి తెచ్చారు. వ్యవసాయ రంగానికి అవసరమైన ఉపకరణాలు ఇంటి ముంగిట కొచ్చాయి. నడివయసు మహిళలు కూడా ప్రభుత్వ 'చేయూత'తో చిన్నచిన్న వ్యాపారాలు చేయగలుగుతున్నారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు పెద్దపెద్ద అడుగులు వేస్తున్నాయి. ఈ పరిణామాల ప్రభావం సంక్రాంతిపై పడింది.
>
> పల్లెపల్లెనా సంక్రాంతి శోభ పరుచుకున్నది. పండుగ షాపింగ్‌లతో పట్టణాలు కళకళలాడుతున్నాయి. పండుగలకు పల్లెటూళ్లకొచ్చే జనం కూడా పాత రికార్డులను బద్దలు కొట్టారు. మూడేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురవడం, ఒక్కటంటే ఒక్కటైనా కరువు మండలం లేకపోవడం పల్లెల్లో పండుగ కాంతిని ద్విగుణీకృతం చేసింది. ధాన్యానికి గిట్టుబాటు ధర దొరకలేదన్న మాట వినిపించడం లేదు. పొలం నుంచి రైతునూ, సముద్రం నుంచి మత్స్యకారుణ్ణి, అడవి నుంచి గిరిజన బిడ్డను వేరుచేయని సుస్థిర అభివృద్ధి మార్గాలను జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్నది.

శ్రమనూ యథేచ్ఛగా దోపిడీ చేయవచ్చు. నదుల్ని కలుషితం చేయవచ్చు. కొండల్ని పిండి చేయవచ్చు. అడవుల్ని నరికేయవచ్చు. కాంక్రీట్ అరణ్యాలను నిర్మించవచ్చు. మానవ శ్రమను, మేధను కారుచౌకగా కొనేయవచ్చు. ఫలితంగా ఇబ్బడి ముబ్బడిగా సంపద సృష్టి సాధ్యమవుతుంది. ఈరకంగా అభివృద్ధి సాధిద్దామంటారు మన బాబులు, ప్రపంచవ్యాప్తంగా ఉండే వారి బాబులు కూడా!

ఇది అమానవీయమైన అభివృద్ధి అనే విమర్శలు చాలాకాలంగా ఉన్నాయి. ఇందుకు ప్రత్యామ్నాయంగా చాలా నమూనాలు ముందుకొస్తున్నాయి. సుస్థిర అభివృద్ధి నమూనా ఒకటి. మానవ వికాసానికి అవసరమైన మేరకు సహజ వనరుల్ని హేతుబద్ధంగా వాడుకొని వాటిని భవిష్యత్ తరాల అవసరాలకోసం కూడా మిగిల్చే పద్ధతులను ఈ నమూనా అనుసరిస్తుంది. మానవ శ్రమను, మేధను వనరులుగా కాక పెట్టుబడిగానే గుర్తించాలన్న ఆలోచనలు కూడా ముందుకు వస్తున్నాయి. వీటి సారాంశం ఒక్కటే – ఈ ప్రపంచం అందరిదీ, సమస్త జీవరాశిది. ఈ తరాలకే కాదు భవిష్యత్తు తరాలకు కూడా చెందినది. మానవ జాతి సమష్టిగా సృష్టించుకునే సంపద కూడా అందరికీ చెందినది. సంపద సృష్టి – పంపిణీ హేతుబద్ధంగా ఉండాలి. ఇది ప్రజాహితమైన, పర్యావరణ హితమైన అభివృద్ధి మోడల్.

ఈ రెండో రకమైన అభివృద్ధిలోనే నిజమైన జనక్రాంతి ఇమిడి ఉన్నది. అసలైన సంక్రాంతి దాగి ఉన్నది. ఈ సంక్రాంతికి సంకెళ్లు వేయాలంటుంది బోల్సోనారో – బాబు అభివృద్ధి మోడల్. ఈ సంక్రాంతులు జనజీవితమంతా పరుచుకోవాలంటుంది ప్రత్యామ్నాయ అభివృద్ధి మోడల్. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి మోడల్‌కు చంద్రబాబు, రెండో మోడల్‌కు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వహిస్తున్నారని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరమే లేదు. వారిద్దరి విధాన నిర్ణయాల బేరీజుతోనే ఈ అంచనాకు రావచ్చు.

వేల ఎకరాల్లో విస్తరించిన పచ్చందనాలకు ఉరి బిగించే చంద్రబాబు అభివృద్ధి నమూనాను వైఎస్ జగన్ తిరస్కరించారు. రాజధాని వికేంద్రీకరణకు నడుం కట్టారు. జనసాధికారతలో వికేంద్రీకరణ అనేది తొలి అడుగు. ఆ వికేంద్రీకరణను మరింత విప్లవాత్మకం చేసి పదిహేను వేల మినీ రాజధానులను ఆయన సృష్టించారు. పేద ప్రజల పురోగతికి అత్యవసరమైన నాణ్యమైన విద్య, వైద్యాలను ధనికులతో సమానంగా ఉచితంగా అందుబాటులోకి తెచ్చారు. వ్యవసాయ రంగానికి అవసరమైన ఉపకరణాలు ఇంటి ముంగిటకొచ్చాయి. నడివయసు మహిళలు కూడా ప్రభుత్వ 'చేయూత'తో చిన్నచిన్న వ్యాపారాలు చేయగలుగుతున్నారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు పెద్దపెద్ద అడుగులు వేస్తున్నాయి. ఈ పరిణామాల ప్రభావం సంక్రాంతి పండుగపై కూడా పడింది.

పల్లెపల్లెనా సంక్రాంతి శోభ పరుచుకున్నది. పండుగ షాపింగ్‌లతో పట్టణాలు కళకళలాడుతున్నాయి. బట్టలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల కొనుగోళ్లు కొత్త రికార్డులు నెలకొల్పాయి. పండుగలకు పల్లెటూళ్లకొచ్చే జనం కూడా పాత రికార్డులను బద్దలు కొట్టారు. మూడేళ్లుగా సమృద్ధిగా వర్షాలు కురవడం, ఒక్కటంటే ఒక్కటైనా కరువు మండలం లేకపోవడం పల్లెటూళ్లలో పండుగ కాంతిని ద్విగుణీకృతం చేసింది. ధాన్యానికి గిట్టుబాటు ధర దొరకలేదన్న మాట వినిపించడం లేదు. అమూల్ డెయిరీ ప్రవేశంతో రాష్ట్రంలో మళ్లీ సహకార పాడి వ్యవస్థ జవజీవాలు పుంజుకున్నది.

పొలం నుంచి రైతునూ, సముద్రం నుంచి మత్స్యకారుణ్ణి, అడవి నుంచి గిరిజన బిడ్డను వేరుచేయని సుస్థిర అభివృద్ధి మార్గాలను వైఎస్ జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్నది. పరిశ్రమల పేరిట కార్పొరేట్ పెద్దలకు కట్టబెట్టడానికి ఎక్కడా చారెడు పొలం లాక్కోలేదు. పైగా రైతు భరోసాతోపాటు ఆర్బీకేల ద్వారా బతుకు భరోసాను కూడా రైతులకు కల్పిస్తున్నది. గనుల తవ్వకం పేరిట గిరిజనుల్ని తరిమేయలేదు. గిరిజన రైతులకు అన్నివిధాల అండగా నిలబడి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహిస్తున్నది. గత్యంతరం లేక గంజాయి ఉచ్చులో చిక్కుకున్న వారిలో పరివర్తన తీసుకు వస్తున్నది. మత్స్యకారులు దూర దేశాలకు వలస పోకుండా అనేక చర్యలు తీసుకున్నది. ఆధునికమైన ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నది. ఈ పరిణామాలన్నీ నేటి సంక్రాంతి పండుగ కాంతులీనేందుకు కారణమవు తున్నాయి. కొత్త కాంతితో, కొత్త క్రాంతితో సంక్రాంతి మెరుస్తున్నది.

vardhelli1959@gmail.com

ఆ పాటను ఇక వినలేమా?




కామెంట్

కరణ్ థాపర్

డూన్ స్కూల్‌లో పిల్లలందరూ సమావేశమయ్యే వేళ తరుచుగా పాడే పాట నా బాల్య జీవితంలోనే అత్యంత మధురమైన జ్ఞాపకాల్లో ఒకటిగా నిలిచింది. మాలో కొద్దిమందిమి మాత్రమే ఆ పాటలోని పదాలను అర్థం చేసుకునేవాళ్లం. ఎందుకంటే, ఆ పాట ఉర్దూలో ఉండేది. కానీ దాని వెంటాడే శ్రావ్యత మమ్మల్ని కట్టిపడేసేది. యాభై సంవత్సరాల తర్వాత కూడా ఆ పాటను ఎవరైనా మర్చిపోయి ఉంటారంటే నాకు సందేహమే. ''లబ్ పే ఆతీ హై దువా బన్‌కే తమన్నా మేరీ'' మాకెంతో ఇష్టమైనది. దశాబ్దాల తర్వాత మాత్రమే ఆ పాటను రాసింది సుప్రసిద్ధ కవి ఇక్బాల్ అని నేను తెలుసుకున్నాను. ఆయనే రాసిన ''సారే జహాసె అచ్ఛా హిందూస్తాన్ హమారా'' స్థాయిలో నేను దీన్ని కూడా ఇష్టపడతాను.

గత నెలలో, ఈ పాటను బరేలీ(ఉత్తరప్రదేశ్)లోని ఒక పాఠశాలలో పాడినప్పుడు, విశ్వహిందూ పరిషత్‌కు చెందిన సోంపాల్ సింగ్ రాథోడ్ దానిమీద పోలీసులకు ఫిర్యాదు చేశారు. ''హిందువుల మనోభావాలను గాయపర్చే ఉద్దేశంతో ఉపాధ్యాయులు పాఠశాల పిల్లల చేత ముస్లిం పద్ధతిలో పఠింపజేస్తున్నారు... ఇస్లాం వైపు పిల్లలను ఆకర్షించడానికే ఇలా చేస్తున్నారు... ఉపాధ్యాయులు హిందువుల మనోభావాలను గాయపరుస్తూ విద్యార్థులను మతమార్పిడికి సిద్ధం చేస్తున్నారు'' అని ఆయన ఆరోపించారు. మనోభావాలను గాయపర్చే ఆ పదాలు ఏవంటే... ''మేరే అల్లా బురాయీ సే బచానా ముఝ్‌కో''. దీనికి వెంటనే స్పందించిన విద్యా శాఖ ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసింది.

ఈ సంఘటన నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. నిజానికి అది ఒక వెర్రి మాట. ఇది నన్ను విచారపడేలా, కలవరపడేలా చేసింది. ఇది మన దేశంలో మనం ఎలా మారుతున్నామో చూపుతున్న ఒక విచారకరమైన ప్రతిఫలనమా? లేక నేను యుగాల వెనుకటి మర్చిపోదగిన డైనోసార్‌లా ఉంటున్నానా? నాలో నేను ఈ ప్రశ్నలను వేసుకుంటున్నప్పుడు, డూన్ స్కూల్లో మాకు మరో ఇష్టమైన గీతం అయిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ సుప్రసిద్ధ ప్రార్థనా గీతం గుర్తుకొచ్చింది.



'సారే జహాఁసే అచ్ఛా' రచయిత మహమ్మద్ ఇక్బాల్

''ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మనుషులు తలలెత్తి తిరుగుతారో, ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో, ఎక్కడ సంసారపు గోడల భాగాల కింద ప్రపంచం విడిపోలేదో... ఆ స్వేచ్ఛా స్వర్గానికి, తండ్రీ, నా దేశాన్ని మేల్కొలుపు!'' కానీ మన దేశంలో ఇలాంటిది ఇప్పుడు జరుగుతోందా?

అలా జరగాలని నేను ఆశిస్తున్నాను. కానీ నా భయాలు అతిశయోక్తులని నేను భావించడం లేదు. క్రిస్మస్ పర్వదినానికి కొన్ని రోజుల ముందు న్యూఢిల్లీలో ఒక పాస్టర్ ప్రజలను మతమార్పిడి చేస్తున్నాడన్న ఆరోపణలు వచ్చాయి. నిజానికి, ఆయన అధ్యక్షత వహించిన ఆ సమూహం క్రిస్మస్ గీతాలను పాడింది. నిరసనకారులు ఆ సమావేశం జరుగుతున్న ప్రాంతానికి వెలుపల పోగయ్యి 'జై శ్రీరామ్', 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు ఇవ్వడం ప్రారంభించారని పత్రికలు నివేదించాయి. దీంతో వెంటనే అది హిందూ వర్సెస్ క్రిస్టియన్ ఘర్షణగా మారిపోయింది.

మహాత్మాగాంధీకి ఎంతో ఇష్టమైన 'ఎబైడ్ విత్ మి' కీర్తనను గణతంత్ర దినోత్సవం ముగింపు వేడుకల్లో భాగంగా సైన్యం నిర్వహించే బీటింగ్ రిట్రీట్‌లో వినిపించేవారు. ఎంతో మంది ఇష్టంగా ఎదురుచూసే దీన్ని ఏడు దశాబ్దాలపాటు వినిపిస్తూ వచ్చారు. అనేకమంది ప్రజలు ఈ కీర్తనను వింటూ ప్రత్యేకించి ముందుకు సాగేవారు. ఎందుకంటే వెంటాడే ఈ రాగం నార్త్ బ్లాక్ నుండి గంటల గణగణ శబ్దంతో ప్రతిధ్వనించేది. కానీ గత సంవత్సరం ఈ సుప్రసిద్ధమైన బీట్‌ను తొలగించారు. దశాబ్దాలుగా సైనిక సంప్రదాయంగా కొనసాగుతూ వచ్చిన దీని స్థానంలో 'యే మేరే వతన్ కే లోగో' పాటను చేర్చారు. ఇది వలస సామ్రాజ్య వారసత్వం నుంచి ''విముక్తి పొందుతున్న నవ భారతం'' అంటూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సీనియర్ సలహాదారు కంచన్ గుప్తా 'బీబీసీ'కి వెల్లడించారు. ''బ్రిటిష్ వారు ప్రారంభించిన ట్యూన్‌లను మన మిలిటరీ బ్యాండులు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఆలపించడంలో ఏ అర్థమూ లేదు'' అని ఆయన పేర్కొన్నారు. 'ఎబైడ్ విత్ మి' పాటను తీసివేయడం అనేది భారత్‌ను నిర్వలసీకరించే కొనసాగింపు ప్రక్రియలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

నిజమే కావచ్చు. కానీ మహాత్మా గాంధీ దీనిగురించి ఏం అనుకునేవారు? ఈరోజు నుంచి 11 రోజులపాటు నేను ఎదురుచూస్తుంటాను... అధికారుల మనస్సు మారుతుందని కోరుకుంటూ, వేడుకుంటూ ఈ సంవత్సరం బీటింగ్ రిట్రీట్‌ను నేను తిలకిస్తాను. అయితే నా అభిప్రాయం తప్పవుతుందని నా నిశ్చితాభిప్రాయం.

మార్పు అనివార్యమనీ, ప్రపంచం పరిణమించడం తప్పనిసరనీ నాకు తెలుసు. కానీ, మనం నిలబెట్టుకోవలసిన సంప్రదాయాలు అంటూ ఏమీ లేవా? 'ఎబైడ్ విత్ మి' అనేది వలసవాద నమూనా అయితే, బీటింగ్ రిట్రీట్ మాటేమిటి? సమాధానం లేదు. అయితే దానికి కూడా ప్రమాదం పొంచి ఉందా? దీపావళికి ఆరతి, పటాసులు; ఈద్‌కు సేమియాతో చేసే ఖీర్ ఎలాగో క్రిస్మస్‌కు ప్రార్థనా గీతాలు అలాగా! కానీ మనం ఏం పాడాలో, ఏవి అట్టిపెట్టుకోవాలో, ఏవి వదిలేయాలో ఇప్పుడు మతమే నిర్ణయిస్తుందా? ప్రశ్నకు సమాధానం తెలీనప్పుడు మా నానమ్మ తరచుగా 'రబ్ జానే' అని చెప్పేది. దేవుడి కోసం వాడే ఆ ఉర్దూ పదం ఈరోజు ముస్లింలకు ప్రతీకగా గుర్తించబడుతోంది. కాబట్టి అది హిందువులకు నిషిద్ధమైపోయిందా? ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం. అయితే చాలా కొద్ది మంది ప్రజలు మాత్రమే దానిగురించి మాట్లాడటం నేను వింటున్నాను.

నా భయాలు తప్పు అని నేను కేవలం ఆశించగలను. 2023 సంవత్సరం ఇంకా దాదాపుగా 350 రోజులు సాగుతుంది. నేను ప్రేమిస్తున్న, గుర్తుపెట్టుకుంటున్న భారత దేశం మరింతగా మతి పోగొట్టుకుంటుందా? ఇప్పటినుంచి 12 నెలలు భారంగా సాగుతాయా? లేదా కొత్త ఉషోదయాల వైపు మనం సాగిపోతున్నప్పుడు మన గతంలోని ఉత్తమమైన అంశాలను అదరించి, అక్కున చేర్చుకుంటామా?

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు

అనారోగ్య అగ్రరాజ్యం

అమెరికా అనగానే మనలో చాలామంది పులకించి పోతారు. అది అకారణమైనా సకారణమైనా అగ్ర రాజ్యాన్ని బలంగా నమ్ముతారు. అందుకు కొన్ని సత్యాలు, కొన్ని అర్ధసత్యాలు, మరిన్ని అసత్యాలు కారణం కావచ్చు. అలాంటి దేశాన్ని 'అనారోగ్య దేశం' అనటం నమ్మశక్యం కాదు. అంతగా దాని ప్రతిష్ఠ నెలకొని ఉంది. అయితే అక్కడ కొన్ని అంశాల్లో ప్రగతి తక్కువేమీ కాదు. వాటిలో జీవన ప్రమాణాలు పెరగడం, ఎక్కువ మందికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం, పొగత్రాగడం తగ్గటం, వివాహపూర్వ గర్భిణీలు తగ్గడం, జాతుల మధ్య వివక్ష అంతరాలు తగ్గడం లాంటివి ముఖ్యమైనవి.

వీటిని పరిశీలించినప్పుడు సాధారణంగా ఆశావహ అంచనాతో అమెరికా అన్ని విధాలా ఆరోగ్యకరమైన దిశగా పయనిస్తోంది అనుకుంటాము. కానీ గత రెండు దశాబ్దాల పరిణామాలను నిశితంగా గమనిస్తే వీటిలో వాస్తవం ఉన్నట్లు కనిపించదు. కోవిడ్–19 నేపథ్యంలో బయటపడిన అమెరికా డొల్లతనం, ఇటీవలి 'వాల్‌స్ట్రీట్ జర్నల్'లోని గణాంక వివరాలు ఇందుకు తార్కాణం.

అమెరికాలో శిశుమరణాలు ఆందోళనకరంగానే ఉన్నాయి. 2019లో కోవిడ్–19 ముందు ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో– ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఓఈసీడీ) దేశాల్లో అమెరికా స్థానం చాలా దేశాల కన్నా ఈ విషయంలో అథమ స్థితిలో ఉంది. అమెరికన్ల జీవన ప్రమాణం జర్మనీ కన్నా 2.5 ఏళ్లు, కెనడా కన్నా 3.2 ఏళ్లు, ఫ్రాన్స్ కన్నా



నాలుగు సంవత్సరాలు తక్కువగా ఉంది. యూరోపియన్ యూనియన్, ఆసియాకు చెందిన ఓఈసీడీ దేశాల్లోకన్నా తక్కువగా... 33వ స్థానంలో ఉంది. కోవిడ్ మృత్యుహేల అమెరికాలోని పరిస్థితులను మరింత దిగజార్చింది. కోవిడ్ మరణాలు అన్ని సంపన్న దేశాల్లో కన్నా అక్కడ ఎక్కువగా నమోదయ్యాయి. అమెరికాలో ప్రతి లక్ష మందికి 332 మరణాలు సంభవించగా ఫ్రాన్స్‌లో ఇవి 240, జర్మనీలో 194, కెనడాలో 128. అలాగే అమెరికాలో జీవన ప్రమాణం 2021లో 76.4కి పడిపోయింది. ఇది 1996 తర్వాత అతి తక్కువ. దీనితో అక్కడ ఓ పాతిక సంవత్సరాల ప్రగతి తుడిచిపెట్టుకు పోయినట్లయింది. ఇదే సమయంలో అక్కడ మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుదల మరో రకపు ప్రతికూలత సూచిస్తోంది.

అక్కడి పౌర సమాజంలో అధిక సంఖ్యాకులలో గల ఊబకాయం అనేక రకాల రుగ్మతలకు కారణంగా పరిగణిస్తున్నారు. జీవన ప్రమాణాలు ఉండవలసిన స్థాయిలో ఉండకపోవడానికి ఇదొక కారణంగా పేర్కొంటున్నారు. 2000 నుండి 2020 సంవత్సరం వరకూ ఊబకాయులు 30.5 శాతం నుండి 41.9 శాతానికి పెరిగారు. ఊబకాయం అనేక వ్యాధులకు కారకం. వాటిలో ముఖ్యమైనది చక్కెర వ్యాధి.


మొత్తంగా అమెరికాలోని ఈ పరిస్థితులను గమనించినప్పుడు... అక్కడి గొప్పదైన సంపద, వైద్య సాంకేతికత, అత్యంత ఎక్కువ ఆరోగ్య సంరక్షణ తలసరి వ్యయం, ప్రజారోగ్య వ్యవస్థ వంటి సమస్తం సంక్షోభంలో ఉండి అత్యంత పేలవంగా పనితీరు కనపరుస్తూ ఉన్నట్లు స్పష్టమౌతుంది. మెరిసేదంతా బంగారం కాదనే నానుడిని అమెరికా ప్రస్తుత పరిస్థితి నిరూపిస్తోంది.

– బి. లలితానంద ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్

సంక్రాంతి లక్ష్మి

లక్ష్మి అంటే లక్ష్మీదేవి అని మాత్రమే కాదు. శోభ, సౌభాగ్యం, సమృద్ధీ, సౌందర్యం, సిరి, సంపద, కళా, కాంతీ – వీటన్నిటినీ లక్ష్మి అనే పదం సూచిస్తుంది. ఇవన్నీ లక్ష్మీదేవి అంశలే, ఆమె ప్రసాదాలే. మకర సంక్రాంతి నాడు సంక్రాంతి లక్ష్మి ఈ అంశలన్నీ ప్రదర్శిస్తూ మనకు దశావతారాలతో దర్శనమిస్తుంది.

సంక్రాంతి నెలలో ప్రకృతి సౌందర్యం సాటిలేనిది. అందుకే పుష్యమాస శోభను అభివర్ణిస్తూ పింగళి–కాటూరి కవులు దానిని 'పరమ కళ్యాణి, మాతల్లి, పౌష్యలక్ష్మి'గా భావించారు. 'పౌష్యలక్ష్మి'ని



జ్యోతిర్మయం

సంక్రాంతి లక్ష్మి ప్రథమావతారంగా పరిగణించవచ్చు. సేమంతీ స్యందనం (చేమంతుల రథం) మీద వెడలి వచ్చే సంక్రాంతి నాటి 'ప్రాభాత లక్ష్మి'ని కృష్ణశాస్త్రి కీర్తించారు. అది ఆమె రెండవ అవతారం.

పొలాలనన్నీ హలాల దున్నే కర్షకుల శ్రమ సంక్రాంతి నాటికి 'ధాన్యలక్ష్మి' రూపంగా మారి గాదెలనూ, గోదాములనూ నింపటమే కాక, హాలికుల హృదయాలను కూడా ఆత్మస్థైర్యంతో, హాయితో నింపుతుంది. 'ధనలక్ష్మి', ధాన్యలక్ష్మికి కవల. ఇది ఉంటే, అది ఉన్నట్టే!

ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి పుష్కలంగా ఉన్న సంక్రాంతి రోజులలో, 'ఉత్సాహ లక్ష్మి' కూడా సమాజాన్ని ఆవహించి పరిపరి విధాల ఉరకలు వేస్తూ, వేయిస్తూ సాక్షాత్కరిస్తుంది. రంగులూ, రంగవల్లులూ, బంతులూ, చేమంతులతో, కొత్తదనాలతో, కళకళలతో, కిలకిలలతో అలరారే గృహ శోభ, సంక్రాంతి లక్ష్మి ప్రదర్శించే 'గృహలక్ష్మి' అవతారం.

క్షీర సమృద్ధీ, శాక బాహుళ్యం ఉండే కాలం కనక, భాగ్యశాలుల భోజనాలలో పాయసాలుగా, పప్పు ధప్పళాలుగా, రసాలూరే అతిరసాలు(అరిసెలు)గా, కొత్త బెల్లపు అప్పచ్చులుగా, నవనవలాడే కాయగూరలతో చేసిన చవులూరే వంటకాలుగా, 'అన్నలక్ష్మి' విలాసం విస్తళ్ళల్లోనే విస్తరించి అగుపిస్తుంది.

హరిదాసుల పాటలూ, గంగిరెద్దుల ఆటలూ, బుడబుక్కల మాటలు ఇత్యాదుల నుంచి, సవాళ్లా సందడుల సరికొత్త చలనచిత్రాలదాకా, అన్ని కళలూ అక్కున చేర్చుకొనే కళాలక్ష్మి సమగ్ర స్వరూపాన్ని సంక్రాంతి లక్ష్మి ఆవిష్కృతం చేస్తుంది. దాన ధర్మాలలో, దైవ పితృతర్పణాలలో ఆసక్తి ఉంచే ఆస్తికుల గృహాలలో 'శ్రద్ధాలక్ష్మి' లాస్యం అడుగడుగునా కనిపిస్తుంది. ఇన్ని శోభలు వెల్లివిరిసే సంక్రాంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

– ఎం. మారుతి శాస్త్రి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక



ప్రారంభోత్సవం

వందే భారత్

ఎక్స్‌ప్రెస్

సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

నరేంద్ర మోది

ప్రధాన మంత్రి

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

తేది : 15 జనవరి, 2023

సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే - సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగజన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతట అవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- 360⁰ రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్		↓ స్టేషన్లు ↑	20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్	
బయలుదేరుట	చేరుట		బయలుదేరుట	చేరుట
05:45	----	విశాఖపట్నం	----	23:30
07:55	07:57	రాజమండ్రి	20:58	21:00
10:00	10:05	విజయవాడ	19:00	19:05
11:00	11:01	ఖమ్మం	17:45	17:46
12:05	12:06	వరంగల్	16:35	16:36
----	14:15	సికింద్రాబాద్	15:00	----

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

వీరి సమక్షంలో

డా॥ తమిళిసై సౌందరరాజన్
గవర్నర్, తెలంగాణ

కె. చంద్రశేఖర్ రావు
ముఖ్యమంత్రి, తెలంగాణ

అశ్వినీ వైష్ణవ్
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

జి. కిషన్ రెడ్డి
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

భారతీయ రైల్వేలు
www.indianrailways.gov.in

ప్రజలకు ప్రధాని మోదీ పండుగ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ: భోగి, ఉత్తరాయణ పర్వదినాలను పురస్కరించుకుని ప్రధాని మోదీ శనివారం దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రజలకు ఉత్తరాయణ, భోగి శుభాకాంక్షలు. ఈ పండుగ రోజులు అందరికీ సంతోషాన్ని, శుభాలను కలుగజేయాలని, జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ప్రార్థిస్తున్నాను' అని ఆయన ట్వీట్లు చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో భోగి పండుగను, ఉత్తరాయణం సందర్భంగా గుజరాత్ తదితర ప్రాంతాల్లో గాలిపటాలు ఎగురవేస్తారు.

సుదూర తారలు



వాషింగ్టన్: మన పాలపుంతలో అత్యంత సుదూరంలో ఉన్న నక్షత్రాల సమూహాన్ని తాజాగా గుర్తించారు. ఆర్ఆర్ లైర్‌గా పిలుస్తున్న ఈ తారలు పాలపుంత చివరి అంచుల్లో, మనకు అతి సమీపంలో ఉన్న నక్షత్ర మండలమైన ఆండ్రోమెడాకు ఏకంగా సగం దూరంలో ఉండటం విశేషం! ఇప్పటిదాకా కనీసం ఇలాంటి 200 నక్షత్రాలను గుర్తించారు. వీటిల్లో అత్యంత దూరాన ఉన్న నక్షత్రమైతే భూమి నుంచి ఏకంగా 10 లక్షల కాంతి సంవత్సరాల దూరంలో ఉంది! ఆండ్రోమెడా నక్షత్ర మండలం భూమి నుంచి 25 లక్షల కాంతి సంవత్సరాల దూరంలో ఉందన్న సంగతి తెలిసిందే. మిగతా విశ్వంలో మాదిరిగా పాలపుంత చివరి అంచుల్లో అత్యధిక భాగం డార్క్ మ్యాటర్‌తోనే నిండి ఉంటుంది. విశ్వపు మౌలిక నిర్మాణానికి ఆధారం ఇదేనని భావిస్తారు. దీని గురుత్వాకర్షణ శక్తి కారణంగానే అంతరిక్షంలోని దృగ్గోచర ద్రవ్యరాశి ఒక్కచోటికి చేరి తారలు, తారా మండలాలు పుట్టుకొస్తాయన్నది శాస్త్రవేత్తల సిద్ధాంతం. ఈ పరిశోధన వల్ల పాలపుంత ఆవలి హద్దుల్లో ఏముందనే దానిపై కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయని దీనిలో భాగం పంచుకున్న యూసీ శాంతాక్రుజ్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ప్రొఫెసర్ రాజగుహ ఠాకూర్త చెబుతున్నారు.

మరో భూమి



వాషింగ్టన్: దాదాపుగా భూమి మాదిరిగానే ఉన్న ఒక గ్రహాన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తాజాగా గుర్తించింది. పైగా అది సరిగ్గా భూమి పరిమాణంలోనే ఉందట. మనకు కేవలం 41 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ గ్రహాన్ని ఎల్‌హెచ్ఎస్475గా పిలుస్తున్నారు. ఇలా మన సౌరవ్యవస్థకు ఆవల ఓ గ్రహాన్ని ఇంతటి స్పష్టతతో, కచ్చితత్వంతో గుర్తించడం ఇదే తొలిసారంటూ నాసా సైంటిస్టులు సంబరపడుతున్నారు! పైగా అది కూడా భూమి మాదిరిగానే రాళ్లు, పర్వతాలమయంగా ఉండటం మరింత ఉత్సాహాన్నిచ్చే అంశమని వారు చెబుతున్నారు. ఈ సోదర గ్రహంపై వాతావరణం ఉందో, లేదో, ఉంటే ఎలా ఉందో తేల్చే పనిలో పడ్డారు. అన్నట్టూ, ఇది తన సూర్యుని చుట్టూ కేవలం రెండు రోజులకు ఒక రౌండ్ చొప్పున వేసేస్తోందట! పైగా దానికి అతి సమీపంలో ఉందట. "కాకపోతే సదరు నక్షత్రపు ఉష్ణోగ్రత సూర్యునితో పోలిస్తే సగమే. కాబట్టి ఎల్‌హెచ్ఎస్475పై వాతావరణం ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలేం" అని నాసా అంటోంది.

క్లుప్తంగా...

లక్షద్వీప్ ఎంపీపై వేటు

న్యూఢిల్లీ/తిరువనంతపురం: హత్యాయత్నం నేరంలో ఇటీవల దోషిగా తేలిన లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌ను అనర్హుడిగా ప్రకటిస్తూ శుక్రవారం లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కవరట్టిలోని సెషన్స్ కోర్టు ఆయన్ను దోషిగా ప్రకటించిన జనవరి 11వ తేదీ నుంచి ఆయన లోక్‌సభ సభ్యత్వ అనర్హత అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని ఆర్టికల్ 102(1)(ఇ) ప్రకారం ఈ మేరకు ప్రకటిస్తున్నట్లు వివరించింది. హత్యాయత్నం నేరం రుజువు కావడంతో లక్షద్వీప్‌లోని కోర్టు ఫైజల్ సహా నలుగురికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే.

చైనాలో 35 రోజుల్లో... 60 వేల కరోనా మరణాలు

బీజింగ్: చైనాలో కోవిడ్–19 కల్లోలం కొనసాగుతూనే ఉంది. గత 35 రోజుల వ్యవధిలో దేశవ్యాప్తంగా 59,938 మంది కరోనా వల్ల మరణించారని నేషనల్ హెల్త్ కమిషన్ శనివారం తెలియజేసింది. గత ఏడాది డిసెంబర్ 8 నుంచి ఈ ఏడాది జనవరి 12 దాకా ఈ మరణాలు సంభవించాయని పేర్కొంది.

ఇరాన్‌లో మాజీ అధికారికి ఉరి

దుబాయ్: బ్రిటన్ రహస్య నిఘా సంస్థ 'ఎం16'కు సమాచారం చేర వేస్తున్నాడనే అనుమానంతో రక్షణ శాఖ మాజీ అధికారి అలీ రెజా అక్బారీని ఉరి తీసినట్లు ఇరాన్ ప్రభుత్వం తెలిపింది. బ్రిటన్–ఇరాన్ ద్వంద్వ పౌరసత్వం ఉన్న అక్బారీ ఇరాన్ రక్షణ శాఖలో కీలకంగా ఉన్న అలీ షంఖానీకి సన్నిహితుడిగా పేరుంది. ఇరాన్ ప్రభుత్వం అక్బారీని 2019లోనే అదుపులోకి తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. గతంలోనే అక్బారీకి మరణ శిక్ష విధించి, తాజాగా ఆ విషయం బయటపెట్టి ఉంటుందని భావిస్తున్నారు. దేశంలో అంతర్గతంగా ఆధిపత్య పోరు జరుగుతున్నట్లు అర్థమవుతోందని పరిశీలకులు అంటున్నారు. తాము వద్దంటున్న అక్బారీకి ఇరాన్ ప్రభుత్వం మరణ శిక్ష విధించడంపై బ్రిటన్, అమెరికా మండిపడుతున్నాయి.

స్నేహితుడి ఎదుటే విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

కాంచీపురం: కళాశాల విద్యార్థినిని బెదిరించి ఆమె స్నేహితుడి ఎదుటే ఐదుగురు దుండగులు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఈ ఘటన తమిళనాడులోని కాంచీపురం సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. బెంగళూరు–పుదుచ్చేరి రహదారి పక్కనున్న ప్రైవేట్ స్కూల్ ఆవరణలో బాధితురాలు తన స్నేహితుడితో మాట్లాడుతోంది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఐదుగురు వ్యక్తులు వారిని ముట్టడించారు. చంపుతామని బెదిరిస్తూ స్నేహితుడు చూస్తుండగానే ఆ విద్యార్థినిపై అత్యాచారానికి తెగబడ్డారు. వారి నుంచి ఎలాగోలా తప్పించుకుని బాధితురాలు, ఆమె స్నేహితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బోల్సోనారోపై విచారణకు బ్రెజిల్ సుప్రీంకోర్టు ఓకే

రియోడీజనీరో: జనవరి 8వ తేదీన బ్రెజిల్ రాజధానిలో జరిగిన విధ్వంసానికి కారకులను గుర్తించేందుకు మాజీ అధ్యక్షుడు బోల్సోనారో తదితరులపై విచారణకు ఆ దేశ సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. అల్లర్లు జరిగిన రెండు రోజుల తర్వాత బోల్సోనారో ఫేస్‌బుక్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. 'దేశ సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం కారణంగానే లులా డిసిల్వా అధ్యక్షుడయ్యారే తప్ప, ప్రజల ఓట్లతో కాదు' అంటూ అందులో వ్యాఖ్యానించారు. దీనిని బట్టి బోల్సోనారో కొట్లాటలను ప్రేరేపించినట్లుగా ఉందని దేశ ప్రాసిక్యూటర్ జనరల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చేసిన వినతిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మోరెస్ విచారణకు అనుమతి మంజూరు చేశారు. కాగా, ఆ వీడియోను అనంతరం బోల్సోనారో తొలగించారు.

అతనివన్నీ కట్టు కథలు

'ఎయిర్ ఇండియా' బాధితురాలి అసహనం

న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా విమానంలో మూత్ర విసర్జన ఘటనలో నిందితుడు శంకర్ మిశ్రా యూటర్న్ తీసుకోవడంపై బాధితురాలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బహుశా ఆమే మూత్రం పోసి ఉంటారని మిశ్రా కోర్టులో చేసిన వాదనల్ని ఖండించారు. అతను చెబుతున్నవన్నీ అబద్ధాలని, తనను అవమానపరచడానికే అలాంటి వాదన చేశాడని అన్నారు. "నిందితుడు చెబుతున్నవన్నీ కట్టు కథలు. అతని బెయిల్ దరఖాస్తులో చేసిన వాదనలకి, కోర్టులో చెప్పిన వాటికి పొంతనలేదు. హఠాత్తుగా యూటర్న్ తీసుకున్నాడు" అని బాధితురాలు తరఫున కేసుని వాదిస్తున్న లాయర్ అంకూర్ మహీంద్రో ఒక ప్రకటనలో తెలిపారు.

జోషిమఠ్ బాటలో...

ఉత్తరాఖండ్‌లో కుంగుతున్న ఊళ్లు
- బీటలు వారుతున్న ఇళ్లు
- ఏడాదికి 6.5 సెం.మీ కుంగిపోతున్న పట్టణాలు



జోషిమఠ్‌లో హోటల్‌ను కూల్చివేస్తున్న అధికారులు (ఇన్‌సెట్లో) బీటలువారిన ఓ ఇల్లు

ప్రకృతిలో సహజసిద్ధంగా వచ్చే మార్పులు కొన్ని, మానవ తప్పిదాలు మరిన్ని మొత్తంగా ఉత్తరాఖండ్‌నే ముంచే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భూగర్భ పొరల్లో జరుగుతున్న మార్పులు, కొండల్ని తొలచి కట్టే అభివృద్ధి ప్రాజెక్టులు హిమాలయాల్లో కొన్ని పట్టణాలకు పెను ముప్పుగా మారుతున్నాయి. జోషిమఠ్ తరహాలో మరిన్ని పట్టణాలు కుంగిపోయే ప్రమాదం ఉందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. కొండల్లో రాళ్లు, మట్టి వదులుగా మారి ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తోందన్న భయంతో స్థానికులు క్షణమొక యుగంగా గడుపుతున్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ జులై 2020 నుంచి మార్చి 2022 మధ్య చేసిన అధ్యయనంలో జోషిమఠ్ చుట్టుపక్కల ప్రాంతాలు ఏడాదికి 6.5 సెంటీమీటర్లు కుంగిపోతున్నట్టుగా గుర్తించారు. ఒకప్పుడు ఇళ్లకు చిన్న పాటి చీలికలు కనిపించేవి. ఇప్పుడు భారీగా పగుళ్లు మాదిరిగా ఏర్పడుతూ ఉండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. – సాక్షి, నేషనల్ డెస్క్

తెహ్రీ: ఈ ప్రాంతంలోని కొన్ని ఇళ్లలో పగుళ్లు కనిపిస్తున్నాయి. భారత్‌లో అత్యంత ఎత్తైన తెహ్రీ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు సమీపంలో పట్టణం ఉండడంతో ఆ ప్రాంతంలో మట్టి వదులుగా మారుతోంది. పర్యాటకుల్ని ఎంతగానో ఆకర్షించే తెహ్రీ కూడా కుంగిపోయే పట్టణాల జాబితాలోకి చేరడం ఆందోళన కలిగిస్తోంది.

కర్ణప్రయాగ్: చమోలి పట్టణానికి ఆగ్నేయంగా 82 కి.మీ. దూరంలో ఉన్న కర్ణప్రయాగ్‌లో 50కి పైగా ఇళ్లలో పగుళ్లు వచ్చాయి. దీంతో ఇళ్లు ఖాళీ చేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లి పోయారు. చార్‌ధామ్ ప్రాజెక్టు మొదలైన తర్వాత కొండల్ని అశాస్త్రీయ పద్ధతుల్లో తొలిచేయడంతో తాము ప్రమాదంలోకి వెళ్లిపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరకాశీ: ఈ ప్రాంతంలోని మస్తాది, భట్వాడీ గ్రామాలు కూడా కుంగిపోతున్నాయి. గ్రామాలు నెమ్మదిగా కుంగిపోవడం తెలుస్తోందని, ఇళ్లలో పగుళ్లు మొదలయ్యాయని స్థానికులు చెబుతున్నారు. జోషిమఠ్ మాదిరిగానే భట్వాడి గ్రామం కూడా గంగోత్రి నేషనల్ హైవే ప్రాజెక్టుకి పైన ఉంది. 2010లోనే ఇళ్లకు పగుళ్లు మొదలై ఏడాదికేడాది పెరుగుతున్నాయి.

నైనిటాల్: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నైనిటాల్‌కు కూడా కుంగుపోయే ముప్పు పొంచి ఉంది. పర్యాటకుల రాకపోకలు ఎక్కువగా ఉండడం, నిర్మాణ పనులు అత్యధికంగా జరుగుతూ ఉండడం వల్ల త్వరలోనే నైనిటాల్ భవిష్యత్‌లో మునిగిపోయే అవకాశాలున్నాయని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయి. నైనిటాల్‌లో ఎక్కడపడితే అక్కడ కొండల్ని తొలిచిన శిథిలాలు గుట్టలు పోసి కనిపిస్తాయి.

పితోరాగఢ్: కుమాన్ ప్రాంతంలో ఉన్న పితోరాగఢ్‌లో కూడా మట్టి, రాళ్లు బాగా వదులుగా మారిపోతున్నాయి. గర్బాంగ్, తల్లా ధుమార్, ఉమ్లి–భండారి గ్రామాల్లో ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న పంచేశ్వర్ డ్యామ్‌తో గ్రామాలన్నీ ధ్వంసమైపోతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

మనా: చైనా సరిహద్దుల్లో ఉన్న భారతీయ గ్రామాల్లో ఇదే చివరిది. గల్వాన్ లోయలో ఘర్షణల తర్వాత ఈ పట్టణంలో కీలక సైనిక స్థావరాలను ఏర్పాటు చేశారు. సైనికపరంగా ఇది మనకెంతో వ్యూహాత్మక ప్రాంతం. చార్‌ధామ్ ప్రాంతాలను కలిపే ప్రాజెక్టులో భాగంగా మనా మీద నుంచి జాతీయ రహదారి వెళుతోంది. ఈ రహదారి నిర్మాణంతో వాతావరణంలో చిన్నపాటి మార్పు వచ్చినా చెట్లు కూలిపోతున్నాయి. వన్యప్రాణులు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో కొండచరియల ముప్పు పొంచి ఉంది.

పౌరి: పౌరిలో చాలా ఇళ్లు బీటలు వారి దీనావస్థకు చేరుకుంటున్నాయి. రిషికేశ్–కర్ణప్రయాగ్ రైల్వే ప్రాజెక్టు కోసం సొరంగం ఏర్పరచడానికి కొండల్ని పేలుస్తూ ఉండడంతో ఆ ఒత్తిడికి ఇళ్లలో పగుళ్లు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జోషి మఠ్ పరిస్థితి కళ్లెదురుగా ఉన్నప్పటికీ ప్రతీరోజూ రైల్వే ప్రాజెక్టు కోసం కొండల్ని పిండి చేసే కార్యక్రమాన్ని కేంద్రం ఆపలేదు.

జోడో యాత్రలో విషాదం

గుండెపోటుతో కాంగ్రెస్ ఎంపీ సంతోఖ్ సింగ్ చౌదరి మృతి



చండీగఢ్/న్యూఢిల్లీ: భారత్ జోడో యాత్రలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. యాత్రలో నడుస్తూ కాంగ్రెస్ ఎంపీ సంతోఖ్ సింగ్ చౌదరి(76) గుండెపోటుకు గురై మృతి చెందారు. దీంతో పార్టీ పెద్దలు యాత్రకు 24 గంటల పాటు విరామం ప్రకటించారు. సంతోఖ్ సింగ్ హఠాన్మరణం పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కష్టపడి పనిచేసే సంతోఖ్ సింగ్ తమ పార్టీకి బలమైన మూలస్తంభంగా నిలిచారని కొనియాడారు. సంతోఖ్ సింగ్ పంజాబ్‌లోని జలంధర్ నుంచి రెండు సార్లు ఎంపీగా విజయం సాధించారు. శనివారం ఉదయం ఫిల్లౌర్ నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీతోపాటు ఉత్సాహంగా నడిచారు. యాత్రలో కాసేపటికి సంతోఖ్ సింగ్ హఠాత్తుగా గుండెపోటుకు గురయ్యారని, వెంటనే అంబులెన్స్‌లో ఫగ్వారాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లామని, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తేల్చారని కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్‌సింగ్ బాజ్వా చెప్పారు. మృతదేహాన్ని జలంధర్‌లోని ఆయన స్వగృహానికి తరలించామని తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. సంతోఖ్‌సింగ్ పట్ల గౌరవ సూచకంగా జోడో యాత్రను నిలిపివేశామని, ఆదివారం మధ్యాహ్నం జలంధర్‌లోని ఖల్సా కాలేజీ గ్రౌండ్ నుంచి పునఃప్రారంభం అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ట్విట్టర్‌లో తెలియజేశారు. సంతోఖ్ సింగ్ మరణ వార్త తనకు బాధ కలిగించిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ పేర్కొన్నారు. ఆయన లేకపోవడం తమ పార్టీకి తీరని లోటు అని వెల్లడించారు. ఈ మేరకు సంతోఖ్ సింగ్ భార్యకు సోనియా లేఖ రాశారు. ప్రజాసేవ కోసం జీవితాన్ని అంకితం చేసిన మంచి నాయకుడు సంతోఖ్ సింగ్ అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. అలాగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తదితర ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

ప్రధాని మోదీ సంతాపం

కాంగ్రెస్ ఎంపీ సంతోఖ్ సింగ్ చౌదరి మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్‌లో సంతాపం తెలిపారు. పంజాబ్ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప నాయకుడిగా సంతోఖ్ సింగ్ ఎప్పటికీ గుర్తుండిపోతారని కొనియాడారు.

నడకతో గుండె పదిలం..!



వాషింగ్టన్ : ప్రతిరోజూ ఉదయం లేవగానే కాస్త అటూ ఇటూ నడిస్తే మీ గుండెకు వచ్చే ముప్పు తగ్గుతుందని మరోసారి తాజా అధ్యయనంలో వెల్లడైంది. రోజుకి 6 వేల నుంచి 9 వేల అడుగులు వేసే వారిలో గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం సగానికి సగం తగ్గిపోతోందని ఆ అధ్యయనం తెలిపింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌కు చెందిన జర్నల్ సర్క్యులేషన్ తాజా అధ్యయనం వివరాలను ప్రచురించింది..ఆ అధ్యయనం ప్రకారం రోజుకి 9 వేల అడుగులు నడిచే వారిలో గుండె వ్యాధులు వచ్చే ముప్పు 40–50 శాతం తగ్గిపోతుంది. మధ్య వయస్కులు రోజుకి 6 వేల నుంచి 9 వేల అడుగులు నడిస్తే గుండె సంబంధిత వ్యాధులు సోకే అవకాశం 50% తగ్గిపోతుంది. ఇక 60 ఏళ్ల వయసు పైబడిన వారు ఎంత ఎక్కువ నడిస్తే వారి గుండెకు అంత మంచిది. యుక్త వయసులో ఉన్న వారి గుండె ఆరోగ్యానికి, వారి నడకకు ఎలాంటి సంబంధమూ లేదు. నడకకి, గుండె ఆరోగ్యానికి మధ్య ఉన్న లింకుపై ఇప్పటివరకు జరిగిన ఎనిమిది అధ్యయనాల ఫలితాల్ని క్రోడీకరించి తాజా అధ్యయనాన్ని రూపొందించారు. 18 ఏళ్లకు పైబడిన వయసున్న వారు 20,152 మంది ఇందులో పాల్గొన్నారు. ఆరేళ్లపాటు వారి స్మార్ట్ వాచ్‌లు, ఫోన్లల్లో రికార్డయిన వివరాల ద్వారా తాజా అధ్యయనాన్ని రూపొందించారు.

సిసోడియా కార్యాలయంలో సీబీఐ సోదాలు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) విచారణను వేగవంతం చేసింది. ఈ కేసుకు సంబంధించిన కొన్ని రికార్డుల కోసం నిందితుడు, ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా కార్యాలయంలో శనివారం సోదాలు నిర్వహించినట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు. ఢిల్లీ సెక్రటేరియట్‌లోని సిసోడియా కార్యాలయంలో సోదాలు జరిగాయని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. తన ఆఫీసులో గతంలో జరిపిన సోదాల్లో, ఇప్పుడు నిర్వహించిన సోదాల్లో సీబీఐ ఏమీ దొరకలేదని మనీశ్ సిసోడియా పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని పునరుద్ఘాటించారు. ఢిల్లీలో పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు నిజాయతీగా పని చేస్తున్నానని తెలియజేశారు. లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీశ్ సిసోడియా సీబీఐ విచారణకు లెఫ్టినెంట్ జనరల్ వీకే సక్సేనా గత ఏడాది సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. సిసోడియా సహా పలువురిపై సీబీఐ కేసు నమోదు చేసింది. గత ఏడాది నవంబర్ 25న కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం ఏడుగురి పేర్లు చార్జిషీట్‌లో ఉన్నాయి.

శబరిమలలో మకరజ్యోతి దర్శనం



శబరిమల: మకరవిలక్కు పర్వదినం రోజు శనివారం శబరిమల భక్తజన సంద్రంగా మారిపోయింది. నలుపురంగు దుస్తులు, ఇరుముడి కట్టుతో వేలాదిగా తరలివచ్చిన భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. పూజారులు స్వామికి హారతి ఇచ్చారు. పందల రాజప్రాసాదం నుంచి పవిత్ర ఆభరణాలను అంతకుముందు ఊరేగింపుగా తీసుకువచ్చారు. హారతి అనంతరం కొండశిఖరాల మీదుగా మకరజ్యోతి దర్శనమిచ్చింది. ఈ సమయంలో స్వామియే శరణం అయ్యప్ప...అనే భక్తజన ఘోషతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయాయి. ఆలయాన్ని ఈ నెల 20వ తేదీన మూసివేయనున్నారు.

గడ్కరీకి బెదిరింపులు



నాగ్‌పూర్: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బెదిరింపు కాల్స్ రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నాగ్‌పూర్‌లోని నివాసం, కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. శనివారం ఉదయం 11.25–12.30 గంటల మధ్య నాగ్‌పూర్‌లోని ఖమ్లా ప్రాంతంలో ఉన్న గడ్కరీ ప్రజాసంబంధాల కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తి మూడుసార్లు బెదిరింపు కాల్స్ చేశాడు. గడ్కరీని చంపుతామని, ఆయన కార్యాలయాన్ని పేల్చి వేస్తామంటూ హెచ్చరికలు చేశాడు. ఈ కాల్స్ చేసిన వారెవరనే విషయం గుర్తించేందుకు స్పీచ్ ఎనాలిసిస్ చేస్తున్నట్లు నాగ్‌పూర్ డీసీపీ రాహుల్ మదానె చెప్పారు. మంత్రి గడ్కరీ నివాసం, ఆఫీసుకు మధ్య కిలోమీటర్ దూరం ఉంటుంది.

కీవ్‌పై మరోసారి పేట్రేగిన రష్యా

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్ శనివారం ఉదయం భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. డ్నిప్రావ్‌స్కీ ప్రాంతంలోని కీలకమైన మౌలిక వసతులే లక్ష్యంగా రష్యా ఈ దాడులకు ఒడిగట్టినట్లు భావిస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. క్షిపణి దాడులతో పలు ప్రాంతాల్లో 18 వరకు భవనాలు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల మంటలు లేచాయి. ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొంది. కీవ్‌పై జనవరి ఒకటో తేదీ తర్వాత రష్యా దాడులు జరపడం ఇదే ప్రథమం. అంతకుముందు ఉక్రెయిన్‌లోని రెండో అతిపెద్ద నగరం ఖర్కీవ్‌లోని పారిశ్రామిక ప్రాంతంపై రష్యా రెండు ఎస్–300 క్షిపణులను ప్రయోగించిందని ఆ ప్రాంత గవర్నర్ తెలిపారు. కీలక నగరం సొలెడార్ తమ అధీనంలోకి వచ్చిందంటూ రెండు రోజుల క్రితం రష్యా ప్రకటించగా, ఉక్రెయిన్ కొట్టిపారేసిన విషయం తెలిసిందే. రాజధాని కీవ్, ఇతర నగరాలను లక్ష్యంగా చేసుకొని రష్యా క్షిపణి దాడులకు తెగబడుతుండడంతో ఉక్రెయిన్‌కు అండగా నిలవడానికి బ్రిటన్ ముందుకొచ్చింది. ట్యాంకులు, శతఘ్ని వ్యవస్థలను ఉక్రెయిన్‌కి పంపిస్తామని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ శనివారం నాడు హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫోన్‌లో సునాక్ మాట్లాడారు. అనంతరం బ్రిటన్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఛాలెంజర్ 2 ట్యాంకులు, ఇతర శతఘ్ని వ్యవస్థ సాయంగా అందిస్తామని సునాక్ హామీ ఇచ్చినట్లు వెల్లడించింది. అయితే ఎన్ని ట్యాంకులు పంపిస్తారో, ఎప్పటిలోగా అవి ఉక్రెయిన్ చేరుకుంటాయో వెల్లడించలేదు. బ్రిటీష్ ఆర్మీ చాలెంజర్ 2 ట్యాంకులు నాలుగు వెంటనే పంపిస్తారని, మరో ఎనిమిది త్వరలోనే పంపిస్తారంటూ బ్రిటన్ మీడియా తెలిపింది. ఉక్రెయిన్‌లో మౌలికసదుపాయాలను లక్ష్యంగా చేసుకొని రష్యా దాడులకు తెగబడుతోంది.

నా భార్యకు రాజకుటుంబం క్షమాపణ చెప్పాలి



లండన్: బ్రిటన్ రాజకుటుంబం నుంచి క్షమాపణకు తన భార్య మేఘన్ మెర్కెల్ అర్హురాలని ఆమె భర్త ప్రిన్స్ హ్యారీ తేల్చిచెప్పారు. తన భార్యను మానసికంగా వేధింపులకు గురిచేశారని, ఆమెకు క్షమాపణ చెప్పాలని రాజకుటుంబాన్ని డిమాండ్ చేశారు. ఆయన తాజాగా డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను ప్రస్తావించారు. బ్రిటిష్ మీడియా తన భార్య మెర్కెల్‌ను అనవసరంగా ట్రోల్ చేస్తోందని విమర్శించారు. తన వదిన కేట్ మిడిల్టన్ పట్ల జనంలో సానుకూలత పెంచాలన్నదే మీడియా యత్నమని ఆరోపించారు. రాజకుటుంబాన్ని ముక్కలు చేయాలన్న ఉద్దేశం తనకు లేదన్నారు. రెండు పుస్తకాలకు సరిపడా సమాచారం తన వద్ద ఉందని, అదంతా బయటపెట్టి తన తండ్రిని, సోదరుడిని ఇబ్బంది పెట్టాలని తాను కోరుకోవడం లేదని చెప్పారు. తనకు, తండ్రికి, సోదరుడికి మధ్య జరిగిన విషయాలన్నీ బయటపెడితే వారు తనను ఎప్పటికీ క్షమించబోరని అన్నారు. తండ్రి, సోదరుడు తన పట్ల దారుణంగా వ్యవహరించారని, అయినప్పటికీ వారిని క్షమించడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. వారితో కూర్చొని మాట్లాడాలని అనుకుంటున్నట్లు తెలిపారు. తాను వారి నుంచి కేవలం జవాబుదారీతనం, తన భార్యకు క్షమాపణను మాత్రమే కోరుకుంటున్నానని ప్రిన్స్ హ్యారీ స్పష్టం చేశారు. ఆయన ఇటీవలే తన ఆత్మకథ 'స్పేర్'ను విడుదల చేశారు. ఇందులో పలు సంచలన విషయాలను బయటపెట్టారు. రాజకుటుంబంలో తనకు ఎదురైన చాలా అవమానాలను 'స్పేర్' పుస్తకంలో చేర్చలేదని ప్రిన్స్ హ్యారీ చెప్పారు.

శరద్ యాదవ్ అంత్యక్రియలు పూర్తి

భోపాల్: గురుగ్రామ్‌లోని మృతిచెందిన జనతాదళ్ యునైటెడ్ మాజీ అధ్యక్షుడు శరద్ యాదవ్(75) అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. మధ్యప్రదేశ్‌లో నర్మదాపురం జిల్లాలోని అంఖ్‌మౌలో ఆయన చితికి కుమారుడు శంతను బుందేలా, కూతురు సుభాషిణి నిప్పంటించారు.



పతంగి ఎగరేసిన అమిత్ షా

అహ్మదాబాద్‌లోని వెజల్పూర్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మకర సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీసమేతంగా గాలి పటం ఎగురవేసి సందడి చేశారు.

ప్రతికూల ఆలోచనల వల్లే ఆందోళన, కుంగుబాటు

- భావోద్వేగాలు నియంత్రించుకోవాలి
- యూనివర్సిటీ ఆఫ్ జెనీవా అధ్యయనం



లండన్: వృద్ధుల్లో ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడికి ప్రతికూల భావోద్వేగాలు, ఆలోచనలే కారణమని పరిశోధకులు తాజా అధ్యయనంలో గుర్తించారు. మనసులో ప్రతికూల ఆలోచనలు మొదలైతే ఆందోళన పెరుగుతున్నట్లు తేల్చారు. భావోద్వేగాలను నియంత్రించుకుంటే ఒత్తిడి నుంచి బయటపడవచ్చని సూచించారు. పెద్దల్లో మెదడుపై ప్రతికూల ఆలోచనల ప్రభావం, మానసిక ఆందోళనకు మధ్య గల సంబంధాన్ని స్విట్జర్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ జెనీవాకు చెందిన న్యూరో సైంటిస్టులు కనుగొన్నారు. ఇతరుల మానసిక వ్యథ పట్ల యువకులు, వృద్ధులు ఎలా స్పందిస్తారు? వారి మెదడు ఎలా ఉత్తేజితం చెందుతుంది? వారిలో ఎలాంటి భావోద్వేగాలు తలెత్తుతాయి? అనే దానిపై పరిశోధన చేశారు. మొదటి గ్రూప్‌లో 27 మందిని(65 ఏళ్లు దాటినవారు), రెండో గ్రూప్‌లో 29 మందిని(25 ఏళ్ల యువకులు), మూడో గ్రూప్‌లో 127 మంది వయో వృద్ధులను తీసుకున్నారు. విపత్తుల వంటి ప్రతికూల పరిస్థితుల కారణంగా మానసికంగా బాధపడుతున్న వారి వీడియో క్లిప్పులను, తటస్థ మానసిక వైఖరి ఉన్నవారి వీడియో క్లిప్పులను చూపించారు. యువకులతో పోలిస్తే వయో వృద్ధుల మెదడు త్వరగా ఉత్తేజితం చెంది, ప్రతికూల భావోద్వేగాలకు గురవుతున్నట్లు ఫంక్షనల్ ఎంఆర్ఐ ద్వారా గమనించారు. వారి మనసులో సైతం ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి వంటి విపరీత భావాలు ఏర్పడుతున్నట్లు గుర్తించారు. అలాంటి ప్రతికూల భావోద్వేగాలను నియంత్రించుకుంటే ఆందోళన, ఒత్తిడి సైతం తగ్గుముఖం పడుతున్నట్లు కనిపెట్టారు. అధ్యయనం వివరాలను నేచర్ ఏజింగ్ పత్రికలో ప్రచురించారు.

సాక్షి హైదరాబాద్

ఆదివారం। 15। జనవరి। 2023

ముగ్గుల ఫొటోలు తీస్తూ జారి పడి..



అపార్టుమెంట్ ముంగిట వేసిన ముగ్గుల ఫొటోలు తీస్తుండగా జారిపడి ఓ బాలిక మృతిచెందిన సంఘటన శనివారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కాప్రా, సాధ నవిహార్ కాలనీ, ఆవాస్ అపార్టుమెంట్లో ఉండే కిన్నెర (14) ముగ్గులను ఐదో అంతస్తునుంచి సెల్‌ఫోన్‌లో ఫొటో తీస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడింది. -8లో



సంస్కృతీ సంప్రదాయాలు కొనసాగించాలి

మన సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పే పండగల పరంపరను కొనసాగించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పీపుల్స్‌ప్లాజాలో ఆయన పతంగుల పండగలో పాల్గొని మాట్లాడారు. -8లో

మంత్రికి వినతి



చిక్కడపల్లి: నూతనంగా ఎన్నికైన తెలంగాణ దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారుల సంఘ సభ్యులు శనివారం బూర్గుల రామకృష్ణ రావు భవనంలో ఆ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షుడు నరేందర్, వ్యవస్థాపక అధ్యక్షుడు అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో పతంగుల సందడి



మలేషియా టౌన్‌షిప్‌లో భోగి మంటలు



పీపుల్స్ ప్లాజాలో...



కేబీఆర్ పార్కులో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

సంక్రాంతి వేళ... ఆనంద హేల!

సిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. శనివారం భోగి మంటలు...పిండి వంటలు, ఇళ్ల ముందు రంగవల్లులు, రంగు రంగుల పతంగులతో సిటీవాసులు సందడి చేశారు. నెక్లెస్ రోడ్డులో శనివారం పెద్ద ఎత్తున జనం పతంగులు ఎగురవేస్తూ కన్పించారు. ఎమ్మెల్సీ కవిత కేబీఆర్ పార్కు వద్ద జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. - సాక్షి, సిటీబ్యూరో

న్యూస్‌రీల్

దేశం కోసం పాటుపడదాం..

– ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

బంజారాహిల్స్: పాత ఆలోచనలను భోగి మంటల్లో దహనం చేసి సరికొత్త విధానాలతో జీవితంలో ముందుకెళ్లే విధంగా ప్రయత్నించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారత్ జాగృతి ఆధ్వర్యంలో శనివారం వేకువజామున బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద నిర్వహించిన భోగి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి భారత్ జాగృతిగా రూపొంది మొట్టమొదటి కార్యక్రమంగా సంక్రాంతి సంబురాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. హరిదాసులు, బసవన్నల దీవెనతో భారతదేశం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అందరూ నెగిటివ్ ఆలోచనలను వదిలేసి దేశం కోసం, సమాజం కోసం పాటు పడాలని సూచించారు. శతాబ్దాల క్రితం మారిషస్ వెళ్లి అక్కడ స్థిరపడిన తెలుగు సమాజం ప్రతినిధులు ఈ వేడుకల్లో అతిథులుగా పాల్గొన్నారు. మారిషస్ దేశంలో తెలుగు సంస్కృతిని కాపాడేందుకు తర తరాలుగా కృషి చేస్తున్న మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధులకు అక్కడ జరగనున్న తెలుగు మహా సభలకు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కేబీఆర్ పార్కు వద్ద పూర్తి గ్రామీణ వాతావరణాన్ని ఏర్పాటు చేసి భోగి వేడుకలు నిర్వహించిన భారత్ జాగృతి ప్రతినిధులను ఆమె అభినందించారు. ఇదిలా ఉండగా ఒక వైపు భోగి మంటలు, ఇంకోవైపు హరిదాసులు, మరోవైపు డూడూ బసవన్నలు, దీనికి తోడు సంక్రాంతి నేపథ్యంగా ఆట,పాటలతో కేబీఆర్ పార్కు పరిసరాలన్నీ సంక్రాంతికి ఒక రోజు ముందే కళ్లముందుకు తీసుకొచ్చాయి. వేడుకల్లో కవిత ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్టీఫెన్ డిసౌజా అరెస్టు

- మూడున్నర నెలల్లో రెండోసారి చిక్కిన అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్
- డ్రగ్స్ సరఫరా కేసులో అరెస్టు చేసిన గోవా పోలీసులు
- గోవాలోని హిల్‌టాప్ క్లబ్ యజమాని ఇతడు

సాక్షి, సిటీబ్యూరో: అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ జాన్ స్టీఫెన్ డిసౌజా అలియాస్ స్టీవ్ మరోసారి పోలీసులకు చిక్కాడు. మూడున్నర నెలల వ్యవధిలో స్టీవ్ అరెస్టవడం రెండోసారి. గోవాలోని వాగేటర్ ప్రాంతంలో పార్టీ వేదికలలో కీలకమైన హిల్‌టాప్ రెస్టారెంట్ యజమానే ఈ స్టీఫెన్. తాజాగా మాదకద్రవ్యాల సరఫరా కేసులో గోవా పోలీసులు శనివారం స్టీఫెన్‌ను అరెస్టు చేశారు. గతేడాది ఆగస్టులో ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో స్టీఫెన్‌పై ఎన్‌డీపీఎస్ కేసు నమోదయింది. దీంతో సెప్టెంబర్ 21న హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రతివారం పోలీసుల ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈక్రమంలో గోవాకు వెళ్లిన నిందితుడు స్టీఫెన్‌ను అరెస్టు చేసినట్లు నార్త్ గోవా ఎస్పీ నిధిన్ వల్సన్ తెలిపారు.

స్టీఫెన్ ఇలా వెలుగులోకి..

హైదరాబాద్‌లో డ్రగ్ పెడ్లర్ ప్రీతిష్ బోర్కర్‌ను అరెస్టు చేసిన తర్వాత స్టీఫెన్ పేరు బయటకు వచ్చింది. హబ్సిగూడలో అరెస్టయిన బోర్కర్ నుంచి 20 ఎక్స్‌టసీ మాత్రలు, 5 ఎల్ఎస్‌డీ, 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బోర్కర్‌ను విచారించగా.. జాన్ స్టీఫెన్ డిసౌజా, కర్లీ రెస్టారెంట్ మేనేజర్ ఎడ్విన్ నూన్స్, మన్సూర్ అహ్మద్, తుకారం సల్గాంకర్, వికాస్ నాయక్, రమేష్ చవాన్ల పేర్లు బయటికి వచ్చాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు గోవాకు చేరుకొని స్టీఫెన్, ఎడ్విన్‌లను అరెస్టు చేసి, పీడీ యాక్ట్ నమోదు చేశారు. గోవా, తెలంగాణ డ్రగ్స్ సరఫరా కేసులో హైదరాబాద్ పోలీసులు మొత్తం 174 మందిపై కేసు నమోదు చేశారు.

‘ముంపు’ పేరిట

ముంచేస్తూ..



- మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌ల పేరిట మాయా జాలం
- వాహనాలు లేకున్నా, వర్కర్లు లేకున్నా పనులు ?
- జీహెచ్ఎంసీ ఖజానాకు గండి
- కొన్ని చోట్ల 40 శాతానికి పైగా లెస్‌కు.. మరికొన్ని చోట్ల ఒక్క శాతం లోపే
- రూ. 37 కోట్ల పనుల్లో అక్రమాలెన్నో

సాక్షి, సిటీబ్యూరో: పూడికతీత పనుల నుంచి రోడ్ల పనుల దాకా అన్నింటా కుమ్మక్కవుతున్న జీహెచ్ఎంసీ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు వానాకాలంలో ముంపుసమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసిన మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్(ఎంఈటీ)లోనూ అవకతవకలకు పాల్పడ్డారు. ఒకే రకమైన పనికి ఒక్కోచోట ఒక్కోరేటు ఉండగా, కొన్ని చోట్ల ఒక్క శాతం కంటే తక్కువకే కాంట్రాక్టర్లకు కేటాయించగా, కొన్ని చోట్ల 40 శాతానికి మించి లెస్‌కు పనులప్పగించారు. గత సంవత్సరం వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా వెంటనే తోడిపోయడానికి 326 టీమ్స్ ఏర్పాటు చేశారు. వాటిల్లో 160 స్టాటిక్ టీమ్స్ కాగా, మిగతావి మొబైల్ టీమ్స్.

- మొబైల్ టీమ్స్‌లో డీసీఎం, ట్రాక్టర్, టాటా ఏస్, జీప్ వంటి వాహనంతో పాటు నలుగురు కార్మికులుంటారని చెబుతున్నా, చాలా ప్రాంతాల్లో ఇద్దరు లేదా ముగ్గురు కార్మికులనే పనులకు వినియోగించారు. ఉంచాల్సిన వాహనాల బదులుగా ఆటోలనుసైతం వినియోగించారు. ఇక కార్మికులకు ఇవ్వాల్సిన రేడియం జాకెట్లు, షూస్, రెయిన్‌కోట్లు, గొడుగులు, టార్చిలు వంటివి మాటలకే పరిమితమయ్యాయి. ఈ టీమ్స్ ఏర్పాటు పేరిట రూ. 37.42 కోట్ల పనులు చేశారు. కొందరు కాంట్రాక్టర్లే ఎక్కువచోట్ల పనులు పొందడం..వాటిల్లో కొన్ని చోట్ల తక్కువలెస్‌కు టెండర్ దక్కించుకోగా, మరికొన్ని చోట్ల చాలా ఎక్కువ లెస్‌కు వేయడం అనుమానాలకు తావిస్తోంది.

రూ. 14 లక్షల పని రూ.6 లక్షలకే ..

- ఒక కాంట్రాక్టు ఏజెన్సీ ఈ టీమ్స్ ఏర్పాటుకు సంబంధించి మలక్‌పేట సర్కిల్‌లో ఒక్కొక్కటి రూ.14.20 లక్షల విలువైన రెండు పనులను దాదాపు రూ. 6.75 లక్షలకే చేసింది. అంటే ఎంత ఎక్కువ లెస్‌కు పనిచేసిందో అంచనా వేసుకోవచ్చు. అలాగే ఖైరతాబాద్ సర్కిల్‌లో ఒక కాంట్రాక్టర్ రూ.17.30 లక్షల విలువైన ఒక పనిని 48.58 శాతం లెస్‌తో ,రూ.17.35 లక్షల విలువైన మరో పనిని 48.99 శాతం లెస్‌తో చేసేశారట.
- అలాగే ఫలక్‌నుమా సర్కిల్‌లో రూ.12.80 లక్షల విలువైన పనిని 48.01 శాతం లెస్‌తో, రూ.12.80 లక్షల విలువైన పనిని 47.99 శాతం లెస్‌తో పూర్తిచేశారు.
- ఇంత ఎక్కువ లెస్‌కు పనులు చేశారంటే, టీమ్‌లు అన్నివేళలా పని చేయకపోవడమైనా ఉండాలి. లేదా ఒకే యూనిట్‌ను(వాహనం,వర్కర్లు) రెండు చోట్లా చూపి ఉండాలి. లేదా వర్కర్లను తగ్గించి ఉండాలి. ఈ ఉదాహరణలు కేవలం మచ్చుకు మాత్రమే. ఇలా అత్యధికంగా 40 శాతం, అంత కంటే ఎక్కువ లెస్‌తో పనులు చేసిన కాంట్రాక్టర్లు ఎందరో ఉన్నారు.

ఒక్క శాతం లోపునే..

- ఇక అత్యల్పంగా ఒక్క శాతం కంటే తక్కువ లెస్‌తోనే పనులు చేసిన వారు సైతం ఉన్నారు.
- హయత్‌నగర్ సర్కిల్‌లో రూ.13 లక్షల విలువైన పనిని చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో రూ. 15 లక్షల విలువైన పనిని కేవలం ఒక్కశాతం కంటే తక్కువ లెస్‌కే చేశారు.

రూ. 10 కోట్ల అవినీతి..?

వీటిని చూస్తుంటే కొన్ని సర్కిళ్లలో అధికారులు అంచనా వ్యయం అత్యధికంగా వేసి కాంట్రాక్టర్లతో ఎక్కువ లెస్ వేయించారా? లేక పనులు మేం చూసుకుంటాంలే అని పనులు చేయకున్నా బిల్లులు చెల్లిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సర్కిళ్లలో అంచనా వ్యయం రూ.20 లక్షలుంటే కొన్ని సర్కిళ్లలో కోటి రూపాయల వరకుంది. వాహనాలు ఎక్కడైనా ఒకటే. సిబ్బంది సంఖ్యలో తేడా ఉంటే అంచనా వ్యయంలో ఆమేరకు కొంత తేడా ఉండవచ్చుకానీ రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటానికి కారణం సంబంధిత ఇంజినీర్లకే తెలియాలి.ఇంజినీర్లు, కాంట్రాక్టరు కుమ్మక్కై జీహెచ్ఎంసీ ఖజానాకు గండి కొట్టడానికి వారి ఇంజినీరింగ్ ప్రతిభాపాటవాలు ప్రదర్శించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిలాపాపం తలా పిడికెడులా కొందరు స్థానిక కార్పొరేటర్లకు సైతం వాటాలంది ఉంటాయని జీహెచ్ఎంసీ వ్యవహారాలు తెలిసిన వారు చెబుతున్నారు. ఈ ముంపు పరిష్కార పనుల్లో దాదాపు రూ. 10 కోట్ల మేర అవినీతి జరిగిందనే ఆరోపణలున్నాయి.

అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం..

అవకతవకలపై ఫిర్యాదులున్నాయని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత ఉన్నతాధికారి తెలిపారు.

కొందరికే ఎక్కువ పనులు..

- కొందరు కాంట్రాక్టర్లు ఎక్కువ పనులు దక్కించుకోవడం ఇందుకు ఊతమిస్తోంది. ఎల్‌బీనగర్ జోన్‌లోని ఉప్పల్,హయత్‌నగర్ రెండు సర్కిళ్ల పనులు చేసిన ఒక కాంట్రాక్టర్ ఒక చోట 7.25 శాతం లెస్‌తో చేయగా, మరోచోట 29.09 లెస్‌తో చేశారు. అంటే ఒక చోట తగ్గించింది మరోచోట పూడ్చుకున్నారన్న మాట. ఇదే కాంట్రాక్టర్ అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్లలోనూ చేశారు. అక్కడ మాత్రం కేవలం 0.09 శాతం, 0.56 శాతం లెస్‌కు మాత్రమే చేయడం విశేషం.
- అదే జోన్‌లో ఇద్దరు కాంట్రాక్టర్లు హయత్‌నగర్, ఎల్‌బీనగర్ రెండు సర్కిళ్లలోనూ , మరో కాంట్రాక్టర్ ఉప్పల్, సరూర్‌నగర్ రెండు సర్కిళ్లలో పనులు చేశారు. హయత్‌నగర్, ఎల్‌బీనగర్ సర్కిళ్లలో పనులు చేసిన ఒక కాంట్రాక్టరే కూకట్‌పల్లి, అల్వాల్, రాజేంద్రనగర్,బేగంపేట సర్కిళ్లలోనూ పనిచేశారు.
- చందానగర్, శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలోని ఆరు పనుల్లో నాలుగింటిని ఒక్క కాంట్రాక్టరే చేశారు. మరో కాంట్రాక్టర్ జూబ్లీహిల్స్‌తో పాటు కార్వాన్,గోషామహల్‌లోనూ పనులు చేశారు.
- గోషామహల్‌లోని కాంట్రాక్టర్ మూడు పనుల్ని 45 శాతం లెస్‌కు చేశారు.
- రాజేంద్రనగర్‌లోని పనులన్నింటినీ రెండు సంస్థలే దక్కించుకున్నాయి.
- ఇలా చెప్పుకుంటూ పోతే మాన్సూన్ ఎమర్జెన్సీటీమ్స్ పేరిట జరిగిన మాయాజాలానికి అంతే లేదు.



నుమాయిష్ కిటకిట

గన్‌ఫౌండ్రీ: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న 82వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) సందర్శకులతో కిటకిటలాడుతోంది. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో శనివారం ఎగ్జిబిషన్‌ను 75 వేలకు పైగా సందర్శకులు సందర్శించినట్లు బుకింగ్ కమిటీ ఛైర్మన్ హన్మంతు తెలిపారు. ఇప్పటి వరకు ఎగ్జిబిషన్‌ను 4.25 లక్షల మంది సందర్శించారని, ఈ ఏడాది 23 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఎగ్జిబిషన్‌కు సందర్శకులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పలు వాహనాలను ట్రాఫిక్ పోలీసులు దారిమళ్లించారు. కాగా శనివారం నుమాయిష్‌లో జైళ్ల శాఖ స్టాల్‌ను తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు.

సిటీ ఖాళీ!

- సంక్రాంతికి సొంతూరికి తరలిన నగరవాసులు
- రెండ్రోజుల్లో టోల్ గేట్లు దాటిన రెండున్నర లక్షలకు పైగా వాహనాలు
- అత్యధికంగా 1.24 లక్షల వాహనాలు విజయవాడ హైవేలో పయనం
- రాత్రి 10 నుంచి ఒంటిగంట మధ్య ప్రయాణాలే ఎక్కువ



నిర్మానుష్యంగా మారిన తెలుగుతల్లి ఫ్లై ఓవర్

సాక్షి, సిటీబ్యూరో: భాగ్యనగరం ఖాళీ అయింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరవాసులు సొంతూర్లకు వెళ్లిపోయారు. వ్యక్తిగత వాహనాలు, బస్సులు, ప్రైవేట్ వాహనాలలో పయనమయ్యారు. దీంతో ఔటర్, జాతీయ రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రధానంగా విజయవాడ, బెంగళూరు, వరంగల్ హైవేలలోని టోల్‌గేట్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. శనివారం భోగి కావటంతో గురు, శుక్ర వారాల్లో నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూర్లకు వెళ్లారు. 12, 13 తేదీలలో రెండున్నర లక్షల పైనే వాహనాలు ఆయా హైవేలలోని టోల్‌గేట్లను దాటాయని ట్రాఫిక్ పోలీసులు అంచనా వేశారు. 1,49,403 వాహనాలు విజయవాడ హైవేలోని పంతంగి, వరంగల్ హైవేలోని బీబీనగర్ టోల్‌ప్లాజాలను దాటివెళ్లినట్లు రాచకొండ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో 1,14,249 వాహనాలు కార్లే కావటం గమనార్హం. ఈ రెండు రోజులలో 1,24,172 వాహనాలు విజయవాడ హైవేలోనే ప్రయాణించాయని పోలీసులు తెలిపారు. అలాగే వరంగల్ వైపు నుంచి హైదరాబాద్‌కు 13,334 వాహనాలు వచ్చాయి. రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంటల మధ్య నగరవాసులు ఎక్కువగా వాహనాలలో ప్రయాణించారు.

పంతంగి టోల్‌గేట్	
వాహనం రకం	సంఖ్య
కార్లు	96,405
ఆర్టీసీ బస్సులు	3.151
ప్రైవేట్ బస్సులు	9.819
ఇతరత్రా వాహనాలు	14.797
బీబీనగర్ టోల్‌గేట్:	
కార్లు	17,844
బస్సులు	872

ప్రత్యేక బృందాలతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

హైవేలలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ, జీఎంఆర్ టోల్ నిర్వహణ బృందాలతో పని చేస్తున్నాం. మెయిన్ రోడ్లలో వెళ్తున్న వారు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

– డి.శ్రీనివాస్, డీసీపీ, రాచకొండ ట్రాఫిక్

స్పీడ్‌గా ఎయిర్ పోర్టు మెట్రో పనులు

సాక్షి, సిటీబ్యూరో : ఎయిర్‌పోర్ట్ మెట్రో పనులను వేగవంతం చేసేందుకు సమాంతరంగా ముందస్తు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. శరవేగంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. జనరల్ కన్సల్టెంట్ (జీసీ) కోసం బిడ్‌ల సమర్పణకు ఈ నెల 20 చివరి తేదీ కాగా, నిపుణులైన ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు వచ్చే నెల మొదటి వారంలో నియమితులవుతారని..ఈ లోగా మెట్రో అలైన్‌మెంట్ డిజైన్, స్టేషన్ల స్థానాల ఖరారుకు సర్వే పనులు మొదలుపెడతామని చెప్పారు. శాటిలైట్ ఆధారిత డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్ అనే రెండు పద్ధతులను ఉపయోగించి కచ్చితమైన కోఆర్డినేట్‌లను తెలుసుకొనేందుకు సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌ల సాయంతో సర్వే పని జోరుగా జరుగుతుందని తెలిపారు. శంషాబాద్ పట్టణ సమీపంలోని ఫోర్ట్ గ్రాండ్ అండర్‌పాస్ వరకు 21 కిలోమీటర్ల మేర సర్వే పూర్తయింది. ఈ నెలాఖరులోగా మొత్తం సర్వే పూర్తి చేసి ఆ తర్వాత అలైన్‌మెంట్‌ను తెలియజేసేలా పెగ్ మార్కింగ్ ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ నమూనాలో స్టేషన్ల గుర్తింపు...

స్టేషన్ స్థానాలను గుర్తించడానికి ఢిల్లీ మెట్రో తయారు చేసిన డీపీఆర్ మామూలు రైల్వే ఇంజనీరింగ్ పద్ధతిని అనుసరించనున్నామని చెప్పారు. నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్‌లలో గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన భారీ వాణిజ్య, నివాస భవనాల అభివృద్ధిని పరిగణనలోకి తీసుకొని ఒక వినూత్న విధానాన్ని అవలంబించనున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, నార్సింగి, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాల అభివృద్ధికి హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను దృష్టిలో ఉంచుకొని, నగర విస్తరణకు అనుగుణంగా స్టేషన్‌లు ఉంటాయి. ట్రాఫిక్ సర్వేలో స్థానిక ట్రాఫిక్ పోలీసు ఇన్‌స్పెక్టర్లను జతచేయడం వల్ల స్టేషన్ స్థానాలను సరిగా గుర్తించడంలోను, స్టేషన్ యాక్సెస్ సౌకర్యాలను తక్కువ ఖర్చుతో రూపొందించడం లోను మంచి ఫలితాలు లభిస్తున్నాయని చెప్పారు.



సర్వే పనుల్లో అధికారులు

సంస్కృతి సంప్రదాయాల పరంపర కొనసాగించాలి

ఖైరతాబాద్: మన సంస్కృతి...సంప్రదాయాలను చాటి చెప్పే పండుగల పరంపరను కొనసాగించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజాలో పతంగుల పండుగ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా పతంగులను ఎగురవేస్తూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే పండుగల పరంపరను కొనసాగించాలన్నారు. సంక్రాంతి అంటే మూడు రోజుల పండుగ అని, దేశానికి అన్నం పెట్టే రైతన్న, రాష్ట్ర ప్రజలు పాడి పంటలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. సూర్యగమనంతో కూడిన సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకోవాలన్నారు. తన చిన్నతనంలో సంక్రాంతి పండుగ వస్తే పతంగులు ఎగురవేస్తూ, రుచికరమైన వంటకాలతో బంధువులతో కలిసి ఉత్సాహంగా జరుపుకునేవాళ్లమన్నారు. నేడు సంక్రాంతి పండుగ వచ్చినా ఎక్కడా పతంగులు కనిపించడం లేదన్నారు. పాశ్చాత్య ప్రభావంతో పండుగలను మర్చిపోతున్నామన్నారు. నేటి తరం పిల్లలు పండుగలు ఎందుకొస్తాయి, ఎలా జరుపుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. తల్లి దండ్రులు పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడంతో పాటు పండుగల విశిష్టతలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మూడు రోజుల పాటు నగర వాసులను పతంగులు ఎగురవేసేందుకు పీపుల్స్ ప్లాజాకు ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పండుగలు ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో నీటి వనరులు పుష్కలంగా అందుబాటులోకి రావడం, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాతో పంటల దిగుబడి పెరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాంపల్లి ఇన్‌చార్జి ఆనంద్ గౌడ్, గోషామహల్ నాయకులు ఆనంద్ గౌడ్, ఖైరతాబాద్ నాయకులు బాక్సర్ అశోక్, చందు, మహేష్‌యాదవ్, తలసాని సైకిలాబ్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ రాజు, శ్రీశరి, అబ్బాస్, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్ ప్లాజాలో పతంగులు ఎగురవేస్తున్న మంత్రి తలసాని

వరప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

బంజారాహిల్స్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వరప్రసాద్ నాగులారపు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య శనివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా వరప్రసాద్ సామాజిక మాధ్యమాల్లో రాజ్యాంగం రాసింది అంబేడ్కరా..? అసలు విషయం తెలిస్తే ఆశ్చర్యంతో చచ్చిపోతారంటూ పోస్టులు పెడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. చరిత్రలో మనకు తెలియకుండా దాచిన నిజాలను ఇవన్నీ తెలియక అంబేడ్కర్‌ను మన నెత్తిన మీద కూర్చోబెట్టుకున్నామంటూ పోస్టులు చేశాడంటూ దుయ్యబట్టారు. అంబేడ్కర్‌పై దుష్ప్రచారం చేస్తూ దళితుల మనోభావాలను కించపరుస్తున్నాడని ఆయనపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాల మహానాడు నేతలు జెట్టి గిరి, వినయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న చెన్నయ్య

ముగ్గుల ఫొటోలు తీస్తూ జారి పడిన బాలిక..

చికిత్స పొందుతూ మృతి..

కుషాయిగూడ: పండుగ వేళ విషాదం చోటు చేసుకుంది. అపార్టుమెంట్ ముంగిట వేసిన ముగ్గుల ఫొటోలు తీస్తుండగా జారీ పడి ఓ బాలిక మృతిచెందిన సంఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఉపేందర్ యాదవ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాప్రా, సాధనవిహార్ కాలనీ, ఆవాస్ అపార్టుమెంట్లో ఉంటున్న పోతిశెట్టి కిన్నెర (14) 9వ తరగతి చదువుతోంది. శనివారం భోగి పండుగ సందర్భంగా అపార్ట్‌మెంట్ ఆవరణలో వేసిన ముగ్గులను ఐదో అంతస్తునుంచి సెల్ ఫోన్‌లో ఫొటో తీస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాలికను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కిన్నెర (ఫైల్)

సాక్షి సండే క్లాసిఫైడ్స్

BIRTHDAY GREETINGS



Real Estate

■ పండుగ ఆఫర్ 20గ్రా. గోల్డ్ ఫ్రీ, 1/2 ఎకరం 11లక్షలు. ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 100అ రోడ్డు, 22 సెం. లో పెరిగిన మొక్కలు కలవు. ఫోన్ : 8801803689. [HA-89937]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6046]

BUILDING CONSTRUCTION

■ Srirama Constructions మంచి మెటీరియల్ తో 1675/- Sft. కట్టి ఇవ్వబడును & ఇండ్ల ఆల్ట్రేషన్ చేయబడును. (కార్ డ్రైవర్ కావలెను) ఫోన్ : 9347156817. [HA-10038]

■ SVS Building & Construction 1500 for Sft. కస్టమర్ ఛాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర 8142364118, 7032495920. [H-792804]

COMMERCIAL

■ Vanastalipuram Ganesh Temple Main Road 15,000 Sft. Commercial Space for Colleges, Schools Etc. Ph: 9848046215, 7845152011. [HA-787365]

FOR SALE

■ ECIL-Jawahar nagar 3 Floors New Building East Facing Huda 5000 Sft 213 Sqyds Close to Dammaiguda main Road Price 2Cr Cell:9704511481 [H-786770]

FLAT FOR SALE

■ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 86, 1st. ఫ్లోర్, 3BHK 2400 Sft. UDS 100 (సర్వెంట్ రూం) & బంజారాహిల్స్ రోడ్ నెం. 14 E/F 3 BHK 1800 Sft & ఫిల్మ్‌నగర్ 2400 Sft. 3BHK (New) 2 కార్స్ పార్కింగ్ N. రాఘవ రెడ్డి. ఫోన్ : 9848087754. [H-793301]

■ బేగంపేట్‌లో గీతాంజలి దగ్గర 2BHK ఫ్లాట్ తక్షణమే అమ్మకానికి కలదు. ఫోన్ : 7416677713. [HA-48579]

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Panchsheel Road No. 9, Suchitra. Ph: 9502986982, 9959564064. [HA-2656]

■ Premium Project Near Habsiguda Last 5 3BHK Flats for Sale, Gated Community, Club House, Swimming Pool, Fully Completed Must See. Call : 8897323735. [H-776649]

■ 2BHK Flat, 1130sft. East Facing. 4th Floor Lift & Carparking. Ravindranagar Colony, at Habsiguda St. No. 8. Ph: 9291800481. [HA-10032]

■ East Hyderabad Near Infosys, Premium 3BHK Flats, Gated Community, Club House, Modern Amenities. Just Rs. 4399 Per Sft. Call : 9502759933. [H-776650]

■ Alwal Rukmini Enclave Gated Community 5 Independent Floors Each Floor 1 Flat 2705 Sft. @ 5500 Per Sft. Near by Kompally. Ph: 9949077488. [H-786779]

■ Sainathpuram, Opp: Dmart, Deendayal Nagar Colony, 2 BHK flat, 1100 Sft, 2nd floor, 100% Vastu, 26 lakh Genuine Buyers Only. Ph: 9989133427 [H-787361]

■ 3BHK 1610 sft, Wood Works Falseceiling, Manasa BHEL Exicutive Towers, B/S Bajaj elec. Visweswaraiah Colony. Madeenaguda. Ph: 9849959373 [H-787362]

■ Nagole Bandlaguda AP Housing Board Colony Opp: Bus Depo 1BHK, W/F, 4th Floor, Block A2, 14 Lakhs. Ph: 9502997237, 8978141868. [H-787355]

■ 3 BHK New Flat 1627 sft Red Brick Construction 3 side Road and 3 side ventilation 100% Vasthu Ready to occupy with all Amenities like intercom Security, GYM, KIDS Play area, Car Parking Etc. Opp: Ratnadeep super Market, Ner ShivaLayam Temple, Puppalguda, Hyd. T.S.89 PH: 6301361026/ 8008348325 [HA-1483]

■ Sale-Premium Stand Alone Apartments 2.5 BHK (1450 Sft.), 3BHK (1575 Sft.) Srinivas Colony, Kukatpally, Possession by February - 2023. Ph: 8247714102. [H-093]

■ Nagaram, Rampalli Main Road, 2BHK new Flat, North Facing, Semi Furnished 1250 Sft. Beside Maruthi Gardens. Ph: 7207272806. [HA-28494]

HOUSE FOR SALE

■ యూసుఫ్‌గూడ జవహర్ నగర్ లో 65గజాల G+1 ఇల్లు అమ్మకమునకు కలదు. 24hrs Water, ఫోన్: 9493015412 [H-779922]

■ G+1, N/W, 150Sq.yds/ 2250 Sft. 5yrs, Dr's Luxury 4 BHK, Near Gachibowli / Narsingi Metro - 1.59Cr. Ph: 9849271323 (Only WhatsApp) [H-779940]

■ Indp. House 117.20 S.Yds E/F, Near Chandanagar MMTS Stn. Huda Colony. 30% less then Market Due to Ramalayam Temple Beside House, HUDA Layout Ph: 9052047426 [HA-89974]

■ 2 BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy Ph: 8885060741, 9700974808 [HA-10026]

■ Pragathi Nagar 213 Sq.Y, E/F G+2, Kukatpally, DSNR, Bharatnagar 297 Sq.Y., Mohan Nagar, Kothapet. Ph: 9849240270. [H-787358]

■ ALWAL-Independent house for Sale 138.8sq.yds(G+1), West Face, 30-Feet Road, 3-Years Old, Road No-6, Near hitention Road. 1.35 Cr. 9492059710 [G-5942]

■ Munaganoor Hayathnagar, 404 Sq. Yds. Indp. House for Sale 2.10Cr. With Car parking, 100% Vastu, P.No. 63 &64, Ph: 9059071317/ 9010219658 [H-787477]

■ Nagole Bandlaguda Shivani Nagar Rd-2, 214 Sq. Yds., G+2 Indp. House E/F 24 Hrs. Water 100% Vastu, Car Parking, Ph: 9502997237, 8978141868 [H-787356]

LAND FOR SALE

■ మహేశ్వరం-మన్‌సాన్‌పల్లి-నాగారం-అమీర్‌పేట్-దుబ్బచర్ల-శ్రీశైలం హైవే లోని భూములు మరియు రీ-సేల్ ప్లాట్లు కొనబడును. Ph: 9966521191 [H-792807]

■ జనహద్ మెయిన్ రోడ్ ఫేసింగ్ 25 ఎకరాల అగ్రికల్చర్ భూమి. ఫుల్ నీటి సదుపాయంతో అమ్మకం. దామెరచర్ల దగ్గర, నల్గొండ జిల్లా. సంప్ర : 9115842234, 8499870866. [H-776444]

■ గజాల్లో కాదు ఎకరాల్లో భూమిలో పెట్టుబడి పెట్టండి. హైదరాబాద్ చేవెళ్ల దగ్గర, అర ఎకరం 70లక్షలు/1 ఎకరం 1.40 కోట్లు, క్లబ్ హౌస్ కూడకలదు. ఫోన్ : 9951297569. [HA-868]

■ Vijayawada Highway 30Km From LB Nagar Near MSME Malkapur Total 8 Acres (Totally/Partly) For Sale. Ph: 9440869491, 9440869494. [HA-10039]

LEASE / RENT

■ కమర్షియల్ స్పేస్ లీజ్/రెంట్‌కు కలదు 1st & 3rd Floor 2524 sft B.N. రెడ్డి ENCLAVE లింగోజి గూడలో బ్యాంక్స్, సూపర్ మార్కెట్స్, ల్యాబ్స్, ఆఫీస్‌లకు అనుకూలం.సంప్ర॥ 6304967519 [H-776500]

■ Sagar Road Ragannaguda, Opp: Deccon Bawarchi Hotel, Commercial Ground & 1st Floor, Each 1650 Sft. Offices, Banks & 2nd Floor for Family. Ph: 9246193810. [H-792951]

PLOT FOR SALE

■ వరంగల్ హైవే ఆలేరు - యాదగిరి గుట్ట DTCP ఫైనల్ అప్రూవ్డ్ లేఅవుట్‌లో గ॥ 7000/- రూ॥ 160, 200, 400 గ॥ ప్లాట్లు అన్నిడెవలప్ మెంట్స్‌తో స్వా॥ రి॥ హర్ష Ph: 9441286029, 9618411387 [H-787472]

■ వట్టి నాగుల పల్లి "శంకర్ హిల్స్" ఈదుల నాగులపల్లి "గౌతమి నగర్" వెలాపురం "రాజ గోపాల్ నగర్" ప్లాట్లు అమ్మదలచినవారు. సం.ప్ర॥ రమేష్ రియల్ ఎస్టేట్ ఫోన్ 9866928587. [H-776699]

■ నారాయణఖేడ్ లో 369 ఎకరాల మెగా వెంచర్లో ఎర్ర చందనం మొక్కలతో & Free Resort తో కలిగిన 605 SQD కేవలం 5 లక్షలు, మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9000838648. [H-792718]

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్‌తో 147 గజల 'MUDA' లేఅవుట్ ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్ కు సంప్ర.: 9849695027. [HA-876]

■ గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు గోరంట్ల & లాం గ్రామాల పరిధిలోని మీ పాత ప్లాట్స్‌ను అమ్మదలచిన వారు అర్జంటుగా సంప్ర. ✆ 8184955577 [B-249]

■ హైదరాబాద్‌కి దగ్గరలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్కెట్‌పల్లి వద్ద అతిపెద్ద DTCP టౌన్‌షిప్‌లో ప్లాట్లు చ॥గ॥ 9 వేలకు, 2 BHK హౌసెస్/గెస్ట్ హౌసెస్ 45 లక్షలకే. 8248123419 [M-1203200]

■ అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, కొత్తగూడెం, మల్కాపూర్, తూప్రాన్ పేట్, పిగ్లిపురం, తారామతిపేట్, చౌటుప్పల్ లో ఓపెన్ ప్లాట్లు కొనబడును. ఫోన్: 9959619679. [HA-787469]

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కువ ధరకు భూమి + మొక్కలతో ఇస్తున్న ఏకైక సంస్థ. 90144 01479, 99598 36098 [B-773]

■ సంక్రాంతి ఆఫర్ బెంగళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్ (LP No. 0003/2022) హౌసింగ్ & ఓపెన్ ప్లాట్స్, 100 Ft. రోడ్ ఫేసింగ్, స్వా.రి. Ready to Occupy ఫోన్ : 9966752929. [HA-786817]

■ HMDA & DTCP Open Plots for sale on Sagar highway & Sri Sailam Highway Spot Registration, Bank Loans, 9493080626, 9640173579. [HA-10753]

■ Malkajgiri Deendayal nagar South 300Sq.yds, East Anandbagh South 346Sq.yds Contact: 8008596333 [H-776743]

■ Attapur - Rajendra Nagar (Buduel) 705Sq.yds West 40ft Road Contact: 8125615976 [H-776744]

■ Saraswathi Nagar Colony Saidabad 267 Sq.Yds. E/Facing (40x60 Size) Open Plot for sale Contact: 9989999753 [H-787363]

■ MANIKONDA PANCHAVATI COLONY, 400 Sq.Yds, West Facing, Plot for Sale, LRS fully paid. Contact no. 9246546336. [H-4206]

■ We Buy Old DTCP and HMDA RESALE Plot in Maheshwaram, Peddago-lconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad Areas Cell: 9908224832. [H-1624]

■ 200Sq. yards, North Face, LRS Paid, @ Chkaripuram, 3Km from ECIL Ph: 9849356001. [HA-08254]

PROPERTY FOR SALE

■ Farmhouse 267Sq.yds @ 150 acre Gated. Zaheerabad. Cell: 9538090865. [HA-08224]

Services

■ USA B1/B2, F1 Dates Available, Contact St. Anthony's Immigrations Call: 9290861309 [HA-786784]

BABY CARE CENTER

■ రూపా డే కేర్ సెంటర్ వివేకానంద కాలనీ, మెహిదీపట్నం Timings: 9:00am to 6:30pm ఫోన్: 9849372759 (రూప). [HA-779933]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's Mobiles కొత్తవి కొని/అమ్మబడును. Emi, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్: 9100729447 [HA-2902]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-776588]

■ బ్రాయిలర్ కోళ్లు & నాటు కోళ్ల పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9441015276. [HA-13167]

■ Business Tycoon Hub Shadow of Enterpner Enroll New Year Super offer 50% off. Please cont ✆ 81435 14395 [B-1376]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర. 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10016]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Jamalpur Anusha Shravan D/o. Shravan Kumar Jamalpur, R/o. H.No. 13-3-690/3/1, Ranganath Nagar, Jiyaguda, Hyderabad - 500006, T.S. changed my Name as Anusha Jamalpur for all future purpose. [HA-792777]

TOURS & TRAVELS

■ S.V. టూర్స్ & ట్రావెల్స్ తమిళనాడు ఫిబ్రవరి - 6th, చార్‌ధామ్ - 14th, నేపాల్ మార్చి - 10th, కాశీ 9 నిద్రలు మార్చి - 25th సంప్రదించండి. ఫోన్ : 9030123243, 7386579123 [HA-786785]

■ మహర్షి యాత్రలు: 24/1 శృంగేరి, కర్ణాటక 7రో.18 క్షే., 3/4 గుజరాత్ మ.ప్ర. జ్యో.13రో. 18క్షే., 18/4 నేపాల్-ముక్తినాథ్, కాశి 14రో.18క్షే., 11/5 & 25/5 & 10/6 చార్ధామ్ యాత్రలు 16రో.18క్షే., శర్మ. ఫోన్ : 8019821107 [G-5936]

■ సాయి టూర్స్: రామేశ్వరం, కన్యాకుమారి Jan-21, గుజరాత్ సోమనాథ్, ఉజ్జయిని Feb-6, Mar-6, కర్ణాటక, ఉడిపి, గోకర్ణం, శృంగేరి Feb-19, మహారాష్ట్ర అష్టగణపతులు, శిరిడి Mar-16, ఫోన్: 9848664831. [H-793253]

■ శ్రీ విఘ్నేశ్వరటూర్స్ ఒరిస్సా 7మార్చి, నేపాల్ ఏప్రిల్ 27, చార్‌ధాం మే 15, తమిళనాడు, కర్ణాటక, శ్రీలంక, సింగపూర్, మలేషియా గుజరాత్ కలవు. Ph: 9908116171 [H-786761]

Wanted

■ టెంట్ హౌస్‌లో పనిచేయుటకు బ్యాచ్‌లర్స్ కావలెను, జీ॥ 12,000/- Food & 4000/- ఫ్రీ రూం, హైటెక్‌సిటీ దగ్గర. ఫోన్ : 9030159876. [HA-10041]

■ V.B.Johnson Elevators లిఫ్ట్ కం. కూకట్‌పల్లిలో లేడీ రిసెప్షనిస్టు (తెలుగు/హిందీ) మాట్లాడేవారు కావలెను. జీతం: 10,000/- (Exp.) కంప్యూటర్ నాలెడ్జ్. ఫోన్ : 9154954305. [H-786781]

■ ఇంట్లో ఉండి వంట పని చేయడానికి ఏ బాదరబందీ లేని ఆడమనిషి కావలెను, వసతి, మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 7588630243. [HA-792808]

■ ప్రవేట్ మినీ బ్యాంకులలో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం: దమ్మాయిగూడ, పద్మనగర్ ఫేస్-II, సంప్ర॥ 9704013331. [W-775769]

■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, వాచ్‌మెన్ వికారాబాద్ మరియు సికింద్రాబాద్ ఏరియాలలో పనిచేయుటకు కావలెను, జీతం : 15000/-, Age: 25-40 సం॥ Qly. 10th పాస్, Email: mktg.sec2011@gmail.com సంప్రదించండి. ఫోన్: 6305202885, 7569783139, 9440050086. [HA-792689]

■ Dherji సైట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. PVR Projects Ltd., మహారాష్ట్ర. ఫోన్: 040-23348080, 23338080 Email:adm.vineela@gmail.com [HA-779938]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10017]

■ మార్కెటింగ్ చేయుటకు Male / Female కావలెను. Two Wheelar కంపల్సరి కూకట్‌పల్లి, పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత. ఫోన్ : 9502268754, 9949987561. [H-792724]

■ అమెరికా వీసా కలిగి 45నుండి 55సం. వయస్సు ఇంటిపని, వంటపని & రెస్టారెంట్లో పనిచేయుటకు/బాబును చూసుకొనుటకు నాని (Nany) కావలెను. ఫోన్ : 9054003456. [H-792573]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776026]

■ ప్రముఖ ఆఫీస్ లో సెక్యూరిటీ గార్డ్స్, ASO, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ॥కీ. బాయ్స్, (M/F) కావలెను, 8-12 గం.లు. Age:18-40y. Qly:0-డిగ్రీ, జీ.12-20 వేలు, జూబ్లీహిల్స్. ఫోన్: 9063239926, 9154219926. [H-779924]

■ ఆఫీస్ బాయ్ కావలెను @ సోమాజిగూడ, హైదరాబాద్. ఫోన్ : 7569041283. [HA-48711]

■ అర్జెంటుగా డెలివరీ బాయ్స్ కావలెను. సర్వే చేయుటకు మరియు టెలికాలర్స్ కావలెను. డైలీ 500/-. ఫోన్: 9398726019, 6300563010 [HA-10040]

■ మా ఒక్క రూ. వడ్డీ అప్పు పథకములు అమలు పరచి జీతం లేదా కమీషన్ పొందు స్త్రీ, పురుషులు వివరాలకు సంప్ర. సురభి నిలయం షాద్ నగర్. ఫోన్: 9502907465. [H-792574]

■ Required Tender Exe. Exp in GEM portal for Medical Eqp. MFG. @ Somajiguda - Hyd. WhatsApp CV to 7569041283. [WB-48714]

■ HR-Admin Operation DTP-Speed-60, Drivers, Office Boy (W.Vehicle) Security Guards for South Lalaguda Workshop, Qly. 10th pass 8hrs Salary 15K. Ph: 7569783139, 9493966889 [H-792698]

■ Wanted Tailor who can Stitch Western Garments for a Boutique in Banjara Hills with Excellent Finishing Ph: 9701601362. [HA-10035]

■ Urgently Wanted Female Computer Operator with Full Communication Skills, Contact: 9347644456. [HA-786783]

■ Wanted Operators - (15), Salary-15k, ESI + PF+ Accomidation, Qly: 10+, Ph: 9110783252 [HA-779937]

FACULTY TEACHERS

■ A Reputed School in L.B. Nagar, Primary/Upper Primary/ High School, Requires all Subject Teachers & Non-Teaching Staff. Contact : 7569610434 [HA-878]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

లిబర్టీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న సదానంద విజ్ఞప్తి చేశారు. ఈ నెల 18వ నుంచి వచ్చే ఫిబ్రవరి 16వ తేదీ వరకు కంటి పరీక్షల శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయిస్తుందన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్'

రహమత్‌నగర్: బోరబండ డివిజన్ రాజ్‌నగర్ సాయి బాబా ఆలయం వద్ద బీజేపీ నాయకులు శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించి సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులతో అక్కడ ముగ్గులు వేయించారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ నాయకులు లంకాల దీపక్ రెడ్డి, జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ, నియోజక వర్గ కన్వీనర్ కుంబాల గంగరాజు, ప్రేమ్ కుమార్, కృష్ణ మోహన్, విక్కీ, సంజీవ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

లిబర్టీ: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యేసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లిబర్టీ వద్ద ఉన్న మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక దయనీయ జీవితం గడుపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలని యేసురత్నం డిమాండ్ చేశారు.

నూతన కమిటీ నియామకం



ఎమ్మెల్యే గోపీనాథ్‌ను కలిసిన కమిటీ సభ్యులు

రహమత్‌నగర్: బోరబండ సైట్–1లోని షాహిద్ తుర్రెబాజ్ ఖాన్ కమ్యూనిటీ హాల్‌కు నూతన కమిటీని స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నియమించారు. అధ్యక్షురాలిగా సూర్యకళ, ఉపాధ్యక్షుడిగా ఎంఏ సత్తార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే యూసుఫొద్దీన్, కోశాధికారిగా షఫీయొద్దీన్, కార్యవర్గ సభ్యులుగా జహంగీర్‌అలీఖాన్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీదేవి, ఖాలిద్, శ్రీనాథ్‌రావు, సమియుద్దీన్ నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే గోపీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

శుభాకాంక్షలు



సీఎన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రహమత్‌నగర్: భోగి పర్వదినాన్ని రహమత్‌నగర్, బోరబండ డివిజన్లలో వైభవంగా జరుపుకున్నారు. రెండు డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ మోహన్, జయసింహ, సిరాజ్, విజయ్‌కుమార్, మన్సూర్, సింగారి శ్రీనివాస్ తదితరులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రహమత్‌నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయ్‌కిరణ్, రఘు, ఆర్కే, వెంకటేశ్‌యాదవ్, లింగమూర్తి, వేణు తదితరులు కలిసి కార్పొరేటర్ సీఎన్ రెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రూ.3 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లో మూతబడిన పాత హాస్టల్ భవనాలకు మరమ్మతులు పనులు ప్రారంభించనున్నారు. నాలుగేళ్ల క్రితం మూసివేసిన గోదావరి హాస్టల్ (ఏ–హాస్టల్), గత ఏడాదిగా మూతబడిన భగిరథ హాస్టల్(బీ–హాస్టల్) భవనాలను సుమారు రూ.3 కోట్ల వ్యయంతో మరమ్మతులు చేపటి విద్యుత్తు కోసం సోలార్‌షీట్లను అమర్చనున్నట్లు అధికారులు తెలిపారు. యూనివర్సిటీ క్యాంపస్ సైన్స్ కాలేజీ గణితశాస్త్రం విభాగం ఎదుట నున్న ఖాళీ స్థలంలో గార్డెన్‌ను ఏర్పాటు చేసి శతాబ్ది ఉత్సవాల పైలాన్ నిర్మాణం పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజీ భవనం మరమ్మతు పనులను కూడా త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

కనుల పండువగా గోదాదేవి కల్యాణం

- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- శ్రీవారి ఆలయాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత




బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని వెంకటేశ్వర ఆలయంలో..

బంజారాహిల్స్: ధనుర్మాసోత్సవంలో భాగంగా శనివారం శ్రీవారి ఆలయాల్లో శ్రీ గోదాదేవి, రంగనాథ స్వామివార్ల కల్యాణోత్సవాలు వేద మంత్రోచ్ఛారణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో అమ్మవారి కల్యాణ సందడి నెలకొంది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీనగర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గోదాదేవి కల్యాణం కనుల పండువగా సాగింది.

- ఉదయం సుప్రభాతసేవ, తిరువారాధన, అష్టోత్తర శతనామార్చన, తిరుప్పావై, సేవాకాలం, తీర్థ ప్రసాద గోష్ఠి ముగిశాక రంగనాథ స్వామిని భక్తుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపుగా కల్యాణ వేదికపైకి తీసుకొచ్చారు.
- అనంతరం వేద మంత్రోచ్ఛరణ మధ్య వైభవంగా గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు ఈ వేడుకను తిలకించి పులకించిపోయారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సుమారుగా 1200 మంది భక్తులు హాజరయ్యారని, భక్తజన సందోహాన్ని తిలకిస్తే ఇది శ్రీవిల్లిపుత్తూరు క్షేత్రమా అని అనిపించిందని ఆలయ ఈఓ ఎస్.లావణ్య తెలిపారు.

రోడ్ నం.14లో...

- బంజారాహిల్స్ రోడ్ నం,14 లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా విచ్చేయడంతో బంజారాహిల్స్ పరిసరాలన్నీ ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.
- కల్యాణ ఘట్టాన్ని అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఊరేగింపుగా అమ్మవారిని రంగనాథ స్వామివారిని వేదికపైకి తీసుకొచ్చారు. తలంబ్రాలు పోస్తున్న దృశ్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
- గత నెల 16 నుంచి జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవి కల్యాణం నిర్వహించారు.





శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కల్యాణం



రోడ్ నం. 14లోని ఆలయంలో భక్తులు

హరేకృష్ణా స్వర్ణ ఆలయంలో...



సాక్షి,సిటీబ్యూరో: బంజారాహిల్స్‌లోని హరేకృష్ణా స్వర్ణ ఆలయంలో శనివారం శ్రీ గోదాకృష్ణ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం చివరి రోజున లక్ష్మీదేవి అవతారమైన గోదాదేవి శ్రీకృష్ణుని రూపంలో ఉన్న శ్రీరంగనాథ స్వామిని వివాహం చేసుకున్న సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల అందజేత



విజేత టీంకు ట్రోఫీని అందజేస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్: పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన పీజేఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పీజేఆర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ పి.విజయారెడ్డి బహుమతులు అందజేశారు. విజేతగా నిల్చిన బోరబండ సిసి టీంకు రూ.25వేల నగదు ట్రోఫీ, రన్నరప్‌గా నిలిచిన నాయక్ సీసీ టీంకు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు.

వీహెచ్‌పీ నాయకుల ప్రత్యేక పూజలు

రహమత్‌నగర్: భోగి పర్వదినం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విశ్వకర్మ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బోరబండ డివిజన్‌లో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, తెలుగు సాంప్రదాయల్లో సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. సంక్రాంతిని ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పలువురు వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

ఇటు ముగ్గులు.. అటు పతంగులు



ముగ్గును పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి, శారద తదితరులు

హిమాయత్‌నగర్: ఇటు ముగ్గుల పోటీలు.. అటు పతంగుల పోటీలతో డివిజన్‌లో సందడి నెలకొంది. స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గులు వేసి వాట్సాప్ చేయాలని సూచించారు. దీంతో వాట్సాప్‌లో ముగ్గులు పంపిన వారి ఇళ్లకు మహిళా అధ్యక్షురాలు శారదతో పాటు కార్పొరేటర్ మహాలక్ష్మి శనివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి ఇంటి ముందు వేసిన ముగ్గును క్షుణ్ణంగా పరిశీలించి మార్కులు వేశారు. ఆకర్షనీయమైన ముగ్గు వేసిన వారికి త్వరలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పిల్లలకు, యువకులకు ఉచితంగా ఆమె పతంగులు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి కొద్దిసేపు పతంగులు ఎగురవేశారు.



జూబ్లీహిల్స్ రోడ్ నం. 45

కళ తప్పిన రోడ్లు!

బంజారాహిల్స్: సంక్రాంతి పండుగ సందర్భంగా గడిచిన మూడు రోజులుగా నగరవాసులు పల్లెలబాటపట్టారు. దీంతో నగరంలో శనివారం నుంచే రోడ్లపై జనసంచారం తగ్గడంతో బోసిపోయి కనిపించాయి. నిత్యం రద్దీగా కనిపించే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజగుట్ట, ఖైరతాబాద్ రహదారులపై వాహనాల రాకపోకలు తగ్గడంతో కళ తప్పాయి. కర్ఫ్యూ విధించారా అన్న రీతిలో రోడ్లు కనిపించాయి.



ఫిలింనగర్ రోడ్ నం.1



బంజారాహిల్స్ రోడ్ నం. 2

తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు

ఫిలింనగర్: మోతాదుకు మించి మద్యం తాగి వాహనం నడుపుతూ జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులకు దొరికిన ముగ్గురు వాహనదారులకు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. వివరాలు... జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో బోరబండకు చెందిన సెంట్రింగ్ వర్కర్ ఈ. రవికుమార్‌గౌడ్ పోలీసులకు పట్టుబడ్డాడు. ఆయనకు రెండు రోజుల జైలు, రూ. 2100 జరిమానా విధించారు. మస్తాన్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ రమేష్ నాయుడుకు ఆరు రోజుల జైలుతో పాటు । 2100 జరిమానా విధించారు. అయ్యప్ప సొసైటీకి చెందిన ఎం . ఆంజనేయరెడ్డికి నాలుగు రోజుల జైలుతో పాటు రూ.3300 జరిమానా విధించారు. ఈ నెల 13న నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 17 మంది పట్టుబడగా, ముగ్గురికి జైలు మిగతా వారికి రూ. 2100 చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ వినోద్‌కుమార్ తెలిపారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



జర్నలిస్టు కాలనీ చౌరస్తాలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

బంజారాహిల్స్: సంక్రాంతి పండుగకు పట్టణ ప్రజలు పల్లెలకు వెళ్లడంతో కాలనీలు, అపార్ట్‌మెంట్లు కొంత మేర బోసిపోయాయి. ఇదే అదునుగా దొంగలు తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడటం, ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని గొలుసుల స్నాచింగ్‌కు పాల్పడే అవకాశం ఉండటంతో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజగుట్ట, సైఫాబాద్, ఎస్ఆర్‌నగర్ పోలీసులు మూడు రోజుల ముందు నుంచే అప్రమత్తమయ్యారు. గస్తీ ముమ్మరం చేశారు, ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేస్తున్నారు. శనివారం కూడా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో పోలీసులు 11 చోట్ల వాహన తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనదారులను ఆపి వారి వద్ద ఉన్న పత్రాలను తనిఖీ చేశారు. అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. మరోవైపు కాలనీల్లో గస్తీ మరింత ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి అనుమానితుల కదిలికలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా, అపార్ట్‌మెంట్లలో అక్రమంగా చొరబడ్డా డయల్ 100కు కాల్ చేసి చెప్పాలని సూచించారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నజర్

హిమాయత్‌నగర్: నగరంలో కొద్ది రోజులుగా జరుగుతున్న చైన్, మొబైల్ స్నాచింగ్‌లను అరికట్టేందుకు పోలీసులు నడుం బిగించారు. ఇందులో భాగంగా నారాయణగూడ శాంతిభద్రతల పోలీసులు శుక్రవారం, శనివారాల్లో స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి సుమారు 40 వాహనాలపై కేసులు నమోదు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎస్ఐ షఫీ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద నంబర్ ప్లేట్ లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాల్సిందేనని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

తోటి వారికి సాయం చేయాలి



చీరలు పంపిణీ చేస్తున్న రూప

వెంగళరావునగర్: సమాజంలో ఉన్న ప్రతి మహిళ తమ తోటి మహిళకు తమకు తోచిన విధంగా సాయం చేయాలని, అప్పుడే ఐక్యత, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆర్ఎస్ఎస్ఎస్ సంఘటన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.రూప అన్నారు. స్థానిక జవహర్‌నగర్‌లో శనివారం రూప ఆధ్వర్యంలో దాదాపు 150 మంది నిరుపేద మహిళలకు, జీహెచ్ఎంసీ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు కళ, మహిళా మోర్చా కార్యదర్శి స్వప్న, నాయకులు జి.ధనుంజయ, అనిల, కావ్య పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో భోగి



భోగి మంటల వద్ద మహిళలు



బంజారాహిల్స్ రోడ్ నం. 9లో కాలనీవాసులు

బంజారాహిల్స్: నిప్పు రవ్వల కణకణలు.. ఎగిసిపడే మంటల భగభగలు... గజగజ వణికించే చలి పారిపోయేలా... మంచు తెరలు విడిపోయేలా.. ఆ మంటలో పాతకు స్వస్తి.. కొత్తకి స్వాగతం పలుకుతూ... వెచ్చదనం ముంగిట పిల్లలు, పెద్దల ఆనందోత్సాహం... వెరసి శనివారం తెల్లవారుజామున భోగి మంటలతో సంక్రాంతికి శ్రీకారం చుట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ప్రశాసన్‌నగర్, జర్నలిస్టు కాలనీ, నందినగర్, ఫిలింనగర్, ద్వారకాపురి కాలనీ, దుర్గానగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో భోగి మంటలు కనువిందు చేశాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా ఆట, పాటలతో గడిపారు.

వెంగళరావునగర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ, రహమత్‌నగర్, బోరబండ, వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలో భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామున భోగి మంటలు వేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సంక్రాంతి శోభ

కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌లు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయి. రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, పతంగుల సందడి కనిపించింది. సంక్రాంతి గొప్పదనం చాటిచెప్పేలా బంజారాహిల్స్‌లో కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు.







సంక్రాంతి వేడుకల దృశ్యాలు

మోదీకి ఆ సలహా ఇచ్చింది నేనే

ప్రపంచంలో ఉన్న తెలుగువారు నావల్లే స్థిరపడ్డారు: చంద్రబాబు



సాక్షి ప్రతినిధి, తిరుపతి: సంక్రాంతి పండుగకు సొంతూరు నారావారిపల్లెకు వచ్చిన చంద్రబాబు అక్కడా రాజకీయ ప్రసంగాలే చేశారు. భోగి మంట వేయడానికి అని చెప్పి వేకువజామునే రోడ్డుపైకి వచ్చి జీవో నంబర్ 1 ప్రతులను తగులబెట్టారు. మూడేళ్ల తరువాత స్వగ్రామానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయన.. శనివారం మీడియా సమావేశంలో సుదీర్ఘంగా మాట్లాడారు. జీ–20 సదస్సుల్లో ప్రధాని మోదీకి తాను సలహా ఇచ్చానని చెప్పిన చంద్రబాబు.. ఆ సలహా ఏమిటో చెప్పలేదు. 'అదే 2047.. వందేళ్ల స్వాతంత్య్ర ఉత్సవాలను జరుపుకోబోతున్నాం. రాబోయే 2047కు ప్రపంచంలోనే తెలుగు జాతిని నంబర్–1గా నిలుపుతాను. ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ స్థిరపడడానికి నేనే కారణం... నేను తీసుకొచ్చిన ఐటి రంగమే..' అంటూ మాట్లాడారు. దేశంలోనే మొదటిసారిగా జాతీయ రహదారిని తానే ఏర్పాటు చేశానని చెప్పారు. వంటింటికే పరిమితమైన మహిళలను ఉద్యోగాలకు పంపించిన పార్టీ టీడీపీ అని అన్నారు. అది భువనేశ్వరి ప్రోత్సాహంతో జరిగిందన్నారు.

వైమానిక దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి వికల్ప్

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: భారతీయ వైమానిక దళం, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్, సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్స్, గ్రేహౌండ్స్ బలగాలు దండకారణ్యంపై చేస్తున్న ఏరియల్ బాంబు దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధం కావాలని మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఆపరేషన్ హిడ్మా పేరుతో ఈనెల 11న వైమానిక దాడులు చేశారని, దీంతో కిష్టారం, పామేడు ప్రాంతాల్లోని గిరిజనులు భయంతో వ్యవసాయ పనులను కూడా వెళ్లడం లేదని పేర్కొన్నారు. పోలీసులు చేస్తున్న దాడులను ఎదుర్కొనేందుకు పీఎల్‌జీఏ శక్తివంచన లేకుండా పోరాడుతుందని తెలిపారు. పోలీసుల దాడులను అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కో రారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ వంటి ప్రత్యేక బలగాలు దేశ సరిహద్దుల్లోనే పోరాడాలి తప్ప ఆదివాసీలు, గిరిజనుల సమస్యల కోసం ఉద్యమించే మావోయిస్టు పార్టీపై కాల్పులు జరపడం తగదని హితవు పలికారు. వైమానిక దాడులను తక్షణమే నిలిపివేయకుంటే పీఎల్‌జీఏ, ఆర్‌పీసీ బలగాలు తగురీతిలో సమాధానం చెబుతాయని హెచ్చరించారు.

సంబరంలా సంక్రాంతి

- సీఎం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు
- సంప్రదాయ పంచెకట్టుతో హాజరైన ఏపీ ముఖ్యమంత్రి జగన్

మరిన్ని వివరాలు, వార్తలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి



జానపద గాయని కనకవ్వను ఆప్యాయంగా హత్తుకుంటున్న సీఎం వైఎస్ జగన్. చిత్రంలో సీఎం సతీమణి భారతి





భోగి మంట వెలిగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దంపతులు. చిత్రంలో చెవిరెడ్డి ● గోమాతను ఆప్యాయంగా నిమురుతూ...

సాక్షి, అమరావతి: సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం సంక్రాంతి సంబరాలు నేత్రపర్వంగా జరిగాయి. సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని, దేవుడి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలంటూ ఈ కార్యక్రమానికి వచ్చిన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వాతాతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంప్రదాయ దుస్తులతో హాజరైన సీఎం దంపతులను వేదపండితులు నుదుట తిలకం దిద్ది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిరువురూ జ్యోతి ప్రజ్వలన చేసి సంక్రాంతి సంబరాలను లాంఛనంగా ప్రారంభించారు. గోశాల లోని గోవులకు పూజచేసి దండలు వేసి వాటిని నిమురుతూ కొద్దిసేపు సంతోషంగా అక్కడ గడిపిన అనంతరం తులసి మొక్కకు నీళ్లుపోసి నమస్కరించుకున్నారు. అక్కడి వినాయకుడి గుడిలోనూ పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన భోగిమంటను కాగడాతో వెలిగించారు. హరిదాసుకు బియ్యం పోయడంతోపాటు పండ్లు కూరగాయలతో కూడిన స్వయంపాకాన్ని సమర్పించారు. గ్రామీణ సంక్రాంతి వేడుకల్లో ప్రధానంగా కనిపించే వివిధ కళాకారులను సీఎం ఆప్యాయంగా పలకరించారు. పిండివంటలను సీఎం దంపతులు రుచి చూశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శాస్త్రీయ నృత్య కళాకారుడు ఆనంద్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన 'శ్రీనివాస కల్యాణం' నృత్య రూపకాన్ని సీఎం వైఎస్ జగన్ దంపతులు ఆద్యంతం ఆస్వాదించారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో కొమ్మా ఉయ్యాల కోన జంపాల.. పాట పాడిన గాయని ప్రకృతిరెడ్డి, అదే సినిమాలో ఎత్తర జెండా.. పాట పాడిన హారిక నారాయణ్, జానపద గాయని కనకవ్వ తదితర కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎక్కడో తెలంగాణ మారుమూల గ్రామంలో ఉన్న నన్ను గుర్తించి పిలిపించిన సీఎం వైఎస్ జగన్ దీర్ఘకాలం సీఎంగా ఉండాలంటూ కనకవ్వ ఆశీర్వదించారు.

ఏపీ బరిలో తెలంగాణ పుంజు

▶ మొదటి పేజీ తరువాయి

పిల్లల నుంచి పుంజులను వేరుచేసి ప్రత్యేక ఆహారం, శిక్షణ ఇస్తారు. 6నెలలు వచ్చేవరకు గుంపుగా ఉంచిన పుంజులను వేరు చేస్తారు. గుడ్లు, రాగులు, నానబెట్టిన బాదం పప్పు, జీడిపప్పు, కిస్మిస్‌లు, మటన్ కీమా వంటివి ఆహారంగా పెడతారు.

కాళ్ల దృఢమయ్యేందుకు ఈత కొట్టిస్తారు. మసాజ్ చేస్తారు. కాస్త అటూఇటుగా ఏడాదిన్నర వయసు పుంజులను పందేలకు వినియోగిస్తారు. 'కాకి, నెమలి, డేగ, సీతువా, పచ్చకాకి, కోడిడేగ, అబ్రాసు, రసంగి డేగ' తదితర జాతుల కోళ్లను పోటీకి దింపుతారు. ఏపీ నుంచి పందెం రాయుళ్లు నవంబర్ నుంచే పుంజుల ఫారాలకు వస్తారు. పుంజుల బలం, ఆరోగ్యం, పంజా విసిరే వేగం, ఒంటిపై జుట్టు విచ్చుకునే తీరు వంటివాటిని బట్టి రూ.20 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ధర పలుకుతాయి.



బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్న పుంజులు



కోళ్లకు అందజేస్తున్న ప్రత్యేక దాణా

క్యూ కట్టిన హైదరాబాదీలు..

కోస్తా నుంచి సాక్షి ప్రతినిధి: సంక్రాంతి సెలవులతో హైదరాబాద్‌లో రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తే.. ఏపీలోని ఏలూరు, ఎన్టీఆర్, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కాకినాడ జిల్లాల్లో గ్రామాలకు వెళ్లే మార్గాలు కూడా ట్రాఫిక్‌తో నిండిపోయాయి. పెద్ద సంఖ్యలో హైదరాబాదీలు సంక్రాంతికి ఊరెళ్లడం ఒక కారణమైతే.. కోడి పందేలకు క్యూకట్టడం మరో కారణం ఏ బంకినీ (కోడి పందేలు నిర్వహించే ప్రాంగణం) పార్కింగ్‌లో చూసినా హైదరాబాద్, శివార్లలోని ప్రాంతాల వాహనాలే కనిపించాయి. ఆకివీడు సమీపంలో ఉన్న ఐభీమవరం బంకినీలో భారీ సందడి కనిపించింది. దీనికి సమీపంలో ఉన్న చెరుకుమిల్లితోపాటు గుడివాడ–భీమవరం మార్గంలో ఉన్న కాళ్ల, జువ్వలపాలెంలలోనూ బంకినీలు జనాలతో నిండిపోయాయి. కూచిపూడి, వెంప, భీమవరం, కొప్పాడ, పత్తేపురం, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, ఉండి, గణపవరం, తాడేపల్లిగూడెం చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి.

చెక్‌పోస్టులను దాటుకుని..

కోడి పందేలకు చెక్ పెట్టేందుకు పోలీసులు భారీగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం నుంచే వాహనాల తనిఖీ చేపట్టారు. కోడి పుంజులు, నగదుతో వెళ్తున్నవారిని అదుపులోకి తీసుకోవడం ప్రారంభించారు. అయితే స్థానిక యువకులు కొందరు.. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారి వాహనాల్లోని కోడి పుంజులను దొడ్డిదారిన చెక్‌పోస్టులు దాటిస్తూ, బంకినీల వద్దకు చేరుస్తూ కొంత సొమ్ము తీసుకున్నారు. దీనితో పందేలకు వెళ్లేవారికి అడ్డులేకుండా పోయింది.

173 రకాలతో విందు భోజనం

హైదరాబాద్ అల్లుడికి భీమవరం మామ అతిథి మర్యాద



సాక్షి, భీమవరం: గోదావరి వాసుల యాస, వారి అతిథి మర్యాదలు ఎక్కడివారికైనా ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ప్రధానంగా విందు భోజనాల విషయంలో గోదావరి జిల్లా వాసులకు ఎవరూ సాటిరారంటే అతిశయోక్తి కాదు. సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త తటవర్తి నాగభద్రిలక్ష్మీనారాయణ (బద్రి)–సంధ్య దంపతులు తమ అల్లుడు చవల పృథ్వీగుప్తాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 173 రకాల వంటలతో శనివారం విందు భోజనం పెట్టి అబ్బురపరిచారు. బద్రి తన కుమార్తె హారికను రెండేళ్ల కిందట హైదరాబాద్‌కు చెందిన పృథ్వీగుప్తాకు ఇచ్చి వివాహం చేశారు. హారిక పెళ్లయిన తర్వాత కోవిడ్ వంటి ఇబ్బందుల కారణంగా అల్లుడిని సంక్రాంతి పండుగకు తీసుకురాలేకపోయారు. ఈ ఏడాది అన్నీ అనుకూలించడంతో పండుగకు వచ్చిన అల్లుడికి వివిధ పిండి వంటలు, కూరలు, స్వీట్లు, ఐస్‌క్రీమ్‌ల వంటి 173 రకాల వంటలతో విందుభోజనం ఏర్పాటు చేశారు. వీటిలో రైస్ వంటల్లో సేమ్యదద్ధోజనం, పెసర పునుకుల పలావు, కొబ్బరి పలావు, కరివేపాకు రైస్‌తో పాటు పెసర వడలు, తమలపాకు బజ్జీ, వంకాయ బజ్జీ, స్వీట్స్‌లో శనగపప్పు బూరెలు, పాకం గారెలు, ఎర్రనూక హల్వా, బంగాళాదుంప పరమాన్నం, బెల్లం చక్కెర పొంగలి, ఆకు పకోడీ, చల్ల జంతికలు, కారబ్బూందీ, సగ్గుబియ్యం వడలు వంటి 30 రకాలు తయారు చేయించి వడ్డించారు. యాపిల్, అరటి పండ్లు, కమలాలు, పుచ్చకాయ, ద్రాక్ష వంటి పండ్లు, కొబ్బరి పొడుం, ధనియాల పొడి, కాజూ కారం, గుల్లశనగ పొడి, అప్పడాలు, కర్రపెండలం అప్పడాలు, ఆవిరి వడియాలు, ఆవ మిరపకాయలు, మర్వాడి మిరపకాయలు వంటి 21 రకాలు, తొమ్మిది రకాల బిర్యానీలు, 14 రకాల పచ్చళ్లు, 6 రకాల వేపుళ్లు, 4 రకాల పప్పు కూరలు, వివిధ రకాల ఆకు కూరలతో పాటు పలు రకాల ఐస్‌క్రీమ్స్ వడ్డించగా, వీటిలో ఎక్కువ శాతం ఇంటిలోనే ప్రత్యేకంగా తయారు చేయించడం విశేషం. వీటిని చూసి ఆశ్చర్యపోవడం అల్లుడు పృథ్వీగుప్తా వంతయింది.

నగర వార్తలు

క్లుప్తంగా

మాంజా చుట్టుకుని గాయపడ్డ కీర్తికి శస్త్ర చికిత్స

చైతన్యపురి: తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తుండగా పతంగి మాంజా మెడకు చుట్టుకుని తీవ్రంగా గాయపడిన బాలికకు శనివారం చింతల్‌కుంటలోని రెయిన్‌బో ఆసుపత్రి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. శుక్రవారం నాగోలు ఫ్లై ఓవర్‌పై నుంచి ఉప్పల్ వైపు వెళ్తుండగా గాలిపటం మాంజా కీర్తికి మెడకు, ఆమె తండ్రి వినయ్‌కుమార్ ముక్కుకు తగిలి గాయపడిన విషయం తెలిసిందే. మెడకు లోతుగా గాయం అయినందున ఆపరేషన్ చేయాల్సి వచ్చిందని, కీర్తి త్వరలో కోలుకుంటుందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నాగోలు ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పతంగి మాంజా ఎటునుంచి వచ్చింది అనేది గుర్తిస్తామని పోలీసులు తెలిపారు.

మానవ సేవే మాధవ సేవ

రామకృష్ణమఠం ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కార్మికులు, శానిటేషన్ సిబ్బందికి సన్మానం



స్వామీ వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామీ బోధమయానంద

కవాడిగూడ: మానవ సేవే మాధవ సేవని ప్రతి ఒక్కరూ నిరుపేదలను ఆదుకోవాలని రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద అన్నారు. రామకృష్ణమఠం ఆధ్వర్యంలో శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణమఠంలో శ్రీరామకృష్ణుల విశ్వజనీన దేవాలయంలో స్వామి వివేకానంద 161వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో పూజలు నిర్వహించారు.

- ఉదయం 5.30 గంటలకు సుప్రభాతం, మంగళహారతి, భజనలు, 6.30 కి దేవాలయ ప్రదక్షిణం, 7 గంటలకు విశేష పూజలు చేశారు. ఉదయం 10.30 గంటలకు హోమం నిర్వహించి 11.30కి స్వామి వివేకానంద జీవిత విశేషాలపై ప్రసంగించారు. స్వామీజీలు శితికంఠానంద, యోగేషానంద, పరిజ్ఞానసనంద, రామకృష్ణమఠం స్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందిని సన్మానించారు.

ఆగని నల్లాల దందా..!

- ఏళ్లుగా పాతుకుపోయిన గ్రీన్‌బ్రిగేడ్ కాంట్రాక్టర్లు..
- కొత్తవారిని రానీయకుండా మోకాలడ్డు..
- ప్రతి కనెక్షన్‌కు అదనంగా రూ.5 నుంచి రూ.10 వేల వసూలు..?
- వినియోగదారుల నిలువుదోపిడీ...



సాక్షి,సిటీబ్యూరో: నిబంధనలు ఎంత సరళించినా...నగర శివార్లలో నూతన నల్లా కనెక్షన్ల జారీలో అక్రమాలకు అడ్డూ ఆపూలేకుండా పోయింది. కనెక్షన్లు జారీచేసే పలువురు గ్రీన్ బ్రిగేడ్ కాంట్రాక్టర్లు వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఏళ్లుగా ఒకే ప్రాంతంలో పాతుకుపోయిన వీరు కొత్త వారిని ఈ విధుల్లోకి రాకుండా మోకాలడ్డుతున్నారు. పట్టణ మిషన్ భగీరథ, ఓఆర్‌ఆర్ ఫేజ్1,2, పథకాల కింద శివారు మున్సిపల్ సర్కిళ్లు, నగరపాలక సంస్థల పరిధిలోని కాలనీలు ,బస్తీల్లో ఇటీవల మంచినీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటైంది. దీంతో నూతన కనెక్షన్ల జారీ ప్రక్రియ వేగవంతమైంది. ఇదే క్రమంలో గృహవినియోగ కనెక్షన్(15 ఎంఎం సైజు),బల్క్ కనెక్షన్(20 నుంచి 25 ఎంఎం పరిమాణం)గల నల్లా కనెక్షన్ల ఏర్పాటుకు సంబంధించి వినియోగదారులు జలమండలికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నారు. ఆ తర్వాత క్షేత్రస్థాయి సిబ్బంది వారి నివాసాలకు వెళ్లి సాధ్యాసాధ్యాల నివేదిక(ఫీజిబిలిటీరిపోర్ట్)ను ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు. అనంతరం ఇంటి నిర్మాణ విస్తీర్ణం, అంతస్తులు, ప్రధాన పైపులైన్ నుంచి సదరు నివాసం ఉన్న దూరం, రోడ్‌కటింగ్ ఛార్జీలను పరిగణలోకి తీసుకుని నల్లా కనెక్షన్ ఛార్జీలు నిర్ణయిస్తారు. ఈ మొత్తం చెల్లించిన వారికి కనెక్షన్ ఏర్పాటుచేసే బాధ్యత గ్రీన్‌బ్రిగేడ్ కాంట్రాక్టర్లకు అప్పజెబుతారు. వీరికి క్షేత్రస్థాయి కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సహకరిస్తుండడంతో చేతివాటం చూపుతున్నారు. నిర్ణీత ఫీజులు చెల్లించిన వారి నుంచి సైతం ఒక్కో నల్లాకు అదనంగా రూ.5 నుంచి రూ.10 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు బోర్డు విజిలెన్స్ విభాగానికి ఇటీవల మళ్లీ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో జలమండలికి నిర్ణీత ఫీజులు చెల్లించని వారికి సైతం నల్లాలు ఏర్పాటు చేస్తూ కొందరు జీబీ కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నీటిమీటర్ల ఏర్పాటులోనూ చేతివాటం...

గృహవినియోగ నల్లాకు మీటరు ఏర్పాటుకు రూ.1200 వరకు ఉంటుంది. కానీ వినియోగదారుల నుంచి ఏకంగా రూ.2500 వరకు దండుకుంటున్నట్లు పలు శివారు ప్రాంతాల నుంచి జలమండలి కేంద్ర కార్యాలయానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇక 20 ఎంఎం పరిమాణం గల నల్లా మీటుకు రూ.3 వేలు కాగా..ఏకంగా రూ.5 నుంచి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నట్లు విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. జీబీ కాంట్రాక్టర్లు ఏళ్లుగా పాతుకుపోవడంతోపాటు వారి కుటుంబ సభ్యుల పేరిట పలు ఏజెన్సీలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మేనేజర్లు, డిప్యూటీజనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లతో సత్సంబంధాలుండడంతో వీరిపై చర్యలకు వారు వెనుకంజ వేస్తుండడంతో వీరి ఆగడాలు పెరిగిపోతున్నాయని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. గ్రీన్‌బ్రిగేడ్ కాంట్రాక్టర్ల ఆగడాలపై విజిలెన్స్ పోలీసులకు 9989998100, 9989992268 నెంబర్లకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని బోర్డు అధికారులు సూచిస్తున్నారు.

బ్యాంక్ గ్యారెంటీ పేరుతో మోసం

హర్షిత ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ కంపెనీకి రూ.37 లక్షలు టోకరా

హిమాయత్‌నగర్: బయో మైనింగ్ ద్వారా చెత్త వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే 'హర్షిత ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీకి ఇద్దరు వ్యక్తులు భారీ టోకరా వేశారు. బ్యాంక్ గ్యారెంటీ పేరుతో నకిలీ పత్రాలను సదరు కంపెనీకి ఇవ్వడంతో కంపెనీ టెండరు వేసింది. టెండర్ కాపీల్లో ఇచ్చిన పత్రాలు నకిలీవిగా గుర్తించిన మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 'హర్షిత ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ ప్రైవేటు లిమిటెడ్' కంపెనీని ఈ డీల్ నుంచి టెర్మినేట్ చేసింది. దీంతో తమ కంపెనీని, తమను ఇద్దరు వ్యక్తులు మోసం చేశారంటూ కంపెనీ డైరెక్టర్ ప్రజ్వల కరుణ శుక్రవారం రాత్రి నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చీటింగ్, ఫోర్జరీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. హిమాయత్‌నగర్‌లోని 'హర్షిత ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీ చాలా కాలంగా మునిసిపాలిటీల్లో బయో మైనింగ్ ద్వారా చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్ కాంట్రాక్ట్ చేస్తుంది. ఇటీవల కరీంనగర్, తిరుమలగిరి, కోదాడ, మిర్యాలగూడ, హాలియ, చందూర్, చిట్యాల, నల్లగొండ, నందికొండ, హుజూర్‌నగర్, దేవరకొండ తదితర మునిసిపాలిటీలు ఆన్‌లైన్ ద్వారా టెండర్లు పిలిచాయి. వీటికి కంపెనీ ఆన్‌లైన్ ద్వారా టెండర్ దాఖలు చేసింది. బ్యాంక్ గ్యారెంటీ తప్పనిసరంటూ మునిపాల్టీల నుంచి సమాచారం అందడంతో గంగసాని సందీప్‌రెడ్డి ద్వారా వరంగల్ శివనగర్‌కు చెందిన గోడిశాల నాగరాజును సంప్రదించారు. ఇందుకుగాను అతను రూ.50 లక్షలు డిమాండ్ చేశాడు. కంపెనీ నిర్వాహకులు పలు దఫాలుగా రూ.37లక్షలు చెల్లించారు. దీంతో నాగరాజు కలకత్తాలోని ఇండస్‌ల్యాండ్ బ్యాంక్ నుంచి తెచ్చిన గ్యారెంటీ పత్రాలను కంపెనీకి అందజేయగా వాటిని కంపెనీ నిర్వాహకులు ఆయా మునిసిపాల్టీలకు కంపెనీ అందజేశారు. నాలుగు మునిసిపాల్టీలు ప్రాసెసింగ్‌లో ఉండగా తమకు నకిలీ గ్యారెంటీ పత్రాలను ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కంపెనీని టెర్మినేట్ చేసింది. తమ కంపెనీని గోడిశాల నాగరాజు, సందీప్‌రెడ్డి అనే వ్యక్తులు మోసం చేశారని డైరెక్టర్ ప్రజ్వల కరుణ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన నారాయణగూడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఘంటసాలకు తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానం





గన్‌ఫౌండ్రీ: పద్మశ్రీ ఘంటసాల తెలుగు భాష ఉన్నంత కాలం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అన్నారు. శనివారం రవీంద్ర భారతిలో కళాదర్శిని ఆధ్వర్యంలో ఘంటసాల శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రస్తుతం తెలుగు సినీ సాహిత్యం కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. సినీ మాధ్యమం సమాజంపై ఎంతో ప్రభావాన్ని చూపుతుందని, ఈ విషయాన్ని సినీ పెద్దలు దృష్టిలో ఉంచుకుని సామాజిక స్పృహ, సందేశాత్మక చిత్రాలను నిర్మించాలని సూచించారు. ఘంటసాల గొప్ప గాయకుడు, అభ్యుదయవాది అని స్వతంత్ర ఉద్యమ సమయంలో 18 నెలల పాటు జైలు జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. నేటి యువతరాన్ని మేల్కొలిపి, వారిలో దేశభక్తి, ఆధ్యాత్మికతను పెంపొందించాలన్నారు. అనంతరం ప్రముఖ సినీ దర్శకుడు సాలూరి వాసురావు, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వీ గంగాధర శాస్త్రీలకు ఘంటసాల జీవన సాఫల్య పురస్కారాలను అందజేశారు. అంతకుముందు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్‌వీ సుబ్రమణ్యం, కళాపత్రిక సంపాదకులు, మహ్మద్ రఫీ, ఘంటసాల కోడలు పార్వతి. తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కేన్సర్‌పై విజయం


- టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్
- గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం



గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వార్షిక న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించిన అతిథులు

గచ్చిబౌలి: కేన్సర్‌పై విజయం సాధించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. కొత్తగూడలో గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవ వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా కేన్సర్ నిర్ధారణ చికిత్సలు చేయించుకుని అవసరమైన చికిత్స పొందితే కేన్సర్‌ను జయించవచ్చునన్నారు. గూగుల్ వైస్‌ప్రెసిడెంట్ చందుతోట మాట్లాడుతూ జీసీహెచ్ ఏఐ సాంకేతికతను స్వీకరించి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది భవిష్యత్‌లో ఆరోగ్య సంరక్షణ సేవలకు ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన పేర్కొన్నారు.గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ చిన్నబాబు మాట్లాడుతూ 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఏటా ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం గర్భాశయ కేన్సర్‌పై ఆయన అవగాహన కల్పించారు.అనంతరం గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ వార్షిక న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐజీ డాక్టర్ సుజాతరావు, డాక్టర్ ప్రమీలారాణి, సామాజికవేత్త సునీతాకృష్ణన్, ప్రజ్వల పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ కార్పొరేషన్ ఫౌండేషన్ డే



సాక్షి, సిటీబ్యూరో: ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నాంపల్లిలోని హెచ్‌ఏసీఏ భవన్ వేదికగా శనివారం సంస్థ 59వ ఫౌండేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ జనరల్ మేనేజర్ దీపక్ శర్మ మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1965లో తంజావూర్‌లో ప్రారంభమైనప్పటి నుంచి దేశ ఆహార భద్రతకు విశేష కృషి చేస్తుందన్నారు. భారత ప్రభుత్వం ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకంతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఆహారధాన్యాలను అందిస్తున్న ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత కార్యక్రమంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ డీజీఎం రోహిత్ గార్గ్, మాజీ భారతీయ ఫుట్‌బాల్ కెప్టెన్ విక్టర్ అమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

- వికారాబాద్ మీదుగా రైళ్ల సర్వీసుల దారి మళ్లింపు
- ప్రకటించిన సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ

సాక్షి, సిటీబ్యూరో: సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో వికారాబాద్ నుంచి తాండూరు మీదుగా సాగే రైల్వే సర్వీసులను దారి మళ్లిస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. శనివారం వికారాబాద్ మీదుగా కర్ణాటక వైపు వెళుతున్న గూడ్స్ రైలు కర్ణాటకలోని సులానీ వద్ద పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదానికి సంబంధించి సమగ్ర వివరాలు తెలియాల్సి ఉంది. గూడ్స్ రైలు పట్టాల తప్పడంతో ఆ మార్గంలో పలు రైళ్ల రాకపోకలను దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ , హుస్సేన్ సాగర్ , బీజాపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు దారి మళ్లించి సేవలను అందిస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు రైల్వే ప్రమాదంపై అధికారులు వెంటనే అప్రమత్తమై మరమ్మత్తులపై దృష్టి సారించారు.



● సంక్రాంతి

శుభాలకు వాకిలి

మన మహర్షులు ఏర్పరచిన పండుగలలో మనకు అత్యంత ప్రధానమైనది 'సంక్రాంతి.' మకర సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. పుష్ – అంటే పోషించటం, పుష్టిని కలిగించటం. సర్వప్రాణికోటికీ పుష్టిని కలిగించే పంటలు ఇంటికి వచ్చే పండుగ సంక్రాంతి పండుగ. మన దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలే కాక ఒకప్పుడు మన భారతదేశంలోని భాగాలే అయిన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, మలేషియా వంటి ప్రాంతాల్లో కూడా మకర సంక్రాంతిని జరుపుకుంటున్నారు.

'సం' అంటే 'సమ్యక్' – మంచి, చక్కని. 'క్రాంతి' అంటే మార్పు. సమ్యక్ క్రాంతి – సంక్రాంతి. 'సంక్రాంతి' లేదా 'సంక్రమణం' అంటే – 'చేరటం' అని అర్థం. మేషం మొదలైన పన్నెండు రాశులలో సంచరించే సూర్య భగవానుడు ముందున్న రాశి నుండి తరువాత రాశి లోనికి ప్రవేశించటమే సంక్రాంతి.

ప్రతి నెలలో సూర్యుడు రాశులు మారుతుంటాడు. అలా మేష సంక్రాంతి, వృషభ సంక్రాంతి, మిథున సంక్రాంతి మొదలైన పన్నెండు సంక్రాంతులు ఏర్పడతాయి. వాటిలో సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే పుణ్యకాలాన్ని'మకర సంక్రాంతి పండుగ' గా జరుపుకుంటున్నాం.

సూర్యుడు ఈ మకర రాశిలో ప్రవేశించటాన్నే ఎందుకు పెద్ద పండుగగా జరుపుకుంటున్నాం అంటే, వెలుగు ఎక్కువగా ఉండే దీర్ఘమైన పగళ్ళకూ, ఆరోగ్యాన్ని వృద్ధిపరిచే సుందరమైన, ఆహ్లాదకరమైన కాలానికి నాంది కాగల ఉత్తరాయణ పుణ్య కాలం ప్రారంభమవుతుంది కనుక. ప్రకృతి లో ఇది గొప్ప మార్పు. మన ఉత్తరాయణం ఆరు నెలలు దేవతలకు పగటి కాలం. అందువల్ల కూడా ఉత్తరాయణం అత్యంత పవిత్రమైన కాలం.

ఉత్తరాయణంలోనే మనం ఉపనయనాలు, వివాహాది శుభకార్యాలను జరిపిస్తాం. కనుకే ఉత్తరాయణం ప్రారంభంలో వచ్చే మకర సంక్రమణాన్ని'సంక్రాంతి పండుగ'గా జరుపుకుంటున్నాం. వెలుగుకు, జ్ఞానానికి సూచకమైన 'మకర సంక్రాంతి' మనకు పెద్ద పండుగ.

సాధారణంగా మనం పండుగలకు చాంద్ర మానాన్ని పాటిస్తాం. కనుక తిథులను బట్టి ఆయా పండుగలను జరుపుకుంటాం. కానీ సంక్రాంతి పండుగ మాత్రం సౌరమానం ప్రకారం జరుపుకుంటాం. కనుకే ప్రతి సంవత్సరం జనవరి 13, 14, 15, 16 తేదీలలోనే ఈ పండుగ మూడు రోజులు ఉంటాయి. తెలుగువారి ముఖ్య పండుగలలో ఒకటి సంక్రాంతి పండుగ. ఈ పండుగను భోగి, సంక్రాంతి, కనుమ అని మూడు రోజుల పండుగగా జరుపుకుంటాం. మన సనాతన సంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను, సామాజిక స్నేహను, నైతిక విలువలను తెలియజేస్తూ, ఆరోగ్యాన్ని కలిగించే, ఆయుష్షను వృద్ధిపరిచే ఎన్నో అంశాలతో కూడి ఉంటుంది ఈ పండుగ. ప్రకృతి, జీవుడు, దేవుడు, పశుపక్ష్యాదుల సమైక్యతను నిరూపిస్తూ, ఆధ్యాత్మికతను కలిగిన గొప్ప పండుగ సంక్రాంతి పండుగ.

మనది వ్యవసాయ ప్రధానమైన దేశం. ఏడాది పాటు కష్టపడి పని చేసిన ఫలితంగా ధాన్యపు రాశులు ఇంటికి వచ్చిన ఆనందంతో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. కొత్తధాన్యంతో పులగం, పొంగలి, పాయసం చేసి, శ్రీ సూర్యనారాయణ స్వామికి, ఇష్టదైవానికి, కుల దైవానికి నివేదన చేస్తారు.

ప్రతి సంక్రమణంలోనూ పితృతర్పణాలివ్వాలి, శ్రీ సూర్యనారాయణ స్వామికి అర్ఘ్యమివ్వాలి. అయితే అప్పుడు ఇవ్వలేకపోయినా, కనీసం ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి పండుగ రోజున అయినా సూర్యుని తప్పక ధ్యానించాలి, పూజించాలి, అర్ఘ్యమివ్వాలి. పితృతర్పణాలివ్వాలి, పితృదేవతలను స్తోత్రించాలి. ధాన్యం, ఫలాలు, వినసకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు గడలు, ఉదకుంభం మొదలైనవి దానమివ్వాలి. వీలున్న వారు గోదానం చెయ్యటం శ్రేష్ఠం.

మనం మనకు తొలి పండుగ అయిన ఉగాదినాడు ఎలా పంచాంగ శ్రవణం చేస్తామో, అలాగే సంక్రాంతి పండుగనాడు దైవజ్ఞుల ద్వారా సంక్రాంతి పురుషుని గురించి తెలుసుకోవాలి. ఈ ఏడాది సంక్రాంతి పురుషుడు ఎటువంటి ఆకార విశేషాలను కలిగి, ఏ రంగు దుస్తులు ధరించి, ఏ వాహనం మీద ఎక్కి వస్తాడో, దానినిబట్టి దేశ భవిష్యత్తు తెలుస్తుంది, దానివల్ల రాబోయే ఫలితాలను గుర్తించి తగిన విధంగా మెలగటానికి ప్రయత్నం చెయ్యాలి.

సంక్రాంతి రోజే జప తప దానాదుల నాచరించాలి. పండితులకు ధాన్యం, గోధుమలు, తిలలు, వస్త్రాలు, బంగారం, ధనం, కూరలు, పళ్ళు, ఉదకుంభం వంటి వాటిని దానమివ్వాలి. దానివలన ఆరోగ్యం, వర్చస్సు, ఆత్మ సంస్కారం, గ్రహదోష నివారణ జరుగుతాయి. పితృతర్పణాల వలన వంశాభివృద్ధి జరుగుతుంది.

సంక్రాంతి రోజున గంగిరెద్దులను అందంగా అలంకరించి, ఇంటింటికీ గంగిరెద్దు మేళం తెస్తారు. అందరూ గంగిరెద్దుకు నూతన వస్త్రాలు కప్పుతారు. సన్నాయి వాద్యకారులకు ధన, ధాన్య, వస్త్రాదులనిస్తారు.

సంక్రాంతి రోజున ఉదయమే శ్రీ మహావిష్ణు స్వరూపునిగా భావించబడే హరిదాసు తలపైన రాగి అక్షయ పాత్రను పెట్టుకుని, రెండు చేతులతో చిరతలు వాయిస్తూ, 'హరిలో రంగ హరీ' అంటూ గానం చేస్తూ వస్తాడు. హరి నామం గానం చేస్తూ సాతాని జియ్యరు కూడా వస్తాడు. ప్రజలు సాక్షాత్తు శ్రీహరే తమ ఇంటి ముంగిటికి వచ్చినంతగా ఆనందిస్తూ ఆ రాగి చెంబులో ధాన్యం పోస్తారు. డబ్బులిచ్చి సత్కరిస్తారు.

'అంబ పలుకు జగదంబ పలుకు, కంచి కామాక్షి పలుకు, కాశీ విశాలాక్షి పలుకు' అంటూ చేతిలో డమరుకం పట్టుకుని వాయిస్తూ, జోస్యం చెప్పటానికి బుడబుక్కలవాడు వస్తాడు.

ఈశ్వరుని వలె విభూతి రేఖలు నుదుటి మీద ధరించి, చేతిలో శంఖం పట్టుకుని ఓంకార నాదం చేస్తూ 'హర హర మహాదేవ' అంటూ శివ నామ సంకీర్తన చేస్తూ జంగమదేవర వస్తాడు.

వీరందరూ మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకలు. వీరందరినీ గౌరవిస్తూ, స్వయంపాకాలనిస్తూ, డబ్బులిస్తూ మన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిదీ. వీరందరూ మనందరినీ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో విలసిల్లమని ఆశీర్వదిస్తారు.

సంక్రాంతికి ఆంధ్రులు తమ ఇళ్ళల్లో బొమ్మల కొలువును ఏర్పాటు చేసి, బొమ్మలకు ప్రతీకగా పరమాత్మను ప్రార్థిస్తారు.బొమ్మలకు హారతిస్తారు, పేరంటం చేస్తారు. పిల్లలకు పప్పు బెల్లాలు, నువ్వుండలు పంచిపెడతారు. కొత్తగా పెళ్ళైన కూతుళ్ళను, అల్లుళ్ళను ఇంటికి పిలుస్తారు, విందు భోజనాలు, చీరసారె, అల్లుళ్ళకు కానుకలూ ఇచ్చి ఆనందిస్తారు. తెలంగాణ ప్రాంతంలో సంక్రాంతి రోజున నోము పడతారు. ముత్తైదువులను ఇంటికి పిలిచి సంక్రాంతి నోము పేరంటం చేస్తారు.

కనుమనాడు మనకు పాడి పంటలనిచ్చే గోవులను, ఎద్దులను, పుడమి తల్లినీ పూజిస్తారు. 'కనుమనాడు మినుము తింటే ఎనుమంత బలం వస్తుంది' అంటారు కనుక కనుమనాడు గారెలు, ఆవడలు చేసి దైవానికి నివేదించి భుజిస్తాం. పంటలు, సమృద్ధికి దోహదపడే, వ్యవసాయానికి సహకరించే ఎద్దులను గౌరవించే శుభ దినం కనుమ పండుగ.

ఈ విధంగా పుడమికీ, ప్రకృతికీ, మానవులకూ, గోవృషభాలకూ ఉన్న సంబంధాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ మకర సంక్రాంతి పండుగ. ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా, సామాజిక పరంగా భారత దేశ ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ 'మన సంక్రాంతి పండుగ'.

– డా. తంగిరాల విశాలాక్షి,
– సోమంచి రాధాకృష్ణ

సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు, యువకులు అత్యంత ఉత్సాహంగా గాలిపటాలను ఎగుర వేస్తారు. రంగురంగుల గాలిపటాలతో ఆకాశం పగలే అందమైన కదిలే చుక్కలతో ప్రకాశిస్తున్న భ్రాంతిని కలుగజేస్తుంది. గాలిపటం మనకు గొప్ప ఆధ్యాత్మిక సందేశాన్నిస్తుంది. దారం మన చేతిలో సవ్యంగా ఉన్నంతసేపే గాలిపటం ఆకాశంలో ఎగురుతుంది. అదుపు తప్పిందా, ఎగిరిపోతుంది. అదేవిధంగా మనం నైతిక విలువలు అనే పట్టులో మెలుగుతున్నంత కాలం సమాజాకాశంలో ఆనందంగా విహరించ గలుగుతాం. విలువలు తప్పితే పతనం తప్పదు. అన్న సత్యాన్ని బోధిస్తుంది.



సంక్రాంతి సంప్రదాయం

పదపదవె ఒయ్యారి గాలిపటమా...

సంప్రదాయాలను చెడగొట్టేవాళ్లు ఎప్పుడూ ఉంటారు. చైనా మాంజాలూ అనవసర పోటీలతో గాలిపటాలకు అడ్డంకులేర్పరుస్తుంటారు. నిజానికి గాలిపటం ఎగుర వేయడం చలికాలంలో మంచి వ్యాయామం. సంక్రాంతి వేళ ఖాళీ పొలాల్లో పతంగాలు ఎగురేస్తే వినోదమూ ప్లస్ డి విటమిన్. గాలిపటం చుట్టూ ఎన్నో జీవనసత్యాలు. అది ఆకాశాన్ని అందుకోమని అంటుంది. కాని సూత్రం సరిగా లేకపోయినా దారం చేజారినా తనలాగే జీవితమూ గిరికీలు కొడుతుందని హెచ్చరిస్తుంది. దేశంలో కైట్ ఫెస్టివల్స్ జరిగే సమయం ఇది. పిల్లలకు గాలిపటాలు చాలా ఇష్టం. సంక్రాంతి గాలిపటం ఒక పసిడి జ్ఞాపకం.

ఇప్పుడు ప్లాస్టిక్ షీట్‌తో గాలిపటాలు తయారు చేస్తున్నారుగాని ఒకప్పుడు గాలిపటం అంటే రంగు కాగితమే. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం, వంకాయ రంగు.... డార్క్ కలర్ కాగితాలతో తయారయ్యి, తోకలు తగిలించుకుని దుకాణాల్లో అమ్మకానికి పెట్టి ఉంటే వాటి అందమే వేరు. పిల్లలకు తమ ఇష్టానికి తగిన రంగు గాలిపటం దొరికేది. 'నీది ఎరుపు... నాది పచ్చ' అని తగాదాలు లేకుండా గుర్తుగా ఇళ్లల్లో దాచుకునేవారు. మైదానంలో, మిద్దెక్కి ఎగరేసేవారు. గాలిపటం సంపాదించడానికి అమ్మ, నాన్నల దగ్గర మారాము చేసేవారు. గాలిపటం, పతంగి, కైట్... పేరు ఏదైనా ఎగిరే కాగితం పిట్ట అది.

బాల్య కుతూహలం

గాలిపటం ఒక బాల్య కుతూహలం. తాను ఎగరలేకపోయినా తాను ఎగిరించగలడు అనే ఇగో సంతృప్తికి సంకేతం. పక్షిలా ఎగరలేని మనిషి పక్షితో సమాంతరంగా ఆకాశంలో గాలిపటం ఎగురవేసి అబ్బురపడ్డాడు. అలా ఎగరడానికి అవసరమైన సూత్రాన్ని కనుగొన్నాడు. కాలాన్ని కూడా గమనించాడు. మితిమీరిన ఎండల కాలం, వానల కాలం గాలిపటం ఎగురవేయడానికి అనువైనది కాదు. ఒకప్పుడు దీపావళి ముగిశాక... అప్పటి నుంచి మొదలయ్యి ఫిబ్రవరి వరకు గాలిపటాలు ఎగుర వేసేవారు. ఇప్పుడు మెల్లగా అది సంక్రాంతి సీజన్‌గా మారింది. దానికి కారణం పొలాలు కోత పూర్తయ్యి ఖాళీగా ఉంటాయి. పల్లెల్లో జనం విశ్రాంతిలో ఉంటారు. సీజన్ అనుకూలంగా ఉంటుంది. సంక్రాంతితో ఎండ మొదలవుతూ ఉష్ణం ఒంటికి తగులుతూ ఉంటుంది. అందుకని ఇది గాలిపటాల సీజన్‌గా మారింది. ఒక్క తెలుగుప్రాంతంలోనే కాదు... తమిళనాడు, రాజస్థాన్, గుజరాత్‌లలో కూడా సంక్రాంతి సమయంలో గాలిపటాలు ఎగురవేస్తారు. హైదరాబాద్‌లో ఈ క్రీడ విఖ్యాతం. గుజరాత్‌లో 'ఉత్తరాయణ్' పేరుతో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తారు.

ప్రతాప చిహ్నం

ఆధిక్య ప్రదర్శన చేయడం కూడా మనిషికి ఇష్టం. గాలిపటాలు ఎగురవేసి ఏది ఎక్కువ ఎత్తుకు ఎగిరితే ఆ ఎగరేసిన మనిషికి ఆ కాసేపు ఆధిక్యం వస్తుంది. 'కోయడం' కూడా ఈ ఆటలో ఒక ఆధిక్యప్రదర్శనే. ఎగురుతున్న గాలిపటాల మీదకు వెళ్లి తమ గాలిపటంతో (దారంతో/మాంజాతో) కోసి దానిని నేలకూల్చడం గొప్ప. రాను రాను ఇలా కోతకు గురికాని దారం కోసం అంటే ప్రత్యర్థులు దాడి చేసినా తెగని దారం కోసం రకరకాల ప్రయోగాలు, పదార్థాలు కలిపిన దారం తయారు చేసి నేడు పక్షులకు, మనుషులకు ప్రమాదకరంగా మారి గాలిపటాల ఆటకే చేటుకాలాన్ని తెచ్చారు కొందరు. ఈ ఆధిక్య ప్రదర్శను పక్కన పెడితే గాలిపటం ఎగురవేయడం ఎంతో ఆహ్లాదం కలిగించే ఆట.

గాలిపటం పాటలు

గాలిపటం పాటలు సినిమాల్లో చాలా ఉన్నాయి. 'తోడికోడళ్లు'లో 'గాలిపటం గాలిపటం రయ్యిన ఎగిరే గాలిపటం' అని అక్కినేని పాడతాడు. 'కులదైవం' సినిమాలో హీరో చలం 'పద పదవే ఒయ్యారి గాలి పటమా' పాడితే నేటికీ అది హిట్ పాటగా ఉంది. 'చంద్రముఖి'లో 'చిలుకా పద పద మైనా పద పద' అని రజనీకాంత్ కూడా గాలిపటాలు ఎగురవేస్తాడు.

గాలిపటంలో తత్త్వం కూడా మనిషి వెతికాడు. అదను మరిస్తే జీవితం తెగిన గాలిపటం అవుతుందని గ్రహించాడు. ఎంత ఎత్తుకు ఎగిరినా దారం లాంటి ఆధారం తప్పక ఉండాలని గ్రహించాడు. గాలిపటంలా మిడిసి పడకూడదని, చివరకు దానిలాగే నేలకు దిగాల్సి వస్తుందని బుద్ధి చెప్పుకున్నాడు.

అపశ్రుతులు లేకుండా

గాలిపటం మన దృష్టిని పైన ఉంచుతుంది. ముందు వెనుకా చూడ వీలు కల్పించదు. అందుకే పిల్లల చేత మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయించాలి. లేదా రెయిలింగ్ ఉన్న మిద్దెల మీదే ఎగుర వేయించాలి. గోడలు ఎక్కనివ్వరాదు. తెగిన గాలిపటాల కోసం కరెంటు స్తంభాల దగ్గరకు వెళ్లనివ్వరాదు. దారం వదిలేప్పుడు వేలు తెగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ●

మేకప్



ట్రెడిషనల్ లుక్

పండగ రోజున సంప్రదాయ దుస్తులతో ప్రత్యేకంగా కనిపిస్తూ సందడి చేస్తారు. అదేవిధంగా మేకప్ కూడా ప్రత్యేకంగా ఉంటే లుక్ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. రోజంతా మేకప్‌తో ఫ్రెష్ లుక్‌లో కనిపించాలంటే ఎంపిక చేసుకునే సాధనాలలోనూ జాగ్రత్త వహించాలి.

■ బ్లష్

సంప్రదాయ దుస్తులు ధరించినప్పుడు ఎక్కువ మేకప్ వేసుకోవడం కాస్త కష్టమే. అయితే, ట్రెడిషనల్‌గా నేచురల్ లుక్ కావాలంటే బ్లష్ అప్లై చేసుకోవచ్చు. ఫెయిర్‌గా ఉన్నవారు బ్లష్‌తో వారి ముఖారవిందాన్ని మరింతగా మెరిపించుకోవచ్చు. బ్లష్ అప్లై చేసిన తర్వాత రెగ్యులర్ ఫౌండేషన్‌తో టచ్ అప్ చేయాలి.

■ హైలైటర్

ధరించిన దుస్తులు ప్రకాశవంతమైన రంగులో ఉంటే, దానితో ప్రత్యేకంగా కనిపించడానికి లైట్ మేకప్ ఉత్తమంగా ఉంటుంది. ఇది న్యూడ్ ఐషాడో, లిప్‌స్టిక్‌తో పాటు చాలా తేలికపాటి బేస్ ఉంటుంది. దీనికోసం లైట్ హైలైటర్‌ని ఉపయోగించవచ్చు.

■ మెరిసే కనుబొమ్మ

గ్లిట్టర్ ఐషాడో ఎంపిక పండుగ రోజున ఉత్తమ ఎంపిక. సంప్రదాయ రూపాన్ని అధునాతనంగా మార్చడానికి దీన్ని ప్రయత్నించవచ్చు. జరీ అంచు దుస్తులు ధరిస్తారు కాబట్టి బంగారు లేదా వెండి షిమ్మర్ ఐషాడో వేసుకుంటే ముఖ కాంతి మరింతగా పెరుగుతుంది.

■ మాట్ లుక్

చాలా మంది సినీ తారలు మాట్ లుక్ మేకప్‌ని అనుసరిస్తారు. దీంతో చీర లేదా మరేదైనా సంప్రదాయ వేషధారణలో వారు మరింత అందంగా కనిపిస్తారు. మ్యాట్ లుక్ చర్మాన్ని ప్రకాశవంతంగా, సహజంగా కనిపించేలా చేస్తుంది. అయితే ఈ మేకప్ వేసుకునే ముందు చర్మ తత్వం గురించి తెలుసుకోవాలి.

■ డార్క్ లిప్ స్టిక్

డార్క్ లిప్‌స్టిక్ మీ మేకప్‌ను మరింత అందంగా మారుస్తుంది. పండగరోజుల్లో సాధారణంగా బ్రైట్‌గా ఉండే దుస్తులను ధరిస్తారు కాబట్టి అప్పుడు ముదురు రంగు లిప్‌స్టిక్ ఎంపిక ధరించిన దుస్తులకు తగిన విధంగా ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్లో మాట్ లిప్‌స్టిక్ షేడ్స్ కూడా బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి.

ముగ్గు ముచ్చట



19 చుక్కలు
3 వరసలు
3 వచ్చేవరకు



బి.శశికళ,
బాలాజీనగర్,
నెల్లూరు



23 చుక్కలు
3 వరుసలు
సరిచుక్క
3 వచ్చేవరకు



బి.నాగలక్ష్మి,
జిడిసి, వనపర్తి



టాప్.. నిజామాబాద్ ఆఖరున ఆదిలాబాద్

దాదాపుగా ముగిసిన వానాకాలం ధాన్యం సేకరణ

- లక్ష్యం 1.12 కోట్ల మెట్రిక్ టన్నులు... ఇప్పటివరకు సేకరించింది 63.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 5.85 ఎల్ఎంటీ సేకరణ
- రాష్ట్రంలో భారీ ఎత్తున ప్రైవేటు వ్యాపారులకు తరలిన ధాన్యం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వానాకాలం ధాన్యం సేకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఈ సీజన్‌లో 1.12 కోట్ల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటివరకు 63.20 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) ధాన్యాన్ని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ కారణంగా.. దాదాపు 65 లక్షల టన్నులకు మించి సేకరణ జరిగే అవకాశం కనిపించడం లేదు. ముప్పావువంతుకుపైగా జిల్లాల్లో ధాన్యం సేకరణ పూర్తయింది. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా ధాన్యాన్ని సేకరించగా, అతితక్కువ సేకరణలో ఆదిలాబాద్ నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 7,015 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 6,100 కేంద్రాలను ఇప్పటికే మూసివేశారు. వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో ఈనెల 20 వరకు కొంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంది.

రెండు, మూడు స్థానాల్లో కామారెడ్డి, నల్లగొండ

రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా, అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇప్పటివరకు రూ.1,204.36 కోట్ల విలువైన 5,85,661 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేశారు. మూడేళ్లుగా పౌరసరఫరాల సంస్థ నిజామాబాద్‌లోనే అత్యధికంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. ఆ తరువాత స్థానాల్లో 4,75,082 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రెండోస్థానంలో కామారెడ్డి జిల్లా ఉండగా, 4,11,827 మెట్రిక్ టన్నులతో మూడోస్థానంలో నల్లగొండ జిల్లా ఉంది. 2,198 మెట్రిక్ టన్నులతో ఆఖరున ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఈ జిల్లాలో వరిసాగు అతితక్కువగా ఉండడమే అందుకు కారణం.

ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం

రాష్ట్రంలో ధాన్యం సేకరణకు పట్టాదారు పాస్ పుస్తకంతోపాటు ఆధార్, ఫోన్ నంబర్ అనుసంధానం చేయడంతో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈ పరిస్థితుల్లో చాలా జిల్లాల్లో రైతులు ధాన్యాన్ని ప్రైవేటు మిల్లర్లకు, వ్యాపారులకు విక్రయించుకున్నారు. నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట వంటి జిల్లాల్లో నాణ్యమైన సన్న ధాన్యాన్ని మిల్లర్లు కల్లాల మీదే కొనుగోలు చేసి, బియ్యంగా మరపట్టించి విక్రయించారు. అగ్గువకో, సగ్గువకో తక్షణమే నగదు వస్తుండటంతో రైతులు కూడా ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు భారీ ఎత్తున విక్రయించారు. దీంతో కొనుగోలు కేంద్రాలకు రావలసిన ధాన్యం తగ్గింది. 30 లక్షల టన్నులకు పైగా ధాన్యం ప్రైవేటు వ్యాపారుల ద్వారా బహిరంగ మార్కెట్‌కు తరలినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు రూ.13 వేల కోట్లకు పైగా విలువైన ధాన్యాన్ని సేకరించగా, రూ.12,430 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసినట్లు ఓ అధికారి తెలిపారు.


ముగ్గులు వేస్తున్న జెన్నిఫర్ లార్సన్. చిత్రంలో దీపికారెడ్డి

ముగ్గులు వేసి.. మురిసిపోయి

సంక్రాంతి వేడుకల్లో అమెరికన్ కాన్సుల్ జనరల్ సందడి

బంజారాహిల్స్ (హైదరాబాద్): ప్రముఖ నృత్యకారిణి, తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి నివాసంలో శనివారం సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి. జూబ్లీహిల్స్ రోడ్ నం.72లోని దీపికారెడ్డి నివాసంలో జరిగిన ఈ వేడుకలకు హైదరాబాద్‌లో యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ హాజరై సందడి చేశారు. దీపికారెడ్డి ఆమెకు సంప్రదాయబద్ధంగా తిలకందిద్ది ఇంట్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెన్నిఫర్ రంగవల్లులు వేసి మురిసిపోయారు. సంక్రాంతి ప్రత్యేక వంటకాలైన అరిసెలు, సకినాలు, పొంగల్ రుచిచూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దీపికారెడ్డి శిష్యబృందం సంక్రాంతి నేపథ్యంగా నిర్వహించిన నృత్యరూపకాన్ని ఆమె తిలకించారు. సంక్రాంతి పర్వదినాన్ని ఎలా జరుపుకుంటారో తెలియజేస్తూ.. ముగ్గులు, భోగి మంటలు, భోగి పండ్లు, సంక్రాంతి, కనుమ విశిష్టతలపై ఈ నృత్యరూపకం కొనసాగింది. 3 గంటలపాటు జెన్నిఫర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం శాస్త్రీయ నృత్య ముద్రలను అభినయించారు. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జెన్నిఫర్ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. మన పండుగలను తెలుసుకునేందుకు ఆమె చూపిన ఉత్సాహం మరువలేనిదని ఈ సందర్భంగా దీపికారెడ్డి వెల్లడించారు. తమ ఇంట్లోకి వచ్చేక్రమంలో చెప్పులను బయట విడిచి రావడమే కాకుండా బొట్టు పెడుతుండగా దానిని ఆనందంతో ఆస్వాదించి పండుగలో నిమగ్నమైన తీరు ఆకట్టుకుందని ఈ సందర్భంగా దీపికారెడ్డి తెలిపారు.

క్లుప్తంగా...

ప్రజల్లో సంక్రాంతి సంతోషం నింపాలి: గవర్నర్ తమిళిసై



సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పంట చేతికి వచ్చిన సమయంలో జరిగే ఈ పండుగ ప్రతీ ఒక్కరిలో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ, కొత్త వస్త్రాలతో పిల్లాపాపలంతా సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోరారు.

సంక్రాంతి ఆనంద సిరులు కురిపించాలి: రేవంత్



సాక్షి, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనంద సిరులు కురిపించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంజయ్ శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి విశ్వమంగళ దినమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చి ఎనిమిదేళ్లయినా, ధనిక రాష్ట్రం అప్పుల తెలంగాణగా మారినా ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రాలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజలకు టీటీడీపీ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులు పండించిన ధాన్యం ఇంటికి చేరిన సందర్భంలో సంతోషంగా, సంబరంగా పండుగ జరుపుకోవాలని శనివారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే సంక్రాంతిని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

'స్మాల్ క్రెడిట్-బడ్డీ క్యాష్' యాప్‌ను నమ్మొద్దు

మోసపూరితమైనదని ప్రకటించిన పోలీసులు



సాక్షి, హైదరాబాద్: ఆన్‌లైన్ లోన్‌యాప్‌ల దురాగతాలు కొనసాగుతూనే ఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు చాలామంది యువత, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు ఈ లోన్‌యాప్‌లకు చిక్కుకుంటున్నారు. తమకు తెలియకుండానే ఈ యాప్‌లకు వ్యక్తిగత సమాచారం, ఇతర వివరాలు ఇస్తున్నారు. అప్పు తీర్చిన తర్వాత కూడా ఈ యాప్ నిర్వాహకులు అదనపు డబ్బు కోసం మానసికవ్యథకు గురిచేస్తున్నారు. అయితే, ఇదే తరహాకు చెందిన ఒక యాప్ గురించి తెలంగాణ సైబర్ క్రైం పోలీసు విభాగం హెచ్చరిక జారీ చేసింది. 'స్మాల్ క్రెడిట్-బడ్డీ క్యాష్'యాప్ మోసపూరితమైందని సైబర్ క్రైం కోఆర్డినేషన్ ట్విట్టర్ ఖాతాలో ఓ పోస్టును పెట్టింది. 'ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే మీ వ్యక్తిగత వివరాలు దొంగిలించి, మిమ్మల్ని బెదిరించి మీ దగ్గర నుంచి డబ్బులు కాజేస్తారు'అని ఆ ట్వీట్‌లో సైబర్ క్రైం పోలీసులు పేర్కొన్నారు. సైబర్ క్రైం ఫిర్యాదులకుగాను 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని వారు సూచించారు.

వ్యవసాయం పండుగైన నాడే సంపూర్ణ సంక్రాంతి

భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ వ్యవసాయ రంగంలో సాధించిన విప్లవాత్మక ప్రగతి స్ఫూర్తితో యావత్ దేశ రైతాంగానికి వ్యవసాయం పండుగైన నాడే భారతదేశానికి సంపూర్ణ క్రాంతి చేకూరుతుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని దేశ, రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. పంటపొలాల నుంచి ధాన్యపు రాశులు ఇళ్లకు చేరుకున్న శుభసందర్భంలో రైతన్న జరుపుకునే సంబురమే సంక్రాంతి పండుగని, నమ్ముకున్న భూతల్లికి రైతు కృతజ్ఞతలు తెలుపుకునేరోజే సంక్రాంతి పండుగ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పునరుజ్జీవింప చేసేందుకు చేపట్టిన కార్యాచరణతో తెలంగాణ పల్లెలు పచ్చని పంటపొలాలు, ధాన్యరాశులు, పాడి పశువులు, కమ్మని మట్టివాసనలతో సంక్రాంతి శోభను సంతరించుకుని వైభవోపేతంగా వెలుగొందుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయరంగ బలోపేతానికి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఇప్పటివరకు రూ.2,16,000 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని, రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న నిబద్ధతకు ఇది తార్కాణమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి కోటీ 31 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్న సాగు విస్తీర్ణం, ఇప్పుడు 2 కోట్ల 4 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకుంటే జీవితానికి ఢోకా లేదనే విశ్వాసం తెలంగాణ రైతుల్లో తొణికిసలాడుతున్నదని, దీన్నే దేశ రైతాంగంలో పాదు కొల్పుతామని స్పష్టం చేశారు. ఈ దిశగా యావత్ భారత ప్రజల సహకారం, సమష్టి కృషితో దేశ వ్యవసాయరంగంలో గుణాత్మక అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా మకర సంక్రాంతి పండుగను సుఖసంతోషాలు, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతీ ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు.

పర్యాటక, విద్యారంగాల్లో సహకరించండి

శ్రీనివాస్‌గౌడ్‌ను కోరిన మారిషస్ ప్రతినిధులు



సాక్షి, హైదరాబాద్: మారిషస్‌లో స్థిరపడిన తెలుగు ప్రజల కోసం సాంస్కృతిక, పర్యాటక, విద్యారంగాల్లో అవకాశాలపై సహకారం అందించాలని మారిషస్ తెలుగు మహాసభ ప్రతినిధులు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కోరారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మారిషస్ తెలుగు మహాసభ సంఘం, తెలుగు కల్చరల్ ట్రస్ట్, తెలుగు స్పీకింగ్ యూనియన్ ప్రతినిధులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. మారిషస్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడులకు ముఖ్య అతిథిగా రావాలని వారు మంత్రిని కోరారు. అనంతరం మారిషస్ తెలుగు మహాసభల లోగోను మంత్రి ఆవిష్కరించారు. మారిషస్ ప్రతినిధుల విజ్ఞప్తిపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ పెంటయ్య, ధరంరాజ్ నారాయణస్వామి, హెవీన్ గురయ్య, రాజేంద్ర అప్పలస్వామి పాల్గొన్నారు.

దావోస్‌కు కేటీఆర్ బృందం

ప్రపంచ ఆర్థికవేదిక సమావేశాలకు ఐదోసారి



సాక్షి, హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు నేతృత్వంలో అధికారుల బృందం శనివారం రాత్రి బయలుదేరి వెళ్లింది. నేడు జూరిచ్‌కు చేరుకోనున్న కేటీఆర్ బృందం రోడ్డు మార్గంలో దావోస్‌కు చేరుకుంటుంది. 2018లో తొలిసారిగా తెలంగాణ నుంచి దావోస్‌కు ప్రతినిధులు వెళ్లగా 2019, 2020, 2022లోనూ హాజరయ్యారు. దావోస్ సమావేశాలకు తెలంగాణ నుంచి ప్రత్యేక బృందం వెళ్లడం ఇది ఐదోసారి కావడం గమనార్హం. ప్రతీ ఏటా జనవరిలో వరల్డ్ ఎకనామిక్ సమావేశాలు జరగనుండగా కోవిడ్ పరిస్థితుల్లో గత ఏడాది మేలో జరిగాయి. 'కో ఆపరేషన్ ఇన్ ఫ్రాగ్మెంటెడ్ వరల్డ్' నినాదంతో జరిగే ఈ ప్రతిష్టాత్మక సదస్సు ఆల్‌పైన్ పర్వత సానువుల్లో సముద్రమట్టానికి 1,500 మీటర్ల ఎత్తున ఉన్న విడిది పట్టణం దావోస్ ఆతిథ్యమిస్తోంది. కాగా దావోస్‌లో ఏర్పాటయ్యే తెలంగాణ పెవిలియన్‌లో పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలకు చెందిన అధినేతలతో భేటీకావడంతో పాటు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో భాగంగా జరిగే రౌండ్ టేబుల్ భేటీల్లో కేటీఆర్ పాల్గొంటారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి తెలంగాణకు పెట్టుబడులు రాబట్టడం ద్వారా ప్రైవేటు రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం లక్ష్యంగా కేటీఆర్ ప్రసంగాలు, భేటీలు ఉంటాయి.

విషపునీరు తాగి 43 పశువులు మృతి

నల్లగొండ జిల్లాలో ఘటన

నాంపల్లి: నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మేళ్లవాయిలో పురుగుమందు కలిసిన నీరు తాగి శుక్రవారం వరకు 30 పశువులు చనిపోగా శనివారం వాటి సంఖ్య 43కు చేరింది. నేరడుకొమ్ము మండలం కాచరాజుపల్లికి చెందిన కృష్ణయ్య, బుచ్చయ్య సోదరులకు పశువుల పెంపకమే జీవనాధారం. తమ ప్రాంతంలో పశుగ్రాసం దొరకని సమయాల్లో మందను ఇతర ప్రాంతాలకు తోలుకుని వెళ్తుంటారు. ఇదే క్రమంలో సోదరులిద్దరితోపాటు మరో ఎనిమిది మంది 250 పశువుల మందను మేపుకుంటూ నాలుగు రోజుల క్రితం నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామానికి వచ్చారు. అక్కడ పొలాల్లోంచి వదిలిన పురుగుమందున్న నీటిని తాగిన కొన్ని పశువులు మృత్యువాతపడుతున్నాయి. నాలుగు రోజుల వ్యవధిలోనే 43 పశువులు మృతిచెందడంతో స్థానిక పశువైద్యాధికారుల సమాచారం మేరకు జేడీ యాదగిరి, ఏడీ విశ్వేశ్వర్‌రావు, ఇతర అధికారులు శనివారం మేళ్లవాయి గ్రామాన్ని సందర్శించారు. ఆ పశువుల శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్ ల్యాబ్‌కు పంపారు. అయితే, పశువులకు ఎలాంటి వ్యాధులు సోకలేదని, క్రిమిసంహారక నీటిని తాగడంతోనే మృతి చెందాయని ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. 'పశువులను మేపుకుని జీవనం సాగిస్తున్నాం. పశువుల మృతితో రూ.లక్షల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి'అని పశువుల కాపరులు నేతాళ్ల కృష్ణయ్య, లింగమ్మ కోరారు.

బ్లూటూత్‌తో వచ్చాను మారాజా..

సంక్రాంతి వేళ ట్రెండ్ మార్చిన తుపాకీ రాముడు



బొమ్మలరామారం: మారాజ.. మారాజ.. అంటూ చేతిలో తుపాకీతో, మాటల గారడీ చేస్తూ సంక్రాంతి వేళ భిక్షాటన చేస్తూ సందడి చేసే తుపాకీ రాముడు నేడు ట్రెండ్ మార్చాడు. పోలీస్ ఆఫీసర్‌లాంటి ఖాకీ యునిఫాం, చేతిలో కట్టె తుపాకీ, నెత్తికి టోపీ, నల్లరంగు బూట్లను ధరించే తుపాకీ రాముడు ఇప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ కొత్త అవతారమెత్తాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన మిరాల రాములు సంచార జాతికి చెందిన వ్యక్తి. 42 ఏళ్లకు పైగా తుపాకీ రాముడి వేషధారణతో సంక్రాంతి సమయంలో భిక్షాటన చేస్తున్నాడు. ఇన్నేళ్లుగా నోటితో గారడీ మాటలు చెబుతూ భిక్షాటన చేసిన రాముడు నేడు ఆధునిక టెక్నాలజీని సైతం వినియోగించుకుంటున్నాడు. వయసు మీద పడడంతో తన మాటలను రికార్డు చేసి బ్లూటూత్ స్పీకర్ సాయంతో జనానికి వినిపిస్తున్నాడు. తనలాంటి వారిని కళాకారుల జాబితాలో చేర్చి ప్రభుత్వం పింఛన్ ఇస్తే బాగుంటుందని రాములు కోరాడు.

గోదాదేవి కల్యాణంలో సీఎస్ శాంతికుమారి


పట్టువస్త్రాలు తీసుకొస్తున్న సీఎస్ శాంతికుమారి

యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం రాత్రి జరిగిన గోదాదేవి- శ్రీరంగనాథుల కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పాల్గొన్నారు. గోదాదేవి- శ్రీరంగనాథులను అలంకరించి తిరువీధుల్లో ఆచార్యులు ఊరేగించగా.. సీఎస్ శాంతికుమారి దంపతులు, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, యాదాద్రి భువనగిరి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఆలయ ఈవో గీతారెడ్డి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో ముందు నడిచారు. ఆలయ ముఖ మండపంలో జరిగిన కల్యాణ వేడుకను తిలకించారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారి యాదాద్రి క్షేత్రానికి వచ్చిన శాంతికుమారికి ఆచార్యులు, ఈవో గీతారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ట అలంకార మూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సీఎస్ దంపతులకు ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, ఈవో గీతారెడ్డి లడ్డూ ప్రసాదం అందజేశారు.

ఆ రిజిస్ట్రేషన్లు చెల్లవు

పిటిషన్లు పెండింగ్ ఉన్నప్పుడు అది సాధ్యం కాదన్న హైకోర్టు

- ఆస్మాన్ జాహి కుటుంబ ఆస్తుల వ్యవహారంలో రిసీవర్ కమ్ కమిషనర్ నియామకం
- మార్చిలోగా నివేదిక సమర్పించాలని రిజిస్ట్రీకి ఆదేశం
- మార్చి 23కు తదుపరి విచారణ



సాక్షి, హైదరాబాద్: కోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పుడు రిజిస్ట్రేషన్లు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. ఆస్మాన్ జాహి కుటుంబానికి హైదరాబాద్ పరిసరాల్లో రూ.వందల కోట్ల విలువైన భూములను గుర్తించేందుకు రిసీవర్ కమ్ కోర్టు కమిషనర్‌ను హైకోర్టు నియమించింది. పైగా భూములను గుర్తించి నివేదిక సమర్పించేవరకు రిజిస్ట్రేషన్లు, అభివృద్ధి ఒప్పందాలకు అనుమతించలేమని తెలిపింది. రిసీవర్ నుంచి నివేదిక అందాక తుది డిక్రీని ప్రకటిస్తామని పేర్కొంది. హైకోర్టులో ఉన్న సీఎస్ 7/1958 పిటిషన్లో కొందరు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేస్తూ ఉత్తర్వులు పొందుతున్నారని..ఇది వివాదాల పెంపునకు కారణమవుతున్న నేపథ్యంలో హైకోర్టు మేరకు నిర్ణయించింది. సీఎస్ 7కు సంబంధించి 2013లో జారీ చేసిన తుది డిక్రీని సవాలు చేస్తూ ఖాజామొయినుద్దీన్, అభివృద్ధి ఒప్పందాన్ని రిజిస్ట్రేషన్ చేయకపోవడాన్ని సవాలు చేస్తూ అనిస్ నిర్మాణ సంస్థ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ శ్రావణ్ కుమార్ ధర్మాసనం విచారించింది. మాజీ జిల్లా జడ్జీలు మహమ్మద్ బండె అలి, కె.అజిత్ సింహారావును కొత్త కమిషనర్లుగా నియమించింది. ఆయా గ్రామాల్లోని షెడ్యూలు ఆధారంగా భూములను, వారసులను గుర్తించాలని రాజీ డిక్రీల వివరాలను కొత్త రిసీవర్లకు అందజేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ మొత్తం వ్యవహారంపై మార్చిలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది. రిసీవర్‌ల నుంచి నివేదిక అందిన తర్వాతే తుది డిక్రీ రూపకల్పన జరుగుతుందని పేర్కొంది. విచారణను మార్చి 23వ తేదీకి వాయిదా వేసింది.

ఏదైనా సాయంత్రం 5 తర్వాతే..

- ఈ-పాస్‌బుక్ ఆప్షన్‌పై ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్‌లో కొన్ని రోజులుగా కనిపిస్తున్న సూచన ఇది
- రోజులు గడుస్తున్నా సర్వీసును పునరుద్ధరించని వైనం
- భవిష్యనిధి వివరాలు తెలియక చందాదారులు సతమతం



సాక్షి, హైదరాబాద్: ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) చందాదారులకు లెక్కలు దాచి చుక్కలు చూపిస్తోంది. చందాదారుల ఖాతా వివరాలను తెలుసుకునేందుకు ఉన్న ఈ-పాస్‌బుక్ ఆప్షన్ సేవలను ఈపీఎఫ్‌వో నిలిపివేసింది. ఈ-పాస్‌బుక్ సర్వీసు కోసం లాగిన్ అయ్యేందుకు వెబ్‌సైట్‌లో పేజీని తెరవగానే 'ఈ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత పాస్‌బుక్ సర్వీసులు పునరుద్ధరిస్తాం'అని ప్రత్యక్షమవుతోంది. కొన్నిరోజులుగా ఇదే సూచన ప్రత్యక్షమవుతోందని ఖాతా దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఉద్యోగికి భవిష్యనిధి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఉద్యోగి పనిచేస్తున్న కంపెనీ నెలవారీ చందా జమచేస్తున్న వివరాలు మొదలు భవిష్యనిధిలో ఉన్న మొత్తం, ఈ నిధిపై వస్తున్న వడ్డీకి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడం హక్కుగా భావిస్తారు. నగదు నిల్వలు, వడ్డీ డబ్బులతో భవిష్యత్ కార్యకలాపాలకు సైతం ప్రణాళిక రచించుకుంటారు.

రెండేళ్లుగా వడ్డీ ఏమైంది?

వడ్డీ జమ అయ్యిందా?.. అనేది అత్యధిక ఈపీఎఫ్ చందాదారుల్లో తలెత్తుతున్న ప్రశ్న. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరం ముగిసిన నెల, రెండు నెలల్లో ఈపీఎఫ్‌వో చందాదారుల ఖాతాలో వడ్డీ నిధిని జమ చేస్తుంది. ఈ మేరకు ఖాతా రికార్డుల్లో లెక్కలు పేర్కొంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ రంగ, ప్రైవేటు బ్యాంకుల్లో కంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ ఈపీఎఫ్‌వో ద్వారా వస్తుండటంతో చందాదారులు పీఎఫ్ నగదును ఉపసంహరించుకోవడానికి ఇష్టపడరు. ఇంతటి కీలకమైన ఈపీఎఫ్ ఖాతాలోని వడ్డీ డబ్బులకు సంబంధించిన సమాచారంగత రెండేళ్లుగా అందుబాటులో లేదంటూ చందాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీ నిధిపై స్పష్టత లేదని చందాదారులు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 2022-23 సంవత్సరంలో వడ్డీ శాతంపైనా ఈపీఎఫ్‌వో నిర్ణయం తీసుకోకపోవడం గమనార్హం.

పన్నులు భళా.. ఖజానా గలగల

▶ మొదటి పేజీ తరువాయి

రూ.42 వేల కోట్ల అంచనా కాగా, అందులో 65 శాతం ఖజానాకు చేరింది. ఫిబ్రవరి, మార్చిల్లో జీఎస్టీ వసూళ్లు పెద్దఎత్తున ఉండనున్న నేపథ్యంలో మరో రూ.15 వేల కోట్లు రావచ్చని ఆర్థిక శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రిజిస్ట్రేషన్ల ఆదాయం 60 శాతం మించగా, ఎక్సైజ్ రాబడులు 66 శాతం వరకు వచ్చాయి. ఈ పద్దులన్నింటి కింద మార్చినాటికి 100 శాతం అంచనాలు కార్యరూపం దాల్చే అవకాశముందని ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి అత్యధికంగా ఇతర పన్నులు బడ్జెట్ అంచనాల్లో ఇప్పటికే 93 శాతానికి చేరుకున్నాయి. అయితే, అమ్మకపు పన్ను మాత్రమే 60 శాతం కన్నా దిగువన ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో 2022-23 సంవత్సరం కింద ప్రతిపాదించిన రూ.1.26 లక్షల కోట్లు సమకూరుతాయనే ధీమా ఆర్థికశాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది. వీటికితోడు కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల వాటా, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దులు ఆశించిన మేరకు వస్తే బాగుండేదని, వీటితోపాటు అప్పుల రూపంలో రూ.15 వేల కోట్ల వరకు బడ్జెట్‌లో కోత పడిందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇవి కూడా సమకూరితే రాష్ట్రానికి ఆర్థిక సమస్యలే ఉండవని, కొత్త పథకాల అమలు కూడా పెద్ద కష్టమేమీ కాబోదని వెల్లడిస్తుండటం గమనార్హం.

గత ఎనిమిదేళ్లలో పన్నుల ఆదాయం వివరాలివీ..

సంవత్సరం	బడ్జెట్ అంచనా	వచ్చింది(రూ.కోట్లలో)	శాతం
2014-15	45,217.60	37,391.61	82.86
2015-16	59,318.00	50,810.41	85.66
2016-17	68,825.26	63,284.34	91.95
2017-18	79,624.00	72,939.89	91.61
2018-19	92,959.31	83,233.42	89.54
2019-20	89,047.14	83,585.08	93.87
2020-21	1,02,026.58	79,339.92	77.76
2021-22	1,06,900.13	1,09,991.91	102.89
2022-23(నవంబర్ నాటికి)	1,26,606.04	80,853.12	63.86



గత నవంబర్ వరకు వచ్చిన పన్నుల ఆదాయం వివరాలు

పన్ను రకం	బడ్జెట్ అంచనా	వచ్చింది(రూ.కోట్లలో)	శాతం
జీఎస్టీ	42,189.47	27,287.07	64.68
రిజిస్ట్రేషన్లు	15,600.00	9,407.66	60.31
అమ్మకపు పన్ను	33,000.00	19,550.52	59.24
ఎక్సైజ్	17,500.00	11,525.10	65.86
కేంద్ర పన్నుల్లో వాటా	12,407.64	7,558.16	60.92
ఇతర పన్నులు	5,902.22	5,524.47	93.60

(రెవెన్యూ రాబడుల్లో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను పన్నేతర ఆదాయం రూ.25 వేల కోట్లకుపైగా వస్తుందని అంచనా వేయగా మొదటి ఎనిమిది నెలల్లో రూ. 9,138 కోట్లు మాత్రమే వచ్చింది. ఇక, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దు అయితే రూ.41 వేల కోట్ల అంచనాలో కేవలం 16 శాతం అంటే రూ.6,623 కోట్లు మాత్రమే సమకూరాయి.)

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



క్రిస్టియన్/కుల, కట్నం ప్రసక్తి లేదు/2వ పెళ్లి/ M.Tech, Ph.D/Asst.ప్రొఫెసర్/1 లక్ష PM / 5'10"ఎత్తు/30 సంగిల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. కుల, కట్నం ప్రసక్తి లేదు. Ph: 9963757612 [HA-13171]

క్రిస్టియన్/డైవర్సీ/కులపట్టింపు లేదు/ B.Tech/Govt.ఇంజినీర్/60,000/-PM/ 5'8" ఎత్తు/40 సంగిల పిల్లలులేని వరునికి వధువు కావలెను. Ph: 8374801504 [HA-13171]

రెడ్డి/27/5'9"/BBA, Business 3 Cr P/A, 500 Cr & 30/5'10"/B.Tech-Business 6 Cr Property, Cont : P.P.Reddy. 8332855246 [H-792907]

రెడ్డి/28/5'10"/B.Tech ONGC Officer & 29/5'10"/B.Tech-Govt AEE. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

బ్రాహ్మణ/40yrs/5'5"/M.Sc., B.Ed/ Pvt Job/Any Cast/వెల్ సెటిల్డ్ అయిన వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 85004 27582 [H-792575]

హిందూ/ విడోయర్/52y/ సొంతవ్యాపారం 10 లక్షలు (PM) ఆర్థికంగా స్థిర పడిన వరునికి 1వ, 2వ వధువు కావలెను (కుల, కట్నం ప్రసక్తి లేదు పిల్లలున్న OK) డైరెక్ట్ సంప్రః Ph: 9989386365 [H-792955]

రెడ్డి/35/M.Tech/SWE/20 LPA/బెంగళూరులో ఉద్యోగం చేయు వరునికి సివిల్స్/డాక్టర్/SWE వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ కాంటాక్ట్ సెల్: 9951685915. [J-1157569]

Reddy/Gr MBBS-Residency 32/ 5'10"/USA & 26/5'9"/B.Tech/ MS USA, 30Cr. Cont : P.P.Reddy. 8332855246 [H-792907]

Political- Software-Business man, 56, OC wants tall Business Life Partner Lady, 6360474663, Widow Ok. [HA-46751]

Vice President & MD Software Company USA MS $220K Khamma 27 Years. 5'10" Needs Suitable Bride. Cont:9444817468 [NA-21595]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6'Feet/ 100Cr /3L/M/ Rental income/Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy." Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr. * 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'. * Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/Business / Good Industry/ B.Tech /1997/5'11"/Very Handsome Boy/ 75Cr * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309 /9347807015

Reddy/USA-Citizen/BS/Business/Own Company / 1995 / 5'10" /Very Handsome Boy/70Cr/200K. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business / Fair / 1994 / 5'10"/200Cr. * Cont : K.C. Reddy - B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/ USA/1991/5'11" /140K /200Cr. *1989/ 5'7"/100K/100Cr.*Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/(CAT HOLIC) B.Tech/MS/ Business/Hyd/Beautiful/1993/5'3"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/BDS-Doc / USA/ 1995 / 5'5" / 8Cr/Needs USA alliance & Well Settled. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BE/(NIT)/MBA/Most Beautiful /1996/5'9"/10Cr.* Need Good Alliance India or Abroad. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

[D-429]

2nd Marriage/ Sunni Muslim/39' 5'8"/Andhra (Vijayawada) 93K PM, Working in Hyd, No Children, Looking for marriage Proposal Send Bio-Data at Photo to marriage_heaven@hotmail.com [H-792955]

★★

కమ్మ /39Y/5'.9"/MCA/బిజినెస్ చేయు వరుడుకి 1వ, 2వ, విడో వధువు కావలెను. పిల్లలు ఉన్న ఓకే. సంప్రదించండి సెల్: 96522 48330. [T-1916]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 6' 2", Sr Engineer, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 29, 5' 6", Engineer, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, 28, 5'8", 80 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", Engineer, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 25, 5' 6", 64 L P/A, 10 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 26, 5' 3", SWE, 6 L P/A, 2 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 26, 5' 4", 10 Crores, Hyderabad, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 28, 5' 4", Team Leader, 135 K, H1, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Bengaluru, BE, 30, 5' 8", Business, 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE BITS, 28, 5' 5", 30 L P/A, 20 Crores, Bengaluru. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 10", PG Doctor, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి DivorceBusiness, MBBS, MS, 36, 6", 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 27, 5' 3", 50 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 9", Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Bengaluru, BE, 29, 5' 2", SWE, 9 L P/A, 2 Cr. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 30, 5' 4", SWE, 11 L P/A, 5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

క్రిస్టియన్ మాల/MCA/ 32Y, IT ఉద్యోగి, 2లక్షలు-pm, హైట్:5.7/వరుడుకి వధువు కావాలి / నెల్లూరు ఫ్యామిలీ ప్రిఫర్డ్ / నోబ్రోకర్లు, డైరెక్ట్ : 90663 66214. [N-5254]

కమ్మ : 39Y చామనచాయ లేటు మ్యారేజ్ 4 కోట్లు ఆస్తి, బిజినెస్ 5'7" వరునకు అర్జంట్‌గా 1వ లేక 2వ కమ్మ వధువు కావలెను. అర్జంట్ డైరెక్ట్ © 93463 54797 [O-786953]

రెడ్డి/ 36, Fair / 5.4 / B.Tech/ Software Employee/ 18 LPA / 1.40 P.M./ Any 1st / 2nd Fair అందమైన అమ్మాయి కావలెను. డైరెక్ట్‌గా సంప్ర: 90597 78982 [L-793290]

SC మాల II nd 50 సంగి టీచర్‌కు సాంప్రదాయ కుటుంబం నుండి తగిన వధువు తోడు కావలెను (No broicers) డైరెక్ట్ : 95811 85079 [V- 1142672]

వరుడు కావలెను



రెడ్డి/49y / విడో / 5'3"/ Fair / ఫ్యామిలీ పెన్షనర్/G+1 House/4 ఎకరాల పంట పొలం/సొంత ఇల్లు గల వధువుకు మధ్య తరగతి వరుడు కావలెను. Ph: 9059150892 [H-793254]

కమ్మ/విడో / 50y / Govt.Job / Doctor Own Hospital & Medical Shop/ 14Acres Land/32 Lac Income/కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-793254]

నాయుడు/59y/విడో/5'4"/Govt. Teacher / 60,000PM/ 2 సొంత ఇల్లు/ ట్యూషన్స్/ 50K PM పిల్లలులేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph : 8106358849 [H-793254]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు, A : 30. Q: డిగ్రీ, బిజినెస్‌లు గల అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 9100717575 [HA-13171]

SC మాదిగ/B.Tech/C.Govt.బ్యాంక్ క్లర్క్/SBI/5'4" ఎత్తు/28 సంగిల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13171]

రెడ్డి/విడో, 45 సంగి, 5'6", హైదరాబాద్, సొంత ఇల్లు, రెంట్స్, పొలాలు, కోట్ల ఆస్తి గల అందమైన రెడ్డి ఒంటరి వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9030129988 [HA-13171]

SC/35yrs/5'4"/M.A., B.Ed/ కలర్/ Fair/Pvt Job/Any Cast / అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 85004 27582 [H-792575]

బ్రాహ్మణ/33Yrs/5'2"/ఇంటర్/29Yrs/ 5'4"/డిగ్రీ అందమైన వధువులకు వరులు కావలెను /రిజిస్టర్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 6301953980 [H-792575]

2వ పెళ్లి/కుల పట్టింపు లేదు/40yrsM.Sc, B.Ed.Govt.టీచర్ 1 లక్ష(pm) పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను+పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7396213324 [H-792575]

రెడ్డి/విడో/38 సం. 5.3 ఎత్తు సొంత ఇల్లు 20 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Only whatsapp 9441145961 [H-792575]

కుల పట్టింపులేదు/ 46/Widow/Dept Food at Public Distributional/97,500/- PM/ సొంతఇల్లు /39 ఎ॥ పొలాలు కోట్ల ప్రాపర్టీస్ గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 9121040805 [H-792955]

మాల/26/5'4"/B.Tech IIT/ MBA IIM 30 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను No Brokers. Ph: 9493285326 [H-792955]

రెడ్డి/రెండవ పెళ్ళి/ * Bride 26 / 5'3"/ M.Tech & 27/5'3"/MS USA & MBBS Govt. Dr/32/5'3"/V.Fair. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

రెడ్డి/Bride 26/5'6"/B.Tech/MS USA-200Cr & 27/5'5"/B.Tech/ MS/ Australia & 22/5'4"/B.Com. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

బ్రాహ్మణ/30/5'2"/B.Com. & 34/5'2"/ ఇంటర్. *35/5'3"/B.Tech *36/5'4"/ఇంటర్. *38/ 5'4"/డిగ్రీ వధువులకు జాబ్/బిజినెస్/పురోహితం వరులు కావలెను. వాట్సాప్: 7893005879 [HA-13161]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-792955]

క్రైస్తవ వివాహ వేదిక: www.indiachristian matrimony.com 10,000 మంది ప్రొఫైల్స్ అందుబాటులో కలవు 29.01.2023 2 pm-6 pm మహబూబ్ నగర్- హైదరాబాద్. Ph: 8885073555, 8885410555 [H-793254]

గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, యాత, శ్రీశైన మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S. శారదా గౌడ్. S.నామాల గౌడ్. Ph: 8790660309 [H-793254]

BRAHMIN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

KAPU పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Nikhil. Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

KAMMA-Reddy-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

MADIGA-MALA పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

CHRISTIAN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

గంగపుత్రుల పెళ్లి సంబంధాలకై బిన్న, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరాత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్. HYD. Ph: 9000541008 [H-787366]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-1-23 తేది ఉ. 9గం॥లకు 62వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం॥లకు 17వ పునర్వ వివాహ పరిచయవేదిక విజయవాడ KBN కాలేజ్ లో జరుగును. వివరాలకు © 99895 00130 [B-1679]

మాల, మాదిగ : IAS, IPS, IRS, RTS, ES, Group-I, II, Bank P.O, USA, UK, SWE, B.Tech (IIT), MBA (IIM), Govt. Officer, MBBS, MD. Cont. Cell : 73969 15712. [M-8470]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-792568]

వడ్డెర వరుడు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13158]

అబ్రాడ్ & ఇండియాలో ఉన్నవారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్,బిజినెస్,గ్రూప్ 1,2 ఆఫీసర్లు వ్యక్తిగత శ్రద్ధతో తొందరగా పెళ్లి సంబంధాలు కుదుర్చబడును. పూర్ణమాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-424]

★

Free Registration/బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC, Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatapp) [HA-630]

మహబూబ్‌నగర్ మాదిగ వివాహ పరిచయ వేదిక. 29/1/23 ఆదివారం 10-6PM ఫీ 1 వేయి మందుగా మీ ఫోటో బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. Ph: 9347046175 [H-776690]

★★

మాల (క్రైస్తవ, హిందూ), M.Tech, M.S., MBA, MCA, M.B.B.S. చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్స్ చేస్తున్న వధూవరుల కొరకు kalyanamala.org © 94405 45049 [B-1197876]

కాపు, తెలగా, తూర్పు కాపు, బలిజ, నాయుడు వధువు / వరుడుల వివాహ పరిచయ వేదిక 22/01/23, ఉ ॥ 9.00 గం॥లకు, నాయుడు గ్రాండ్ హోటల్ A/C, గోపాలపట్నం, వైజాగ్. ఫోన్ : 92478 80567, 83309 83711 [V- 6036]

బీ న్యూ షోరూంలో సంక్రాంతి ఆఫర్లు



సాక్షి, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో గత ఎనిమిదేళ్లుగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న మొబైల్ రిటైల్ సంస్థ బీ న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ సంక్రాంతి పండుగ సందర్భంగా వినియోగదారులకు ఆఫర్లను ప్రకటించింది. ఎంపిక చేసిన మొబైల్స్ పై 10%, గృహోపకరణాల కొనుగోలుపై 60%వరకు, ల్యాప్‌టాప్‌పై రూ.20,000, టీవీలపై రూ.7000 వరకు తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ సీఎండీ వై.డి.బాలాజీ చౌదరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి కొనుగోలు కు ఎస్‌బీఐ కార్డుపై 5%, మోబీ క్విక్ పై రూ.1000, బజాజ్ ఫిన్‌సర్వ్‌పై రూ.6000 వరకు క్యాష్ బ్యాక్ ఆఫర్లు ప్రకటించింది. సిబిల్ స్కోర్‌తో సంబంధంలేకుండా ఆధార్, పాన్ కార్డులపై మొబైల్, టీవీ, ల్యాప్‌టాప్‌లను 0% డౌన్ పేమెంట్, జీరో శాతం వడ్డీతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు అవకాశం కల్పించింది. మరిన్ని ఆఫర్ల కోసం దగ్గరలోని బీ-న్యూ స్టోర్‌ను సందర్శించి, సంక్రాంతి ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● మల్లన్న సన్నిధిలో ఘనంగా భోగి





హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి జాతరలో భాగంగా ఆలయంలో శనివారం భోగి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్తులు గర్భాలయంలో కొలువైన గొల్లకేతమ్మ, బలిజ మేడలమ్మలతో కూడిన శ్రీమల్లికార్జునుడిని, నిరాకార నిరంజనుడిని దర్శించుకున్నారు. - ఐనవోలు

వందేభారత్‌లో త్వరలో స్లీపర్ బెర్తులు

ఆ వసతి లేనందున పగటి వేళ తిరుగుతున్న 'సెమీబుల్లెట్'

- మధ్యాహ్న ప్రయాణానికి మొగ్గుచూపని ప్రయాణికులు
- వందేభారత్‌లలో సగం సీట్లు ఖాళీ
- దీంతో స్లీపర్ కోచ్‌లు చేర్చాలని రైల్వే శాఖ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: సెమీ బుల్లెట్ రైలుగా పరిగణిస్తున్న వందేభారత్ రైలు త్వరలో సరికొత్త మార్పులతో రాబోతోంది. ప్రస్తుతం చైర్ కార్‌కే పరిమితమైన ఈ రైల్లో.. స్లీపర్ బెర్తులు ఏర్పాటుచేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ఈ రైళ్లను తయారుచేస్తున్న చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)కి ఆదేశాలివ్వడంతో ఈమేరకు రూపకల్పన పనులు మొదలయ్యాయి. ప్రస్తుతం వందేభారత్ 2.0 సిరీస్ నడుస్తోంది. మొదటిసిరీస్‌లో ఐదు రైళ్లు పట్టాలెక్కగా, రెండో విడతలో మూడు రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య సోమవారం నుంచి (ఆదివారం లాంఛనంగా ప్రారంభంకానుంది) ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న రైలు కూడా రెండో సిరీస్‌లో భాగం. తదుపరి లేదా ఆ పై సిరీస్ అందుబాటులోకి వచ్చే నాటికి స్లీపర్ బెర్తులతో కూడిన వందేభారత్ రైలు పట్టాలెక్కే అవకాశం ఉంది.

ఆక్యుపెన్సీ రేషియో 50 శాతమే

వందేభారత్ రైలుకు విపరీతమైన డిమాండ్ ఉన్నా, కొన్నిచోట్ల ఆక్యుపెన్సీ రేషియో 50 శాతమే ఉంటోంది. వీటిలో స్లీపర్ బెర్తులు లేకపోవటంతో అవి రాత్రి వేళ తిరగవు. దీంతో గమ్యం చేరేవరకు కూర్చునే ప్రయాణించాల్సి ఉంటుంది. దీనికి ప్రయాణికులు మొగ్గు చూపడం లేదు. గతంలో వందేభారత్ తరహాలో వచ్చిన ఏసీ డబుల్ డెక్కర్ రైలుకు ఎంతో డిమాండ్ ఉండేది. ఐదేళ్ల క్రితం కాచిగూడ-తిరుపతి, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తిరిగేందుకు డబుల్ డెక్కర్ రైలు మంజూరైంది. బెర్తులు లేక పోవటంతో పూర్తిగా పగటివేళ తిరుగుతుండటంతో దీనిలో ఆక్యుపెన్సీ రేషియో 20 శాతం లోపే నమోదయ్యేది. క్రమంగా నష్టాలు పెరగటంతో దాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు వందేభారత్ విషయంలోనూ ఈ ప్రమాదం పొంచి ఉండటంతో అందులో స్లీపర్ బెర్తులు ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.

విశాఖకు కొంత మెరుగే..

హైదరాబాద్ నుంచి విశాఖకు వెళ్లే గోదావరి ఎక్స్‌ప్రెస్ సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరుతుంది. అదే వందేభారత్ రైలు మధ్యాహ్నం మూడింటికి బయలుదేరి రాత్రి 11.30 గంటలకల్లా గమ్యం చేరుతుంది. కానీ విశాఖ నుంచి ఆ రైలు ఉదయం 5.45 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.15కు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అంటే పూర్తిగా పగటి వేళలోనే తిరుగుతుంది. దీంతో ఈ మార్గంలో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. కాగా, శనివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో ఏర్పాట్లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోపాటు కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం వందేభారత్‌లోనూ పరిశీలించారు.



సికింద్రాబాద్ స్టేషన్‌లో వందేభారత్ రైలు. (ఇన్‌సెట్‌లో) వందేభారత్ రైలులో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి



రైల్లోని అత్యాధునిక టాయ్‌లెట్

ధర ప్రభావం చూపుతుందేమో..


సికింద్రాబాద్-విశాఖ వందేభారత్‌లో ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ టికెట్ ధర రూ.3,120గా ఉంది. ఇందులో రూ.369 కేటరింగ్ చార్జి కలిసి ఉంది. అది వద్దనుకుంటే దాన్ని మినహాయించి టికెట్ జారీ చేస్తారు. అదే విశాఖకు వెళ్లే గోదావరిలో ఏసీ ఫస్ట్‌క్లాస్ టికెట్ ధర రూ.2,540 మాత్రమే. దురంతోలో రూ.2,795, ఫలక్‌నుమాలో రూ.2,465గా ఉంది. ఇవన్నీ స్లీపర్ బెర్తులుండే రైళ్లు. వీటి కంటే చైర్‌కార్‌లో వెళ్లే వందేభారత్ రైలు టికెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం కూడా కొంత ప్రభావం చూపుతుందంటున్నారు. వందేభారత్ ఎకానమీ క్లాస్ టికెట్ ధర రూ.1,665గా ఉంటే, గోదావరిలో థర్డ్ ఏసీ ధర రూ.1080, ఫలక్‌నుమాలో రూ.1,045 మాత్రమే. వాటిల్లో స్లీపర్ క్లాస్ ధర రూ.450 మాత్రమే కావటం గమనార్హం. అయితే మిగిలిన రైళ్లతో పోలిస్తే.. వందేభారత్ రైలు ప్రయాణ సమయం తక్కువగా ఉంటుంది.

టోల్ ప్లాజాకు 'పండుగ'

పంతంగి టోల్‌ప్లాజా నుంచి రికార్డు స్థాయిలో వాహనాల రాకపోకలు

- జాతీయ రహదారి విస్తరణ తర్వాత ఇదే ప్రథమం
- 12వ తేదీన 56,595, 13న 67,577 వాహనాల రాకపోకలు

చౌటుప్పల్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది. హైదరాబాద్ జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మూడు రోజులుగా పెద్ద ఎత్తున ప్రజలు తమ స్వగ్రామాలకు తరలివెళుతున్నారు. ఈ క్రమంలో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా నుంచి రికార్డు స్థాయిలో వాహనాలు వెళ్లాయి. 12వ తేదీన ఇరువైపులా 56,595 వాహనాలు రాకపోకలు సాగించాయి. ఇందులో కార్లు 42,844, ఆర్టీసీ బస్సులు 1,300, ప్రైవేట్ బస్సులు 4,913, గూడ్స్ వాహనాలు 7,538 ఉన్నాయి. 13వ తేదీన 67,577 వాహనాలు ఇరుమార్గాల్లో వెళ్లాయి. ఇందులో కార్లు 53,561, ఆర్టీసీ బస్సులు 1,851, ప్రైవేట్ బస్సులు 4,906, అలాగే 7,259 గూడ్స్, ఇతర వాహనాలు రాకపోకలు సాగించాయి.




చౌటుప్పల్ పట్టణంలో విజయవాడ వైపు బారులుదీరిన వాహనాలు

11 ఏళ్లలో ఇదే మొదటిసారి: హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని 4 వరుసలుగా మార్చిన తర్వాత 11 ఏళ్ల కాలంలో ఒక్క రోజులో ఇంత పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించడం ఇదే మొదటిసారని అంటున్నారు. సాధారణ రోజుల్లో పంతంగి టోల్‌ప్లాజా నుంచి రోజుకు 30 వేల నుంచి 40 వేల వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

ముందస్తు జాగ్రత్తలు: సంక్రాంతి పండుగకు ఈ రహదారిగుండా పెద్ద సంఖ్యలో ప్రజానీకం వెళ్తుండటంతో పోలీసులు, జీఎమ్మార్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పంతంగి టోల్‌ప్లాజా, గ్రామాల కూడళ్ల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

గుండెపోటుతో ఆర్మీ మేజర్ మృతి

సెలవులకు ఇంటికి వచ్చిన సాయికిరణ్.. పరకాలలో ఘటన



సాయికిరణ్

పరకాల: పండుగ సమయంలో కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు వారం క్రితం సెలవుల్లో ఇంటికి వచ్చిన ఆర్మీ మేజర్ దూడపాక సాయికిరణ్ (31)గుండెపోటుతో మృతిచెందాడు. హనుమకొండ జిల్లా పరకాలలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. పరకాల పట్టణంలోని మల్లారెడ్డి కాలనీకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి దూడపాక పోశయ్య, సుశీల దంపతులకు సాయికృష్ణ, సాయికిరణ్‌లు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరినీ చిన్నప్పుడే తండ్రి గోల్కొండ సైనిక్ స్కూల్‌లో చేర్చారు. ప్రస్తుతం సాయికిరణ్ అమృత్‌సర్ లో మేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా సోదరుడు సాయికృష్ణ జోధ్‌పూర్‌లో పనిచేస్తున్నాడు. సాయికిరణ్‌కు 5 ఏళ్ల క్రితం అపూర్వతో వివాహం జరిగింది. వీరికి రెండున్నర సంవత్సరాలు కుమారుడు ఉన్నాడు. సంక్రాంతి పండుగ కోసం ఈ నెల 7న సాయికిరణ్ పరకాలకు చేరుకున్నాడు. అంతకన్నా ముందే సోదరు సాయికృష్ణ కూడా సెలవుల్లో ఇంటికి వచ్చాడు. కాగా, సాయికిరణ్ శనివారం బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన కొద్ది సేపటికే గుండెపోటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పరకాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. ఆదివారం సాయికిరణ్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పరకాల సీఐ పుల్యాల కిషన్ తెలిపారు.

భోగి మంటలు వేసి నిర్వాసితుల నిరసన



భోగి మంటలు వేసి నిరసన తెలుపుతున్న బీఎన్ తిమ్మాపురం నిర్వాసితులు

భువనగిరి: బస్వాపురం రిజర్వాయర్ కింద భూమి కోల్పోతున్న తమకు తగిన పరిహారం, ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి జిల్లా భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపురం నిర్వాసితులు చేపట్టిన నిరాహార దీక్షలు 47వ రోజుకు చేరాయి. దీక్షల్లో భాగంగా శనివారం భోగి మంటలు వేసి నిరసన తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తమకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 20, 21వ తేదీల్లో రిజర్వాయర్ నుంచి కలెక్టరేట్‌కు పాదయాత్ర, 48 గంటలపాటు ధర్నా చేపడతామన్నారు.

పాతపంటల జాతర షురూ

- ఎడ్లబండ్లలో చిరు ధాన్యాల ప్రదర్శన
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళా రైతులు

జహీరాబాద్: చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని చాటిచెప్పే పాత పంటల జాతర ఉత్సాహంగా ప్రారంభమైంది. శనివారం సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని జాంగార్‌బౌలి తండాలో జాతరను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ పి.సంజనారెడ్డి జ్యోతి వెలిగించి ఎడ్లబండ్ల ఊరేగింపును మహిళా రైతులతో కలసి ప్రారంభించారు. ఊరేగింపులో మహిళా రైతులు చిరు ధాన్యాలతో ముందుకు సాగారు. ఆరు ఎడ్ల బండ్లలో చిరుధాన్యాలను తీసుకువచ్చారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) డైరెక్టర్ పీవీ సతీశ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. 28 రోజుల పాటు 23 గ్రామాల్లో ఎడ్లబండ్ల ఊరేగింపు, ఉత్సవాలు జరుగుతాయి. జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లో ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. జాతర సందర్భంగా జీవవైవిధ్య సంరక్షకులను సత్కరించి అభినందించారు. రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న చిరుధాన్యాల సాగుపై రూపొందించిన 9 నిమిషాల నిడివిగల డాక్యుమెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ చౌహాన్, డీడీఎస్ కోడైరెక్టర్ చెరుకూరి జయశ్రీ, సంస్థ సభ్యులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



మట్టి కుండల్లో చిరుధాన్యాలతో జాతరకు వచ్చిన మహిళా రైతులు





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.